www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 శనివారం

# వెలుతురు

రంగారెడ్డి। 27, ఏప్రిల్ 2024 తెలుగు దిన పత్రిక

సంపుటి: 5 సంచిక: 338, పేజీలు: 12, వెల: రూ.5/-



## సిద్దేశ్వర జాతరలో పాల్గొన్న సంగప్ప

కంగ్టీ వెలుతురు ఏప్రిల్ 26: సంగారెడ్డి జిల్లా కంగ్టీ సిద్దేశ్వర జాతర సందర్భంగా నిర్వహించే రథం ఊరేగింపులో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ జెనవాడే సంగప్ప పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## రెండోదశ పోలింగ్ పూర్తి

- ఎండల తీవ్రతతో ఉదయమే ఓటేసిన ఓటర్లు
- త్రిపురలో గరిష్టంగా 68.92 శాతం పోలింగ్
- మహారాష్ట్రలో కనిష్టంగా 43.01 శాతం నమోదు
- ఎండల తీవ్రతకు కేరళలో నలుగురు మృతి

న్యూఢిల్లీ,ఏప్రిల్ 26(వెలుతురు): దేశవ్యాప్తంగా 13 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 88 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో రెండోవిడత పోలింగ్ పూర్తయ్యింది. మధ్యాహ్నం 3 గంటల వరకూ ఎన్నికల కమిషన్ ఇచ్చిన సమాచారం మేరకు త్రిపురలో గరిష్టంగా 68.92 శాతం పోలింగ్ నమోదు కాగా, మహారాష్ట్రలో కనిష్టంగా 43.01 శాతం పోలింగ్ నమోదైంది. కాగా, అసోంలో 60.32 శాతం, బీహార్‌లో 44.24 శాతం, ఛత్తీస్‌గఢ్‌లో 63.32 శాతం మిగతా..2లో

## వందశాతం వివిప్యాట్ల లెక్కింపు కుదరదు

- పేపర్ బ్యాలెట్ ఎన్నికల నిర్వహణ అసాధ్యం
- ఇవిఎలను గుడ్డిగా వ్యతిరేకించరాదు
- అనుమానాలుంటే వారంరోజుల్లో ఫిర్యాదు చేయాలి
- ఇంజనీర్ల సమక్షంలో అనుమానాలు నివృత్తిచేయాలి
- సుప్రీం ధర్మాసనం కీలక ఆదేశాలు



న్యూఢిల్లీ,ఏప్రిల్ 26(వెలుతురు): వ్యవస్థలో మార్పు తీసుకొచ్చిన వాటిని గుడ్డిగా వ్యతిరేకించవద్దని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. వీవీప్యాట్లపై పిటిషన్ విచారణ సందర్భంగా శుక్రవారం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. వీవీప్యాట్లపై దాఖలైన అన్ని పిటిషన్లను కొట్టేసింది. ఈవీఎం ద్వారా పోలయిన ఓట్లను వీవీ ప్యాట్‌లతో సరిపోల్చాలన్న పిటిషనర్ల వాదనతో కోర్టు ఏకీభవించలేదు. జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వం లోని ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. చిన్న మార్పులతో న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలు ఒకే అభిప్రాయంతో రెండు తీర్పులు వెలువరించారు. పేపర్ బ్యాలట్ రూపంలో ఎన్నికలను నిర్వహించాలన్న పిటిషన్‌ను కూడా సుప్రీం తోసిపుచ్చింది. ఈవీఎంలతో వీవీప్యాట్ స్లిప్‌లు పోల్చిచూడాల్సిన అవసరం లేదు. స్లిప్‌లను తీసుకుని ఓటరు బాక్స్‌లో వేయాల్సిన అవసరం లేదు. ఈవీఎం సాంకేతిక అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి.. వాటి పనితీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నాం. సింబల్ లోడింగ్ పక్రియ పూర్తయిన తర్వాత యూనిట్‌ను సీల్ చేయాలి. ఓట్ల లెక్కింపు పూర్తి అయిన తర్వాత కనీసం 45 రోజుల పాటు ఈవీఎంలు, వీవీప్యాట్‌లను భద్రపరచాలి. అభ్యర్థులకు అనుమానం వస్తే... ఫలితాల ప్రకటన తర్వాత ఇంజినీర్ల బృందం ఈవీఎం మెమరీని తనిఖీ చేస్తుంది. ఎన్నికల ఫలితాలు వచ్చాక 7 రోజులలోపు అభ్యర్థులు తమ అభ్యంతరాలను తెలియజేయాలి. అందుకు అయ్యే ఖర్చులను అభ్యంతరాలు లేవనెత్తిన అభ్యర్థులే భరించాలి. ఒకవేళ ఇవిఎంలు ట్యాంపరింగ్ జరిగినట్లు తేలితే... అభ్యర్థుల ఖర్చులు తిరిగి ఇవ్వాలి. ఒక వ్యవస్థను గుడ్డిగా వ్యతిరేకించాల్సిన అవసరం లేదు. అది అనవసర అనుమానాలకు దారి తీస్తుందని జస్టిస్ దీపాంకర్ దత్తా తీర్పు సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ దీపాంకర్ దత్తా కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక వ్యవస్థను గుడ్డిగా అపనమ్మకంతో చూడటం.. అనవసర అనుమానాలకు దారి తీస్తుందని అభిప్రాయపడ్డారు. ఇక, కౌంటింగ్ సమయంలో పేపర్ స్లిప్‌లను లెక్కించేందుకు ఎలక్ట్రానిక్ మెషిన్‌ను ఉపయోగించాలన్న పిటిషనర్ల సూచనను పరిశీలించాలని జస్టిస్ ఖన్నా ఈసీకి తెలిపారు. అంతేగాక, ప్రతి పార్టీ పక్కన గుర్తుతో పాటు బార్‌కోడ్ కూడా ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ప్రస్తుతం ఓ అసెంబ్లీ స్థానంలో ఐదు ఈవీఎంలలోని ఓట్లను వీవీప్యాట్ స్లిప్పులతో వెర్గి చేస్తున్నారు. అలా కాకుండా మొత్తం స్లిప్పులను సరిపోల్చాలని పిటిషనర్లు డిమాండ్ చేస్తున్నారు. అయితే, ఈసీ మాత్రం అది సులభం కాదని చెబుతోంది. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసే అవకాశం లేదని కోర్టుకు వివరించింది.



## ప్రజాస్వామ్యానికి శుభదినం

**సుప్రీం తీర్పుపై ప్రధాని మోడీ వెల్లడి**

పాట్నా,ఏప్రిల్ 26(వెలుతురు): ఈవీఎం-వీవీప్యాట్ పై సుప్రీంకోర్టు బలమైన తీర్పు ఇచ్చిందని, పేపర్ బ్యాలెట్ రూపంలో పాత పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలన్న వాదనను తోసిపుచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈరోజు ప్రజాస్వామ్యానికి మిగతా..2లో




## బిడ్డ బెయిల్ కోసం గూడు పుఠాణి...

- జహీరాబాద్‌లో బీజేపీ గెలుపునకు కేసీఆర్ కంకణం
- కాలనాగు మోదీ..రిజర్వేషన్ల రద్దుకు కుట్ర
- నారాయణఖేడ్‌కు ఫార్మా విలేజ్ తీసుకువస్తా
- సురేష్ షెట్కర్‌ను లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించండి
- రాజీనామా లేఖ రెడీగా పెట్టుకు హరీష్ రావు
- ఆగస్ట్ 15తో సిద్దిపేటకు పట్టిన శని విరగడ
- హరీష్ మోసానికి ముసుగు అమరవీరుల స్థూపం
- మోసం చేయాలనుకుంటే.. అమరవీరుల స్థూపం యాదికొస్తది
- హరీష్ డ్రామాలపై మండిపడ్డ సిఎం రేవంత్ రెడ్డి
- సోషల్ మీడియా ప్రతినిధుల భేటీలో సిఎం రేవంత్

హైదరాబాద్,ఏప్రిల్26(వెలుతురు): మోసం చేయాలనుకునే ప్రతీసారి హరీష్‌కు అమరవీరుల స్థూపం గుర్తొస్తది అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి హరీష్‌రావుత గన్‌పార్క్ వద్దకు రావడంపై సీఎం స్పందిస్తూ... హరీష్ మోసానికి ముసుగు అమరవీరుల స్థూపమన్నారు. ఇన్నాళ్లు ఎప్పుడైనా అమరుల స్థూపం దగ్గరకు వెళ్లారా? అని ప్రశ్నించారు. చాంతాడంత లేఖ రాసుకొచ్చి రాజీనామా లేఖ అంటున్నారని.. రాజీనామా లేఖ అలా ఉండదని చెప్పుకొచ్చారు. హరీష్ తన మామ చెప్పిన సీస పద్యమంతా లేఖలో రాసుకొచ్చారంటూ సెటైర్ విసిరారు. స్పీకర్ ఫార్మాట్‌లో లేకుంటే రాజీనామా లేఖ చెల్లదన్నారు. హరీష్ రావు తెలివి ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. హరీష్ తెలివి మోకాళ్లలో కాదు... అరికాళ్లలోకి జారినట్టుందంటూ వ్యాఖ్యలు చేశారు. హరీష్.. ఇప్పటికీ చెబుతున్నా.. నీ సవాల్‌ను ఖచ్చితంగా స్వీకరిస్తున్నాం. పంద్రాగస్టులోగా రూ. 2లక్షల రైతు రుణమాఫీ చేసి తీరుతాం. నీ రాజీనామా రెడీగా పెట్టుకో అంటూ మరోసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. పార్టీ నాయకులు, ప్రజలకు కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యకర్తలు అనుసంధానకర్తలుగా వ్యవహరిస్తున్నారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హరీశ్‌రావు మోసానికి ముసుగు అమరవీరుల స్తూపం. మోసం చేయాలనుకున్న ప్రతిసారీ ఆయనకు స్తూపం గుర్తొస్తుంది. హరీశ్ సవాల్‌ను స్వీకరించా.. ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తానని చెప్పా. ఆ తేదీ తర్వాత సిద్దిపేటకు ఆయన శని వదిలిపోతుందన్నారు. రుణమాఫీ చేయలేకపోతే మిగతా..2లో

## రాజీనామా డ్రామాకు తెరతీసిన హరీష్ రావు

- గన్‌పార్క్ వద్ద లేఖతో హల్‌చల్
- సిఎం రాజీనామాతో రావాలని సవాల్

హైదరాబాద్,ఏప్రిల్26(వెలుతురు): ఎన్నికల వేళ ఎండలకు తోడు రాజకీయ ప్రచారం కూడా వేడెక్కిస్తోంది. తాజాగా బిఆర్ఎస్ మరో డ్రామాకు తెరతీసింది. పదేళ్లపాటు అధికారంలో ఉండి అప్పులు చేసిన దానికి సమాధానం చెప్పకుండా, కాళేశ్వరం అవినీతిపై మాట్లాడకుండా..ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గాలపై మిగతా..2లో




## హరీష్‌రావు డ్రామాలు కట్టిపెట్టు

- ఇదో కొత్త అగ్గిపెట్టె డ్రామా తప్ప మరోటి కాదు
- రాజీనామాను స్పీకర్ ఫార్మాట్‌లో ఇవ్వు
- రుణమాఫీ చేసి తీరుతాం..నీ రాజీనామాను తీసుకుంటాం
- హరీష్‌రావు సవాల్‌పై ఘాటుగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్26(వెలుతురు): పదేళ్లుగా ఆడిన నాటకాలు రక్తి కట్టాయని, ఇప్పుడు మరో కొత్త నాటకానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు తెరతీసారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎద్దేవా చేశారు. రాజీనామా ఎలా చేయాలో కూడా తెలియకుండా డ్రామాలు ఆడారాని అన్నారు. హరీష్ వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి కోమటిరెడ్డి శుక్రవారం మాట్లాడుతూ.. హరీష్ రావు బీఆర్ఎస్ పార్టీలో చిన్న ఎమ్మెల్యే అని, ఆయన స్వేచ్ఛగా అమరవీరుల స్థూపం దగ్గరికి వచ్చారంటే ప్రజాస్వామ్య తెలంగాణ వచ్చినట్లు అర్థమని అన్నారు. హరీష్ రాజీనామా స్పీకర్ ఫార్మాట్ లో లేదని.. అగ్గిపెట్టె నాటకం లాగా ఆయన ఇంకో నాటకానికి తెర లేపారని విమర్శించారు.ఆగస్టు 15వ తేదీలోపు రైతుల రుణమాఫీ చేస్తామని మంత్రి కోమటిరెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీలో హరీష్ రావు ఓ గుమాస్తా అని, మాట్లాడాల్సింది ఆయన కాదని, కేసీఆర్ మాట్లాడాలని అన్నారు. హరీష్ రావు వాఖ్యలకు మిగతా..2లో





## తెలంగాణలో మండుటెండలు

- వచ్చే ఐదురోజులు వడగాలులు
- గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలుగా నమోదు
- పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్‌ను జారీ
- వాతావరణశాఖ అధికారుల హెచ్చరిక

హైదరాబాద్,ఏప్రిల్ 26(వెలుతురు): తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు గరిష్ట స్థాయికి చేరుకుంటున్నాయి. ఈవచ్చే అయిదు రోజులు తెలంగాణలో వడ గాల్పులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్‌లో వాతావరణం కేంద్రం పేర్కొంది. తెలంగాణలోఎండల తీవ్రత పెరగడంతో పాటు, రాగల ఐదురోజుల పాటు వడగాలులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. వచ్చే ఐదు రోజులు రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలుగా నమోదయ్యే ఛాన్స్ ఉందని వెల్లడించింది.ఈ క్రమంలో ప్రజలను అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో మిగతా..2లో

## నోటాకు అత్యధిక ఓట్లు వస్తే ఏమవుతుంది.?

- ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసు

న్యూఢిల్లీ,ఏప్రిల్ 26(వెలుతురు): ఒక నిర్దిష్ట నియోజక వర్గంలో నోటా కు అత్యధికంగా ఓట్లు పోలైతే వాటిని రద్దు చేసి తాజాగా ఎన్నికలు నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై ఏప్రిల్ 26న సుప్రీంకోర్టు భారత ఎన్నికల కమిషన్ కు నోటీసు జారీ చేసింది. రచయిత, ప్రేరణాత్మక వక్త శివ్ ఖేరా దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్), నోటా కంటే తక్కువ ఓట్లు సాధించిన అభ్యర్థులు ఐదేళ్ల పాటు అన్ని ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించాలని పేర్కొంటూ నిబంధనలను మిగతా..2లో





## ప్రధాని మోడీలో ఓటమి భయం

- వేదికలపై ఏడ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదు
- దేశ సంపదను బడా పారిశ్రామికవేత్తల పాలు చేశారు
- కాంగ్రెస్ రాగానే పేదలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తాం
- కర్నాటక ఎన్నికల ప్రచారంలో రాహుల్

బిజాపూర్,ఏప్రిల్ 26(వెలుతురు): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవలకాలంలో ఎన్నికల ప్రసంగాల్లో నెర్వస్‌గా కనిపిస్తున్నారని, కొద్ది రోజుల తర్వాత బహుశా స్టేజిపైనే ఆయన కన్నీళ్లు కార్చే అవకాశం లేకపోలేదని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అన్నారు. 24 గంటలూ ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఆయన ప్రయత్నిస్తుంటారని విసుర్లు విసిరారు. కర్ణాటకలోని బిజాపూర్‌లో మిగతా..2లో

## కొనసాగుతున్న ఫోన్‌ట్యాపింగ్ విచారణ

- ప్రభాకర్ రావుకు రెడ్ కార్నర్ జారీ చేయలేదు
- ఊహాగానాల వార్తలతో దర్యాప్తునకు విఘాతం
- ఇంటర్నేషనల్ మోబైల్ స్నాచింగ్ ముఠా అరెస్ట్
- వివరాలు వెల్లడించిన సిపి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్26(వెలుతురు): రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ కొనసాగుతోందన్నారు. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుకు రెడ్ కార్నర్ మిగతా..2లో





## ఇటలీ నేషనల్ కాంగ్రెస్ పార్టీగా కాంగ్రెస్

- కాంగ్రెస్ దిగజారి ప్రకటనలు చేస్తుంది
- కాంగ్రెస్ బ్రిటిష్ వారసత్వాన్ని కొనసాగిస్తుంది
- కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్26(వెలుతురు): కాంగ్రెస్ దిగజారి ప్రకటనలు చేస్తుందని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి అన్నారు.ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బ్రిటిష్ వారసత్వాన్ని కొనసాగిస్తుందని, ఇటలీకి చెందిన సోనియా గాంధీని దేశ ప్రధాని చేయాలని చూశారన్నారు. మా పార్టీ సోనియా ప్రధాని కావడాన్ని అడ్డుకుందని ఆయన వ్యాఖ్యానించారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కాదు ఇటలీ నేషనల్ కాంగ్రెస్ పార్టీగా కాంగ్రెస్ మారిందని ఆయన మిగతా..2లో

# ఇటలీ నేషనల్ కాంగ్రెస్ పార్టీగా కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి..
విమర్శించారు. ఎన్నికల వ్యవస్థ నిర్వీర్యం చేసింది కాంగ్రెస్ అని, దేశానికి పట్టిన దరిద్రం కాంగ్రెస్.. పదేళ్ల క్రితం ఇటలీ కాంగ్రెస్ ను దేశ ప్రజలు వదులుకున్నారన్నారు కిషన్ రెడ్డి. దేశ ప్రజలు ఈ దరిద్రాన్ని మళ్లీ దరికి చేరనివ్వరని ఆయన అన్నారు. బీజేపీ వస్తే రిజర్వేషన్లు ఉండవని పిచ్చి వాదనలు చేస్తుంది కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ బ్రిటిష్ సంప్రదాయాలను కొనసాగిస్తుందన్నారు కిషన్ రెడ్డి. దేశాన్ని విభజించు, పాలించు విధానాన్ని అవలంభిస్తుంది కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ వాళ్లు ఇటలీ కోసం పుట్టారు.. ఇటలీ కోసమే చస్తారన్నారు. అంతేకాకుండా..'ముస్లీం రిజర్వేషన్స్ ను ఏ ప్రాతిపాదికనా తీసుకువచ్చారు.. రాజ్యాంగాన్ని అవమాన పరిచి.. జమ్మూ కాశ్మీర్ లో జిన్నా రాజ్యాంగాన్ని నడిపించారు.. బీజేపీ రిజర్వేషన్స్ తొలగిస్తుందని చెబితే నమ్మే వారు దేశంలో లేరు.. తప్పుడు ప్రచారాలతో కుట్ర పూరితంగా కాంగ్రెస్ పార్టీ మాట్లాడుతుంది.. తెలంగాణలో బీసీల రిజర్వేషన్స్ కు ఎవరు గండీ కొడుతున్నారో రేవంత్ రెడ్డి చెప్పాలి.. రాహుల్ గాంధీని ప్రశ్నిస్తున్న.. బీసీ రిజర్వేషన్స్ పేరుతో అన్యాయం జరగుతుందా కాదా చెప్పాలి.. తెలంగాణలో రిజర్వేషన్స్ పేరుతో తప్పుడు మాటలు చెబుతున్నారు.. మదమెక్కి మాట్లాడుతున్నారా.? %+ఎవీజ% లో దాదాపు 50 సీట్లు బీసీలకు ఇవ్వాలి.. అందులో 30 ఇచ్చారు.. మిగతా ఎంఐఎం పార్టీ తొత్తులకు ఇచ్చారు.. దమ్ము ధైర్యం ఉంటే.. ముస్లీం రిజ్వరేషన్స్ రద్దు చెయ్యు రేవంత్.. బీసీ సీట్లలో ముస్లీంలకు సీట్లు ఇస్తూ.. బీసీలను అణగదొక్కుతున్నారు.. మీకు మా పార్టీ గురించి మాట్లాడే హక్కు ఉందా.. మీది ఇటలీ కాంగ్రెస్.. మాది పక్కా లోకల్ పార్టీ.. నోటికి ఏదొస్తే అది మాట్లాడితే చూస్తూ కూర్చుంటాం అనుకుంటున్నారా? కాంగ్రెస్ పార్టీ కనుచూపు మేరలో కూడా అధికారంలోకి వచ్చే అవకాశం లేదు.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశాన్ని మతపరమైన శక్తులకు, విదేశీ శక్తులకు పెద్దపీత వేస్తారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న దగ్గర కూడా కాంగ్రెస్ మీద ఎక్కడ ఆశ లేదు.. అంబేద్కర్ రాజ్యాంగాన్ని పటిష్టం చేశాం.. అంబేద్కర్ ను బ్రతికి ఉన్నప్పుడు అవమానించారు..

చనిపోయాక కూడా అవమానించారు.. అంబేద్కర్‌కు భారతరత్న ఇవ్వడానికి బీజేపీనే కారణం.. పీవీ నరసింహారావు శవాన్ని పార్టీ ఆఫీస్ దగ్గరికి రానివ్వకుండా చేశారు సోనియా.. దివంగత ప్రధానులు అందరికీ ఢిల్లీలో ఘాట్ లు ఉన్నాయి.. కానీ పీవీకి లేదు.. మీరు అవమానించిన పీవీకి మేము భారతరత్నతో గౌరవించాం.. మాది రిజ్వరేషన్స్ తీసే పార్టీ కాదు.. రిజర్వేషన్స్ కల్పించే పార్టీ.. నిజంగా ఛార్జ్ షీట్ తీయాలంటే కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలపైన ఛార్జ్ షీట్ తీయాలి.. ముస్లీం రిజర్వేషన్స్ బారాబర్ తీసేస్తాం.. మతపరమైన రిజర్వేషన్స్ రాజ్యాంగ విరుద్ధం అని హై కోర్ట్ తీర్పు ఇచ్చింది.. హై కోర్ట్ చెంపపెట్టులాంటి తీర్పు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి సిగ్గు లేదు.. హై కోర్ట్ తీర్పుపైన సుప్రీం కోర్ట్ కు వెళ్లి స్టే తెచ్చుకున్నారు.. ప్యాంట్, టీ షర్ట్ వేసుకున్నంత మాత్రాన రాహుల్ గాంధీకి ఫాలోయింగ్ పెరగదు.. రాహుల్ గాంధీ పైన ట్రోల్స్ ను యువకులు ఎంజాయ్ చేస్తారు..' అని కిషన్ రెడ్డి తెలిపారు.

# కొనసాగుతున్న ఫోన్‌ట్యాపింగ్ విచారణ

మొదటిపేజీ తరువాయి..
నోటీసు జారీ చేయలేదని స్పష్టం చేశారు. ఊహాగానాలతో దర్యాప్తును ఇబ్బంది పరుస్తున్నారని అన్నారు. రాజకీయ నేతల ప్రమేయంపై కూడా దర్యాప్తు కొనసాగుతుందని చెప్పారు. రాజకీయ నేతల ప్రమేయంపై కూడా దర్యాప్తు కొనసాగు తుందని చెప్పారు. ప్రభాకర్ రావును పట్టుకోవడం లేదనేది వార్త అవాస్తవమన్నారు. ప్రభాకర్ దర్యాప్తు అధికారులకు అందు బాటులోకి రాలేదని.. సరైన సమయంలో ఫోన్ ట్యాపింగ్ కేసు వివరాలు వెల్లడిస్తామని చెప్పుకొచ్చారు. ప్రభాకర్ రావు ఎక్కడున్నాడో ఇప్పటివరకు తెలియదన్నారు. ఈ కేసులో నిందితులంతా చాలా స్మార్ట్‌గా, ఇంటలిజెంట్‌గా వ్యవహరించారని తెలిపారు. తమ శక్తి మేరకు ఈ కేసులో దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. వ్యక్తిగత జీవితాలకు భంగం కలిగించేలా టాపింగ్ చేశారన్నారు. వ్యక్తిగత జీవితాలలోకి ప్రవేశించడం అనేది ఘోరమైన నేరమన్నారు. నలుగురు పోలీస్ ఆఫీసర్స్ ప్రమేయం ఉందని.. వారిని అరెస్ట్ చేశామని తెలిపారు. ఈ కేసులో మరి కొంతమంది పోలీసులను సాక్షులగా పెట్టామమన్నారు. సాక్షుల స్టేట్మెంట్లను రికార్డ్ చేశామన్నారు. అలాగే ప్రభాకర్ రావుపై ఎల్‌వోసీ జారీ చేసినట్లు హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.ఇదిలావుంటే ఇంటర్నేషనల్ మొబైల్ స్నాచింగ్ ముఠాను అరెస్ట్ చేశామని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నడుచుకుంటూ వెళుతున్న వారిని టార్గెట్ గా చేసుకొని మొబైల్ స్నాచింగ్ చేస్తున్నారని అన్నారు. కొన్ని సందర్భాల్లో మాటల్లో పెట్టి మొబైల్ స్నాచింగ్, నగదు చోరీ చేస్తున్నారని విచారణలో తెలిసిందన్నారు. రాత్రి 10 గంటలు తరువాత ఈ మొబైల్ స్నాచింగ్ చేస్తున్నట్లు గుర్తించామన్నారు. మూడు కమిషనరేట్ లలో ఇలా మొబైల్ స్నాచింగ్ చేస్తున్నారని తెలిపారు. హైదరాబాద్ లో సీపీ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజుకు 3 నుండి నాలుగు కేసులు నమోదు అయ్యాయని అన్నారు. ఇంటర్నేషనల్ మొబైల్ స్నాచింగ్ ముఠాగా గుర్తించామని వెల్లడించారు. 7 కేసులు హైదరాబాద్ లో మొబైల్ స్నాచింగ్ చేసినట్లు గుర్తించామని తెలిపారు. బైక్ దొంగతనం కేసు ఎల్బీ నగర్ కేసు ను ఛేదించామని అన్నారు. సూడాన్ దేశానికి చెందిన 5 మంది ఇల్లిగల్ గా హైదరాబాద్ లో ఉంటున్నట్లు గుర్తించామన్నారు. హైదరాబాద్‌లో దొంగతనం చేసిన మొబైల్స్ ను సూడాన్ కి పంపుతున్నారని విచారణలో తెలిసిందన్నారు. నిరుద్యోగ యువతకు జీతాలు ఇచ్చి మొబైల్ స్నాచింగ్‌కి చేయిస్తున్నట్లు సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# ప్రధాని మోడీలో ఓటమి భయం



మొదటిపేజీ తరువాయి..
శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాన మంత్రి గత పదేళ్లలో పేద ప్రజల సొమ్ములను ఊడలాక్కున్నారని, దేశంలోని 70కోట్ల మంది జనాభా వద్ద ఉన్న ఆస్తికి సమానమైన సంపదను మోదీ కేవలం 22 మంది బడా పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టారని అన్నారు. దేశంలో కేవలం ఒక శాతం మంది 40 శాతం సంపదను నియంత్రిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నిరుద్యోగం, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించి ఆర్థిక వ్యవస్థలో అందరినీ భాగస్వాములను చేస్తుందని హామీ ఇచ్చారు. బిలియనీర్లకు మోదీ నిధులు కట్టబెడితే తాము దేశంలోని పేదలకు నగదును అందజేస్తామని భరోసా ఇచ్చారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చిందని రాహుల్ ఈ సందర్భంగా తెలిపారు. ఇందువల్ల ప్రజలు ఎన్నో ప్రయోజనాలు పొందారని చెప్పారు. నరేంద్ర మోదీ కొద్దిమంది వ్యక్తులనే బిలియనీర్లు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లాది మంది ప్రజలను లక్షాధికారులుగా తయారు చేస్తుందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల చేస్తున్న ప్రసంగాలను బట్టి ఆయన 'బెదరిపోతున్నట్లు' కనిపిస్తోందని, ఆయన వేదికపైనే విలపించవచ్చునని రాహుల్ గాంధీ ఆరోపించారు. మోడీ పేదరికం, నిరుద్యోగిత, ధరల పెరుగుదల వంటి కీలక అంశాలను బేఖాతరు చేసి వివిధ పద్ధతుల్లో 'జనందృష్టిని మళ్లిస్తున్నారు' అని కూడా రాహుల్ ఆరోపించారు. 'మోడీ మీ దృష్టిని మళ్లించే యత్నం చేస్తారు. కొన్ని సార్లు ఆయన చైనా, పాకిస్తాన్ గురించి మాట్లాడతారు, కొన్నిసార్లు మిమ్మల్ని కంచాలు కొట్టేలా చేస్తారు, మీ మొబైల్ ఫోన్‌లలో టార్చి లైట్ వెలిగించేలా చేస్తారు' అని ఆయన విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల తొలి విడత తరువాత '400 మించి' సీట్లపై నుంచి ప్రధాని మోడీ దృష్టి మరలిందని కాంగ్రెస్ నాయకులు పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్య చేశారు. కాంగ్రెస్ దేశ సంపదను 'చొరబాటుదారులకు', 'ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి' పంచుతుందని ప్రధాని మోడీ లోక్‌సభ ఎన్నికల రెండవ విడతకు ముందు చెప్పారు.

# తెలంగాణలో మండుటెండలు

మొదటిపేజీ తరువాయి..
అలెర్ట్‌ను జారీ చేసింది. అదే సమయంలో అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావొద్దని హెచ్చరించింది. రాష్ట్రవ్యాప్తంగా పొడి వాతావరణం ఏర్పడుతుండడంతో ఉష్ణోగ్రతుల పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. అదే సమయంలో ఆదివారం నుంచి సోమవారం వరకు పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. శుక్రవారం మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, వనపర్తి జోగులాంబ జిల్లాల్లో.. శనివారం మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వడగాలులు వీస్తాయంటూ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. 28న నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాలకు వడగాలులు వీస్తాయంటూ ఆరెంజ్ అలెర్ట్ జారీ అవగా.. పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. అలాగే, ఆదివారం కుమ్రంభీం, ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. 29న నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాలు, 30న కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలకు వడగాలులు వీస్తాయని చెప్పింది. సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలతో పాటు భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని చెప్పింది. భూపాలపల్లి, ములుగు, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అవకాశాలు కురిసే ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.

# రెండోదశ పోలింగ్ పూర్తి

మొదటిపేజీ తరువాయి..
పోలింగ్ నమోదైంది. జమ్మూకశ్మీర్‌లో 57.76 శాతం పోలింగ్ నమోదు కాగా, కర్ణాటకలో 50.93, కేరళలో 51.64 శాతం, మధ్యప్రదేశ్‌లో 46.50 శాతం, మణిపూర్‌లో 68.48 శాతం, రాజస్థాన్‌లో 50.27 శాతం, ఉత్తరప్రదేశ్‌లో 44.13 శాతం, పశ్చిమబెంగాల్‌లో 60.60 శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకూ కొనసాగనుంది. అయితే అప్పటికే క్యూలో ఉన్న వారికి ఓటింగ్ అవకాశం కల్పించారు. లోక్‌సభ ఎన్నికలకు రెండో విడత పోలింగ్ శుక్రవారం కొనసాగింది. కేరళ 20, కర్ణాటక 14, రాజస్థాన్ 13 , ఉత్తర్ ప్రదేశ్ 8,మహారాష్ట్ర 8,మధ్యప్రదేశ్ 7, అస్సాం 5, బీహార్ 5, వెస్ట్ బెంగాల్ 3, ఛత్తీస్ ఘడ్ 3, జమ్మూకశ్మీర్ 1,మణిపూర్ 1,త్రిపుర 1 లోక్ సభ స్థానాలకు ఓటింగ్ కొనసాగింది.. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ ప్రారంభమైంది. సామాన్య ప్రజలతోపాటు ప్రముఖులు కూడా పోలింగ్ కేంద్రాల వద్దకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మరో వైపు ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం ఏడు గంటల నుంచే నిప్పుల కుంపటిని తలపిస్తోంది. మండే ఎండను లెక్కచేయని ఓటర్లు క్యూలో నిల్చోని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ క్రమంలో కేరళలో పోలింగ్ ప్రారంభమైన తర్వాత నలుగురు వ్యక్తులు కుప్పకూలి ప్రాణాలు విడిచారు. మరణించిన వారిలో ముగ్గురు ఓటర్లు కాగా.. ఒకరు పోలింగ్ ఏజెంట్ ఉన్నారు. పాలక్కాడ్‌లోని ఒట్టపాలెంలో 68 ఏళ్ల ఓటరు ఓటు వేసిన తర్వాత కుప్పకూలిపోయాడు. వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ అతడు మరణించినట్లు వైద్యులు తెలిపారు. కాగా ఒట్టపాలెంలో శుక్రవారం 38 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైంది. కోజికోడ్ టౌన్ బూత్ నంబర్ 16లో ఓ పార్టీ పోలింగ్ ఏజెంట్ అనీస్ అహ్మద్ (66) కుప్పకూల డంతో ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతిచెందాడు. కోజికోడ్‌లో 33 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైంది.మలప్పురం జిల్లా తిరూర్‌లో,63 ఏళ్ల మదర్సా ఉపాధ్యాయుడు ఓటు వేసి ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత కుప్పకూలిపోయి ప్రాణాలు విడిచాడు. శుక్రవారం తిరుర్‌లో 34 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోద య్యాయి. అదేవిధంగా అలప్పుజా జిల్లా అంబలప్పుజాలో 76 ఏళ్ల వృద్ధుడు ఓటేసి ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత మరణించాడు. అంబలప్పుజలో శుక్రవారం 33 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. మరోవైపు రెండో విడత ముమ్మరంగా సాగుతోంది. 13 రాష్ట్రాలలో 88 లోక్ సభ నియోజకవర్గాల పరిధిలో మధ్యాహ్నం 1గంటల వరకు సుమారు 35 శాతం పోలింగ్ నమోదైంది.



# ప్రజాస్వామ్యానికి శుభదినం

మొదటిపేజీ తరువాయి..
ఎంతో శుభదినమని అన్నారు. భారత రాజ్యాంగాన్ని కాంగ్రెస్, ఆర్జేడీ ఎప్పుడూ గౌరవించలేదని విమర్శలు గుప్పించారు. బీహార్ లోని అరారియాలో శుక్రవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మాట్లాడుతూ, బీహార్‌లో గత పాలకుల హయాంలో బూత్ క్యాప్చరింగ్ అనేది సర్వసాధారణ విషయంగా ఉండేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓబీసీ కోటా కిందకు బీహార్ ముస్లింలను తీసుకురావాలనే యోచనలో ఉందని కూడా ప్రధాని ఆరోపించారు.

రాజ్యాంగాన్ని కానీ, ప్రజాస్వామ్యాన్ని కానీ కాంగ్రెస్, ఆర్జేడీ ఎప్పుడూ లెక్కచేయలేదు. దశాబ్దాలుగా ప్రజలను ఓటు హక్కు వినియోగించుకోనీయలేదు. బూత్ క్యాప్చరింగ్ అనేది సర్వసాధారణ విషయంగా ఉండేది. ప్రజలను ఓటు వేయడానికి బయటకు కూడా రానిచ్చే వారు కాదు. ఇప్పుడు ఆలా కాదు. పేదలు, నిజాయితీ ఓటర్ల బలం ఈవీఎంలు. ఆ కారణంగానే ఈవీఎంలను వదిలించుకోవాలని కాంగ్రెస్, ఆర్జేడీ ప్రయత్నాలు చేశాయి. అయితే, ఇవాళ సుప్రీంకోర్టు చాలా స్పష్టంగా తీర్పు చెప్పింది. పాతపద్ధతిలో బ్యాలెట్ పత్రాల ఓటింగ్‌ను వెనక్కి తెచ్చే ప్రసక్తే లేదని తేల్చిచెప్పింది' అని ప్రధాని అన్నారు.

ఆ॥రెతి: వీవీప్యాట్లపై పిటిషన్లను కొట్టేసిన సుప్రీం కోర్టు.. వ్యవస్థను గుడ్డిగా వ్యతిరేకించవద్దని హితవు కర్ణాటక తరహాలోనే ఓబీసీ రిజర్వేషన్ పరిధిలోకి ముస్లింలను తీసుకురావాలని కాంగ్రెస్ కోరుకుంటోందని ప్రధాని ఆరోపించారు. ఎస్‌సీలు, ఎస్టీలు, ఓబీసీల హక్కులను కొల్లకొట్టేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు.

ఈ విషయాన్ని తాను ఎంతో బాధ్యతాయుతంగా చెబుతున్నానని వివరణ ఇచ్చారు. మతఆధారిత రిజర్వేషన్లు ఉండరాదని బాబాసాహెబ్ భీమ్‌రావ్ అంబేద్కర్ చాలా స్పష్టంగా చెప్పారని గుర్తుచేశారు. కానీ, కాంగ్రెస్ పార్టీ మత ఆధారిత రిజర్వేషన్ల అమలుకు ప్రయత్నిస్తోందన్నారు. కర్ణాటకలో ఓబీసీ కమ్యూనిటీని కాంగ్రెస్ వంచించిందని, ఓబీసీ జాబితాలో ఆర్థిక స్థోమతతో నిమిత్తం లేకుండా ముస్లింలను చేర్చిందని అన్నారు.

దీంతో ప్రస్తుతం ఓబీసీల వాటాలోని 27 శాతం రిజర్వేషన్ ముస్లింల ఖాతాలోకి వెళ్లిపోయిందన్నారు. బీహార్‌తో పాటు దేశంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇదే పద్ధతి అమలు చేయాలని కాంగ్రెస్ కోరుకుంటోందని మోదీ ఆరోపించారు.

# మల్కాజిగిరిలో గెలుపు నీదే

## ఈటెలను హగ్ చేసుకున్న మల్లన్న

**మల్కాజిగిరి,ఏప్రిల్ 26(వెలుతురు):**
ఈసారి మల్కాజ్‌గిరిలో ఈటల రాజేందర్ గెలుస్తారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో జరిగిన ఒక కార్యక్రమం లో ఈ ఆసక్తికర పరిణామం జరిగింది. అదే ఫంక్షన్ కు మల్కాజ్ గిరి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ కూడా హాజరయ్యారు. అలా ఆ ఫంక్షన్ లో మల్లారెడ్డి, ఈటల రాజేందర్ కలుసుకున్నారు. ఆప్యాయంగా ఒకరితో మరొకరు ఫోటో దిగారు. అడిగి మరీ ఈటలతో ఫోటో దిగారు.. మల్లారెడ్డి. మల్కాజ్ గిరిలో ఈసారి నువ్వే గెలుస్తున్నవ్ అన్నా.. అంటూ మాట్లాడారు. 'మల్కాజిగిరిలో ఇంకెవరు గెలుస్తారు. నువ్వే గెలుస్తున్నవ్' అంటూ ఈటల రాజేందర్‌ను గట్టిగా హత్తుకున్నారు. ఈ పరిణామం బీఆర్ఎస్ వర్గాలను షాక్‌కు గురి చేసినట్లు అయింది. ఓవైపు పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక సీట్లు కోసం బీఆర్ఎస్ పార్టీ విశ్వ ప్రయత్నాలు చేస్తూ ఉంది. స్వయంగా కేసీఆర్ రంగంలోకి దిగి రోడ్ షోల ద్వారా జనాల్లోకి వెళ్తున్నారు. బీఆర్ఎస్ అత్యధిక ఓట్లు సాధించుకోవడం కోసం కష్టపడుతుంటే.. ఎమ్మెల్యే మల్లారెడ్డి ఈటల రాజేందర్ తో ఇలా వ్యవహరించడం చర్చనీయాంశం అవుతోంది. మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గంలోనే మల్లారెడ్డి, ఆయన అల్లుడు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. మల్కాజ్ గిరిలో మొతం ఏడు సీట్లు బీఆర్ఎస్ గెలుచుకుంది. అలాంటి చోట బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుస్తారని స్వయంగా మల్లారెడ్డి బహిరంగంగా ప్రకటించడం చర్చనీయాంశమైంది.



# బిడ్డ బెయిల్ కోసం గూడు పుఠాణి...

మొదటిపేజీ తరువాయి..
మాకు అధికారమెందుకు? దానికి రూ.30-40వేల కోట్లు అవుతుంది. కాళేశ్వరంలో మీరు దోచుకున్న రూ.లక్ష కోట్ల కంటే అది ఎక్కువా? హైదరాబాద్ చుట్టూ ఆక్రమించుకున్న వేలాది ఎకరాల కంటే ఎక్కువా?' అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇకపోతే లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో 14 సీట్లలో విజయమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి నిమిషం అలర్ట్‌గా ఉండాలన్నారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యకర్తలతో జరిగిన సమావేశంలో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా భాజపా, భారాసపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా కార్యకర్తల రెక్కల కష్టంతో ఏర్పడిన ప్రభుత్వమిదని.. దాన్ని వారే కాపాడుకోవాలన్నారు. రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ సెమీఫైనల్స్ మాత్రమే. ఇప్పుడు ఫైనల్స్ ఆడుతున్నాం. సెమీస్‌లో బంగ్లాదేశ్ జట్టు లాంటి కేసీఆర్‌ను ఓడించాం. ఇప్పుడు పాకిస్థాన్ జట్టు లాంటి మోదీతో కొట్లాడాలి. భాజపా నేతలు అమిత్‌షా, జేపీ నడ్డా సహా ముఖ్యనేతలు తెలంగాణపై ముప్పేట దాడి చేస్తున్నారు. ప్రభుత్వ ఏజెన్సీలను ఉపయోగిస్తున్నారు. మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారు. ఇలాంటి అంశాలను సమయస్ఫూర్తితో తిప్పికొట్టాలి. దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలి. భాజపాది ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం.. దేశంలో రిజర్వేషన్లు రద్దు చేయాలని కుట్ర చేస్తున్నారు. కష్టపడి తెచ్చిన ప్రభుత్వాన్ని కూల్చేయాలని చూస్తున్నారు. రేవంత్ లేకపోతే చాలు.. ఎవరైనా ఫర్వాలేదు అనే పరిస్థితికి భారాస నేతలు వచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో 12 సీట్లలో గెలిపిస్తే ఏడాదిలో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని కేటీఆర్ అంటున్నారు.. అదెలా సాధ్యం?ఇక్కడ అల్లాటప్పాగా కూర్చున్నామా? తండ్రి పేరు చెప్పుకొని కుర్చీలోకి వచ్చామా? ఇలాంటి వాటిపై అప్రమత్తంగా ఉంటూ కుట్రలను తిప్పికొట్టాలని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ ఎన్నికలు దేశానికి అత్యంత అవసరం. రిజర్వేషన్లు రద్దు చేయాలనే ఉద్దేశంతోనే 400 సీట్ల నినాదాన్ని భాజపా చేస్తోంది. రిజర్వేషన్లు రద్దు చేసి ప్రభుత్వరంగ సంస్థలను అదానీ, అంబానీలకు అమ్మేసే కుట్ర జరుగుతోంది.

## రాజీనామా డ్రామాకు

# తెరతీసిన హరీష్ రావు

మొదటిపేజీ తరువాయి..
పెదవి విప్పకుండా మిన్నకుండా కొత్త డ్రామాలు చేస్తోంది. తాజాగా రైతురుణమాఫీ చేయాలంటూ ఇదిగో నా రాజీనామా అంటూ బిఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు బయలుదేరారు. గత నాలుగు నెలలుగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను నిలదేయడమే లక్ష్యంగా.. చేసిన తప్పులను కప్పిపుచ్చుకునే ఎత్తుగడలతో సాగుతోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయకుండా ప్రజలను పార్టీ మోసగించిందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. బాండు పేపర్లు, సోనియా పేరుతో లేఖ ఇచ్చి మాట తప్పారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజీనామా పత్రంతో హైదరాబాద్ కోకాపేటలోని తన నివాసం నుంచి అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. బాండ్లకు కాలం చెల్లిందని సీఎం రేవంత్ రెడ్డి దేవుడిపై ప్రమాణాలు చేస్తున్నారని విమర్శించారు. తన ఎమ్మెల్యే పదవి కంటే ప్రజలకు మేలు జరిగితే మంచిదేనని చెప్పారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ, 6 గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆరులో ఐదు గ్యారంటీలు అమలు చేశామని చెప్పడం బోగస్ అని విమర్శించారు. తాను రాజీనామా పత్రంతో అమరుల స్తూపం వద్దకు వస్తున్నాని, సీఎం రేవంత్ రెడ్డి కూడా వచ్చి తన చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆగస్టు 15 లోపు రుణమాఫీ, ఆరు హామీలు అమలు చేయాలన్నారు. అలాచేసినట్లయితే తన పదవికి రాజీనామా చేస్తానని, రుణమాఫీ చేయకపోతే సీఎం పదవికి రేవంత్ రాజీనామా చేయాలని సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో గన్‌పార్క్‌కు బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. అయితే గన్‌పార్క్ వద్ద ఎక్కువ మంది గుమికూడ వద్దంటూ పోలీసులు వారిని అక్కడి నుంచి బయటకు పంపివేసారు. దీంతో పోలీసులు, బీఆర్ఎస్ కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్నది. గన్‌పార్క్‌కు వద్దకు తమను అనుమతించకపోవడంతో అసెంబ్లీ వద్ద ఆందోళన చేసేందుకు బీఆర్ఎస కార్యకర్తలు సిద్ధమయ్యారు. దీంతో అక్కడి నుంచి కూడా వారిని బలవంతంగా పంపించివేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరించి తన రాజీనామా పత్రంతో అమరుల స్తూపం వద్దకు వచ్చానని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. దేవుళ్లపై ప్రమాణాలు చేసి ప్రజలను మోసంచేసేందుకు సీఎం రేవంత్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నిజమైతే గన్‌పార్క్ వద్దకు ముఖ్యమంత్రి రావాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుతో ఆయన హరీశ్ రావు అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్క్ వద్దకు వచ్చారు. అనంతరం అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇద్దరి రాజీనామా పత్రాలను మేధావుల చేతుల్లో పెడదామన్నారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ, ఆరు గ్యారంటీలు అమలు చేయాలన్నారు. హామీలు అమలు చేస్తే తన రాజీనామా లేఖను స్పీకర్‌కు ఇవ్వాలని చెప్పారు. అమలు చేయకపోతే రేవంత్ రెడ్డి తన రాజీనామా లేఖను గవర్నర్‌కు ఇవ్వాలన్నారు. రాజీనామాకు ముందుకు రావట్లేదంటే ప్రజలను మోసగించినట్లేనని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయించడమే తమ కర్తవ్యమని వెల్లడించారు. ఆరు గ్యారంటీలపై తొలి సంతకం పెడతామని మోసగించారని చెప్పారు. ప్రజలను మోసం చేసినందుకుగాను బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# హరీష్‌రావు డ్రామాలు కట్టిపెట్టు

మొదటిపేజీ తరువాయి..
విలువ లేదని.. మేము రుణమాఫీ చేస్తే బీఆర్ఎస్‌ను రద్దు చేస్తారా? అని మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు. హరీష్ రావు అమరవీరుల స్తూపం వద్దకు రావడంతో అపవిత్రం అయిందన్నారు. కాంగ్రెస్ చేసేదే చెబుతుందని.. చెప్పిందే చేస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ఆగస్టు 15వ తేదీ లోపు ఏకకాలంలో రైతు ఋణమాఫీ చేసి, ఆరు గ్యారెంటీలు అమలు చేస్తే తాను తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని.. మళ్ళీ ఎన్నికల్లో పోటీ చేయనని.. తనకు పదవులు ముఖ్యం కాదని హరీష్ రావు అన్నారు. రైతు రుణమాఫీ, ఇచ్చిన హామీలు చేయకపోతే రేవంత్ రెడ్డి సీఎం పదవికి రాజీనామా చేస్తారా..? ప్రశ్నించారు. ఈ విషయాలపై తాను శుక్రవారం అసెంబ్లీ ముందు ఉన్న అమరుల స్థూపం వద్దకు చర్చకు వస్తానని.. సీఎం రేవంత్ కూడా రావాలని హరీష్ రావు అన్నారు. ఈ క్రమంలో రాజీనామా లేఖ ఎలా ఉంటుందో హరీశ్ కు తెలియదా అని మంత్రి ప్రశ్నించారు. హరీశ్ మాటలు జనం నమ్మడం లేదని బీఆర్ఎస్ హయాంలోనే హరీశ్ మాటలు చెల్లలేదని విమర్శించారు. రుణమాఫీ చేస్తామని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని చెప్పారు. యూపీఏ హయాంలో దేశ వ్యాప్తంగా రుణమాఫీ అయ్యిందని తెలిపారు. పేదలకు ఉపయోగపడాలని ఉపాధి హామీ పథకం తెచ్చారని చెప్పారు. చెప్పిన మాటకు కట్టుబడి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిందని అన్నారు. ఆ విషయం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ఒప్పుకున్నారని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో హోం మత్రినే సెక్రటేరియట్ లోకి రానివ్వలేదని ఆరోపించారు హరీశ్ కు దమ్ముంటే మెదక్‌లో డిపాజిట్ తెచ్చుకోవాలని సూచించారు. కామెన్ సెన్స్ లేకుండా 10 ఏండ్లు పాలించారని విమర్శించారు. కేసీఆర్ ది నోరా మోరా మానసికంగా ఇబ్బందికి గురయ్యి మాట్లాడుతున్నారని విమర్శించారు. దళితులను కేసీఆర్ మోసం చేశారని కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆరోపించారు.

# నోటాకు అత్యధిక ఓట్లు వస్తే ఏమవుతుంది.?

మొదటిపేజీ తరువాయి..
రూపొందించాలని కోరింది. నోటా "కల్పిత అభ్యర్థి"గా సరైన, సమర్థవంతమైన ప్రచారాన్ని నిర్ధారించడానికి నిబంధనలను రూపొందించాలని పిల్ కోరింది. ఖేరా తరఫున సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణ, సూరత్ కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్‌ను తిరస్కరించడం, ఇతర అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో ఎటువంటి ఎన్నికలు లేకుండానే బీజేపీ అభ్యర్థి విజేతగా ప్రకటించిన సందర్భాన్ని ఉదహరించారు. సూరత్‌లో వేరే అభ్యర్థి లేనందున.. అందరూ ఒకే అభ్యర్థి కోసం వెళ్ళవలసి వచ్చిందని పిటిషనర్ అన్నారు. ఒకే అభ్యర్థి ఉన్నప్పటికీ, ఓటరుకు నోటా ఆప్షన్ ఉంది కాబట్టి ఎన్నికలు జరగాలని పిటిషనర్ అన్నారు. "ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లలో నోటా ఎంపిక అనేది మన ఎన్నికల వ్యవస్థలో ఓటరుకు ఉన్న తిరస్కరించే హక్కు. ప్రస్తుత కాలంలో పౌరులు తిరస్కరించే హక్కుగా నోటాను పరిగణిస్తారు" అని పిటిషన్‌లో పేర్కొన్నారు. మంచి అభ్యర్థులను నిలబెట్టేలా రాజకీయ పార్టీలపై ఒత్తిడి తీసుకురావడమే నోటా ఆలోచన, ఉద్దేశమని పిటిషనర్ పేర్కొన్నారు. ఒక నియోజకవర్గంలో దాదాపు అన్ని అభ్యర్థుల క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్న సందర్భాలు చూస్తూనే ఉన్నామని.. అప్పుడు ఓటరు చేతిలో నోటా ఒక శక్తివంతమైన ఆయుధమని పిటిషన్‌లో తెలిపారు. ఎన్నికల సంఘం నోటాను చెల్లుబాటయ్యే అభ్యర్థిగా పరిగణించడంలో విఫలమైందని.. ప్రజాస్వామ్య పాలనలో నోటా చాలా అవసరమని.. వాస్తవానికి నోటా చెల్లుబాటయ్యే ఎంపిక అని ఖేరా దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొంది. భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం పిల్‌పై నోటీసు జారీ చేస్తూ, "ఇది ఎన్నికల ప్రక్రియకు సంబంధించినది కూడా. దీనిపై ఎన్నికల సంఘం ఏమి చెబుతుందో చూద్దాం" అని పేర్కొంది.

# బండి సంజయ్‌కి ఓటెందుకు వెయ్యాలి?

**బండి సంజయన్న మనస్తత్వం ఎలాంటిదో, తెలిస్తే ఓటు ఎందుకు వెయ్యాలో అర్థం అవుతుంది..**

**నా స్వీయ అనుభవం ఒకటి చెప్తాను..**

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 26:



జనవరి 2024..6 వ తేదీ నాడు నాకు కార్డియాక్ సమస్య వచ్చింది. గుండెలో భారంగా ఉండి, నడుస్తుంటే ఆయాసం, నడవలేక పోవటం,నడుస్తుంటే కింది దవడ నొప్పి లేవటం లాంటి లక్షణాలతో నా మిత్రులు డాక్టర్ రామక శ్రీనివాస్ దగ్గరకు వెళ్లాను. ఆయన టీఎంటీ చేసి గుండె సమస్య ఉందని , తక్షణమే యాంజియో చేయించుకోమని చెప్పారు.

నేను అదే రోజు హైద్రాబాద్ ఏఐజి గచ్చిబౌలికి వెళ్ళి టెస్ట్‌లు చేయించుకున్నాను.. 95% ఒకటి , 90% ఇంకొకటి బ్లాక్స్ ఉన్నాయని చెప్పి తక్షణమే స్టెంట్ వేయాలని చెప్పారు..

రెండు స్టెంట్స్ వేసారు..

ఈ లోపల మా పెద్దబాబు నా మొబైల్ నుండి సంజయన్న కు కాల్ చేసాడు.మీటింగ్ లో ఉన్నారని పి.ఎ చెప్పాడు..

నాన్నకు రెండు స్టెంట్స్ వేసారు. ఏదైనా హెల్ప్ (బిల్ విషయంలో) కావలిస్తే చేస్తారా అని పి.ఎ ను అడిగారు.. మీటింగ్ కాగానే చెప్తాను అన్నాడు పి.ఎ.

తరువాత కొద్ది నిమిషాలలో డాక్టర్ వచ్చి మూడు వారాలదాకా అస్సలు ఫోన్ కానీ, టివి కానీ, చూడొద్దు అని చెప్పగానే, మా కుటుంబ సభ్యులు నా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసారు..

ఇరవై రోజులు రెస్ట్ తీసుకున్న తర్వాత ఫోన్ ఆన్ చేసాను.. బండి సంజయన్న నుండి చాలా కాల్స్ ఉన్నాయి..

అవి చూసి తిరిగి కాల్ చేసాను...

అరె ఏమైంది రవన్నా, ఫోన్ ఆఫ్ చేసినవ్, రెండు నెంబర్లు స్విచ్ ఆఫ్ చేసినవ్ , చాలాసార్లు ట్రై చేసిన అన్నారు.

ఇంట్లో వాళ్లు బంద్ చేసిన్రన్నా అని చెప్పిన..

ఆరోగ్యం ఎట్లా ఉంది, నాకు కూడా స్టెంట్ వేసిన్రు.. ఏంకాదు,మీ పెద్దబాబు ఏమన్నా హెల్ప్ కావాలా అని అడిగిండట, ఏమైనా కావాలా అని అడిగారు..

హాస్పిటల్ బిల్‌లో డిస్కౌంట్ కోసం చేసిండన్నా అని చెప్పిన..

నీకు బిల్ ఎంత అయింది అని అడిగిన్రు.. 4,70,000

అయిందని చెప్పిన.. కొంత ఇన్సూరెన్స్ వచ్చింది , కొంత కట్టిన అని చెప్పిన..

సరే రవన్నా, నేను ఆ డబ్బులు పంపిస్తున్నా అన్నారు.

ఇప్పుడు వద్దన్నా నేను బిల్ కట్టేసిన, అవసరం లేదు అని చెప్పిన.

పరవాలేదు తీసుకో చాలా అవసరాలుంటయ్ అన్నారు సంజయన్న..

ఇప్పుడు వద్దు, నాకు అవసరం ఉంటే తప్పకుండా తీసుకుంటా అని చెప్పిన..

సరే ఎప్పుడు అవసరమున్నా కాల్ చెయ్ అన్నారు సంజయన్న..

ఇది నా విషయంలోనే కాదు..ఏ నాయకునికిగానీ,ఏ కార్యకర్తకానీ ఇబ్బందులలో ఉంటే ధైర్యం చెప్పి ఆదుకునే మనస్తత్వం సంజయన్నది.. సాధారణ ప్రజానీకానికి కూడా చాలా సందర్భాలలో సంజయన్న సహాయం చేసిన్రు..

సహాయం అందించే నాయకులు చాలా తక్కువ సంఖ్యలో ఉంటారు.. ప్రాణాలు పోతున్నా పైసా తియ్యని నాయకులు అనేకమంది ఉన్నారు..

కానీ సంజయన్న భైంసా బాధితుల నుండి, చెంగిచెర్ల బాధితుల వరకు అనేకమందికి సహాయం చేస్తూనే ఉన్నారు..

ప్రజల కష్ట సుఖాలు తెలిసిన ఒక నిస్వార్థ ప్రజా సేవకుడు సంజయన్న..

వేల సంఖ్యలో ప్రజలు కార్యకర్తలు వచ్చి కలిసి పోతుంటారు..అందరినీ ప్రేమగా పలకరించి పంపిస్తారు..

కొందరు నాయకులు వచ్చిన వారిపై ఒకొక్కసారి విసుక్కుంటారు..

కానీ సంజయన్న మొహంలో కోపం,విసుగు

అనేది నేను ఇప్పటిదంక చూడలేదు..

అందుకే సంజయన్నకు రాష్ట్రవ్యాప్తంగా లక్షల సంఖ్యలో వీరాభిమానులు ఉన్నారు..

ప్రజలకు,కార్యకర్తలకు,దేశానికి ఉపయోగపడే ఇలాంటి నాయకుడు తప్పకుండా గెలవాలి..


బండి సంజయన్న మళ్ళీ పార్లమెంటు సభ్యుడిగా గెలిచి, ఉన్నత పదవిని అలంకరించాలని కోరుతూ, హార్థిక శుభాకాంక్షలు : కపిలవాయి రవీందర్

**కరీంనగర్ పరిధిలోని నా మిత్రులందరికీ విజ్ఞప్తి.. మీకు తెలిసిన వారందరికీ చెప్పి బండి సంజయన్నను భారీ మెజారిటీతో గెలిపించండి..**

# బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌తో యువనేత దుబ్బాక ఆకాష్ రెడ్డి

వెలుతురు చౌటుప్పల్ ఏప్రిల్ 26:

కెసిఆర్ బస్సు యాత్ర దిగ్విజయంగా పూర్తి కావాలని బిఆర్ఎస్ పార్టీ తిరుగులేని శక్తిగా మళ్లీ అధికారం చేపట్టి, ప్రజాసంక్షేమంలో మరింత ముందుకు సాగిపోవాలని, కెసిఆర్ అడుగుజాడల్లో నిత్యం ముందుకు సాగే చౌటుప్పల్ మండలం లక్క వరం గ్రామానికి చెందిన ప్రజా ఫౌండేషన్ చైర్మన్ దుబ్బాక ఆకాష్ రెడ్డి శుక్రవారం కెసిఆర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.




అనంతరం పార్టీ కోసం తాను చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను మాజీ మంత్రి జి. జగదీశ్వర్ రెడ్డి తెలంగాణ ఉద్యమ నేత,మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కి వివరించారు.దుబ్బాక ఆకాశరెడ్డిని అభినందించారు.

ఇదే విధంగా పనిచేస్తు,పార్టీ కోసం కృషి చేయాలని మాజీ సిఎం కెసిఆర్ సూచించారు. శక్తివంచన లేకుండా బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం శ్రమించి పనిచేస్తానని బి ఆర్ ఎస్ యువ నాయకులు,ప్రజా ఫౌండేషన్ చైర్మన్ దుబ్బాక ఆకాష్ రెడ్డి పేర్కొన్నారు.





# ఐఎన్ సీ అంటే.. ఇటలీ నేషనల్ కాంగ్రెస్

**బ్రిటీషోడు స్థాపించిన పార్టీ కాంగ్రెస్**

**బీజేపీ అంటే భారతీయ ఆత్మ**

**బీజేపీ వ్యవస్థాపకులు వాజ్ పేయి, అద్వానీ...**

**కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మీ ఆస్తుల్లో 55 శాతం గుంజుకోవడం ఖాయం**

**ఆ పార్టీ అగ్రనేత శ్యాంపిట్రోడాయే మాటలే ఇందుకు నిదర్శనం..**

**కేసీఆర్ తెలంగాణ ఆత్మ కాదు.. రాష్ట్రానికి పట్టిన శని**

**జూన్ 4న బీఆర్ఎస్‌కు పాతరేసి కాళోజీ మాటలను నిజం చేస్తాం...**

**దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడుతున్నది మోదీ ప్రభుత్వమే**

**అంబేద్కర్‌ను అవమానించిన కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను బుద్ది చెప్పండి**

**మానకొండూరు 'దళిత సమ్మేళనం'లో బండి సంజయ్**

మానుకొండూరు, వెలుతురు ఏప్రిల్ 26:

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. ఐఎన్ సీ అంటే "ఇటలీ నేషనల్ కాంగ్రెస్" అని ఎద్దేవా చేశారు. అసలు కాంగ్రెస్ పార్టీ ఇండియాది కాదని, బ్రిటోషోడు స్థాపించారని చెప్పారు. అలన్ ఆక్టేవియన్ హ్యూమ్ అనే బ్రిటీష్ సివిల్ సర్వెంట్ కాంగ్రెస్ పార్టీని స్థాపించిన విషయాన్ని గుర్తు చేశారు. "బ్రిటీష్ పార్టీని ఇటలీ నేత ఏలుతున్నరని.... పేరులోనే భారతీయతను సంతరించుకున్న పార్టీ బీజేపీ. ఈ దేశ ముద్దు బిడ్డలు వాజ్ పేయి, అద్వానీ స్థాపించిన పార్టీ బీజేపీ. మరి కాంగ్రెస్ లో భారతీయత ఎక్కడుంది?"అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ను ఏలుతున్న గాంధీ కుటుంబం డూప్ అని... మహాత్మాగాంధీ అసలు సిసలైన గాంధీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పొరపాటున అధికారంలోకి వస్తే.. పేదలు సహా ఎవరు చనిపోయినా... వారి ఆస్తిలో 55 శాతం కాంగ్రెస్ గుంజుకోవాలని కుట్ర చేస్తోందని హెచ్చరించారు.. ఇదే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ విదేశాంగ విభాగం ఇంఛార్జీ శ్యాం పిట్రోడా స్పష్టం చేశారని గుర్తు చేశారు. మోదీ హయాంలోనే దేశానికి, ధర్మానికి రక్ష అని చెప్పిన బండి సంజయ్.. ఈ దేశంలో శాంతిభద్రతలు కొనసాగుతున్నాయంటే... దేశం సురక్షితంగా ఉందంటే అది మోదీ చలువేనని ఏ జవాన్ ను అడిగినా చెబుతారని పేర్కొన్నారు.

శుక్రవారం రోజున మధ్యాహ్నం బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో మానుకొండూరులో నిర్వహించిన 'దళిత సమ్మేళనం'కు బండి సంజయ్ తోపాటు ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, మాజీ అధ్యక్షులు కొప్పు భాష, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, రాష్ట్ర నాయకులు సురేష్, శ్రీనివాస్, సొల్లు అజయ్ వర్మ , సోమిడి వేణు ప్రసాద్ , రాపాక ప్రవీణ్ లతోపాటు బిజెపి నాయకులు గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి, బొంతల కళ్యాణ్ చంద్ర, కటకం లోకేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా దళిత సమ్మేళనంలో బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు...

57 ఏళ్లు దేశాన్ని పాలించిన పార్టీ ఏనాడూ దళితుల అభ్యున్నతికి పనిచేయలేదు. అంబేద్కర్ ను అడుగడుగున అవమానించిన పార్టీ బీజేపీ. పార్లమెంట్ లో దళితుల హక్కులపై మాట్లాడుతున్న అంబేద్కర్ ను అడ్డుకున్న వ్యక్తి జవహార్ లాల్ నెహ్రూ. రాజీనామా చేసి బయటకు వచ్చి పోటీ చేస్తే అనేక కుట్రలు చేసి అంబేద్కర్ ను ఓడించి దారుణంగా అవమానించిన పార్టీ కాంగ్రెస్. అంబేద్కర్ మరణిస్తే ఆయన పార్థివదేహాన్ని ఢిల్లీలో ఉంచకుండా ముంబయి తరలించి అవమానించిన పార్టీ కాంగ్రెస్. ఎన్నికలప్పుడే తప్ప ఏనాడూ దళితులను పట్టించుకోని మోసపూరిత పార్టీ కాంగ్రెస్.

తెలంగాణ వస్తే దళితుడిని సీఎం చేస్తానని హామీ ఇచ్చి ఓట్లు దండుకున్న కేసీఆర్ దళితులను మోసం చేశారు. మాట ఇస్తే తల నరుక్కుంటానే తప్ప మాట తప్పనన్న కేసీఆర్ ఎన్నడైనా మాట మీద నిలబడ్డారా? దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని ఓట్లు దండుకుని చివరకు అభివృద్ధి పేరుతో దళితుల భూమినే గుంజుకున్న చోర్ కేసీఆర్. అంబేద్కర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలకు కూడా హాజరుకాని అహంకారి కేసీఆర్. ఆనాడు కనీసం దళిత సంఘాలు కేసీఆర్ ను నిలదీయకపోవడం బాధాకరం.



అంబేద్కర్ రాజ్యాంగాన్ని తూ.చ తప్పకుండా అమలు చేసే పార్టీ బీజేపీ. రాజ్యాంగాన్ని మారుస్తామని ఏ ఫాల్తుగాడు అన్నా సహించేది లేదు.. అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న మహానేత మోదీ. ప్రధాని పదవి అంబేద్కర్ భిక్షేనని నిండు పార్లమెంట్ లో చాటి చెప్పిన నేత మోదీ. పూచీకత్తు లేకుండా బ్యాంకుల ద్వారా రూ.5 కోట్ల రునాలిస్తూ... ప్రతి ఏటా 1.25 లక్షల మందిని పారిశ్రామిక వేత్తలుగా మారుస్తున్న ప్రభుత్వం బీజేపీదే. కాంగ్రెస్ హయాంలో 50 మందికి మించి విదేశీ విద్యను అభ్యసించే అవకాశం లేకపోతే.. ఆ సంఖ్యను వందల్లో పెంచిన నాయకుడు మోదీ. విద్యార్థుల స్కాలర్ షిప్పుల కోసం రూ.50 వేల కోట్లను కేటాయించిన సర్కార్ మోదీదే. ఆ స్కాలర్ షిప్పుల సొమ్ములో 40 శాతం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని కోరినా కేసీఆర్ పట్టించుకోలే. నేరుగా తనకే దళితుల సొమ్ము ఇవ్వాలని కండిషన్ పెట్టి దళితులను చదువుకు దూరం చేసిన దుర్మార్గుడు కేసీఆర్. అందుకే కేసీఆర్ కు ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారు.

'ఇందిర అభయ హస్తం పేరుతో ఎన్నికల మేనిఫెస్టోలో ఒక్కో ఎస్సీ కుటుంబానికి రూ.12 లక్షల ఆర్ధిక సాయం చేస్తాం.. ఇందిరమ్మ పథకం పేరుతో ఇంటి జాగా, రూ.6 లక్షల సాయం చేస్తాం' అని హామీ ఇచ్చి మోసం చేసిన పార్టీ కాంగ్రెస్.

బీజేపీ ఏనాడూ హామీ ఇవ్వకపోయినా దళితుడు రామ్ నాథ్ కోవింద్ ను, గిరిజన ఆదివాసీ పేద మహిళ ద్రౌపది ముర్మును రాష్ట్రపతిని, 12 మంది ఎస్సీలను, 8 మంది ఎస్టీలను, 27 మంది బీసీలను కేంద్ర మంత్రులుగా చేసిన ఘనత మోదీ ప్రభుత్వానిదే. అంతకుముందు 57 ఏళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ ఏనాడైనా దళితులను రాష్ట్రపతి చేసిందా? పెద్ద ఎత్తున దళితులకు కేబినెట్ లో చోటు కల్పించిందా? సమాధానం చెప్పాలే...

బీజేపీ మూలాలన్నీ భారత్ లోనే ఉన్నయ్. వాజ్ పేయి, అద్వానీ బీజేపీని స్థాపించారు. మరి బ్రిటీష్ జనతా పార్టీ ఎట్లయితది? అసలు కాంగ్రెస్ వ్యవస్థాపకుడు ఎవరు? ఏవో హ్యూమ్ అనే వ్యక్తి. బ్రిటీషోడు స్థాపించిన పార్టీకి నాయకత్వం వహిస్తున్న గాంధీ కుటుంబం డూప్. మహాత్మాగాంధీ మనకు అసలు సిసలైన గాంధీ. ఇప్పుడున్న గాంధీ కుటుంబం మూలాలు ఇటలీ దేశానివి. ఐఎన్ సీ అంటే ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కాదు.... ఇటలీ నేషనల్ కాంగ్రెస్. ఎందుకంటే సోనియా పుట్టి పెరిగింది ఇటలీలోనే. కాంగ్రెస్ మూలాలు అక్కడివే.

ఇగ కేసీఆర్ అంటడు... తెలంగాణ అంటేనే కేసీఆర్ అట. తెలంగాణ కోసమే పుట్టిండట. ఆయన గుండెనిండా తెలంగాణ ప్రజలే ఉన్నరట... సిగ్గుండాలే.. అధికారంలో ఉన్నన్నాళ్లు తెలంగాణ ప్రజలను రాచి రంపాన పెట్టినవ్. ఉద్యోగాలడితే నిరుద్యోగులపై లాఠీ ఛార్జీ చేయించి జైల్లో పెట్టించినవ్. పేపర్ లీకేజీతో 30 లక్షల మంది నిరుద్యోగులను రోడ్డున పడేసినవ్. రైతులు వడ్ల కల్లాలపై గుండె పగిలి చస్తుంటే కనికరించని కఠినాత్ముడివి. వానలతో పంట నష్టపోతే పైసా చేయని దుర్మార్గుడివి. మద్యాన్ని ఏరులై పారించి మహిళల పుస్తెల తాడు తెంచిన నీచుడివి... నువ్వు తెలంగాణ ఆత్మవా?... తెలంగాణకు పట్టిన శనివి. అందుకే కర్రు కాల్చి వాత పెట్టినా నీకు సిగ్గు రాలేదు. కాళోజీ చెప్పినట్లుగా పరాయోడు మోసం చేస్తే పొలిమేరదాకా తరిమికొట్టమన్నడు.. సొంతోడు మోసం చేస్తే పాతపెట్టమన్నడు కదా. తెలంగాణను దోచుకున్న ఆంధ్రా పాలకులను తరిమికొట్టి పొలిమేర దాటించినం. ఇగ బీఆర్ఎస్ ను పాతరేసే టైమొచ్చింది. జూన్ నెల 4న ఆ పార్టీని గొయ్యి తీసి వెయ్యి అడుగుల లోతున పాతరేసేందుకు 4 కోట్ల తెలంగాణ ప్రజలు సిద్ధమైనరు...

దయచేసి కరీంనగర్ నుండి పోటీ చేస్తున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ఎన్నడైనా మీ వద్దకు వచ్చారా? మీ కోసం ఎన్నడైనా పోరాడారా? నేను ప్రజల కోసం చేసిన పోరాటాలేమిటో... వాళ్లు చేసిన పోరాటాలేమిటో బేరీజు వేయండి. ఎవరికి ఓటేస్తే మీ ఓటుకు విలువ ఉంటుందో వారికే ఓటేయండి.. నన్ను ఓడించేందుకు ఇద్దరు పార్టీలు ఒక్కటైనయ్. కేసీఆర్ కూడా 5 రోజులు కరీంనగర్‌కు వచ్చి నన్ను ఓడగొట్టడానికి కుట్ర చేస్తున్నరు. కేసీఆర్ ప్రెస్‌మీట్‌లో మాట్లాడితే జబర్దస్త్ కంటే ఫుల్ కామెడీగా ఉంటుందని జనం చేస్తున్నరు. అట్లాంటోడి మాటలు నమ్మితే మళ్లీ మోస పోతారు జాగ్రత్త.

ఎస్. కుమార్ మాట్లాడుతూ...

అంబేద్కర్ సిద్ధాంతాలను బీజేపీ మినహా ఇతర పార్టీలేవీ అమలు చేయడం లేదు. కాంగ్రెస్ సహా ఇతర పార్టీలన్నీ దళితులను ఓటు బ్యాంకుగానే చూశాయి. ఇది గమనించిన అంబేద్కర్ కాంగ్రెస్ ను విబేధించి జన సంఘ్ తో కలిసి పార్లమెంట్ లో దళిత హక్కుల అమలు కోసం నిరంతరం క్రుషి చేశాయి... అంబేద్కర్ జనసంఘ్, జనతా పార్టీతో కలిసి పనిచేశారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అట్టడుగునున్న పేదలకు ప్రభుత్వ ఫలాలు అందించాలనే లక్ష్యంతో 'అంత్యోదయ' సిద్ధాంతాన్ని రూపొందించారు. ఆ సిద్ధాంతాన్ని తూ.చ తప్పకుండా అమలు చేస్తున్న నాయకుడు బండి సంజయ్. నిరంతరం ఎస్సీ, ఎస్టీ, బీసీసహా అట్టడుగువర్గాల అభ్యున్నతి కోసం తపించే నేత బండి సంజయ్. కిందిస్థాయి నుండి ఉన్నతస్థాయికి ఎదిగిన బండి సంజయ్ అట్టడుగువర్గాలకు అండగా కొనసాగుతూనే ఉన్నారు. దళితులను ఇసుక లారీలపై తొక్కించి చంపాలని చూస్తే ఎదురించి పోరాడిన నాయకుడు బండి సంజయ్. మోదీ హయాంలో ఎస్సీలకు నేరుగా సంక్షేమ ఫలాలు అందుతున్నయ్. ఎస్సీ రిజర్వేషన్లను తగ్గించే ప్రసక్తే లేదు.. మళ్లీ అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేసి తీరుతాం.. కమలం పువ్వుపై ఓటేసి మోదీని బలపర్చండి. బండి సంజయ్ ను భారీ మెజారిటీతో గెలిపించండి....

# కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు కార్యకర్తలే ఓటేసే పరిస్థితి లేదు

**మూడు పార్టీల అభ్యర్థులను బేరీజు వేసి ఓటేయండి**

**కరీంనగర్ నియోజకవర్గ ప్రజలకు బండి సంజయ్ పిలుపు**

కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 26:

కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు ఆయా పార్టీల కార్యకర్తలే ఓటేసే పరిస్థితి లేదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా తెలియదని, అలాంటి అభ్యర్థికి ఎవరు ఓటేస్తారని ప్రశ్నించారు. శుక్రవారం రోజున కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో వివిధ పార్టీలకు చెందిన ద్వితీయ శ్రేణీ నాయకులు బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఉదయం మానకొండూరు నియోజకవర్గం గన్నేరువరం మండలం జంగపల్లికి చెందిన మాజీ ఉప సర్పంచ్ గీకురు లత ఆధ్వర్యంలో పలువురు యువకులు బండి సమక్షంలో బీజేపీలో చేరారు. వీరందరికీ కాషాయ కండువా కప్పి బీజేపీలోకి సాదరంగా ఆహ్వానించారు. బీజేపీలో చేరిన వారిలో గీకురు అంజయ్య, బొజ్జ రవీందర్ , జిర్ర ఆంజనేయులు, బొజ్జ రవి, బొజ్జ రవి, బొజ్జ మహేందర్,



శ్రీనివాస్, వెంకటేశం, శ్రీనివాస్, చొక్కాల అమర్, చొక్కాల అనిల్, కోతి అనిల్, కోతి ఆంజనేయులు, రేవోజు లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

అనంతరం చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండలానికి చెందిన యూత్ అసోసియేషన్ నాయకులు అరుణ్, అశోక్, అంజి, అజయ్, దినేశ్, మహేశ్ సహా 20 మందికిపైగా యువకులు బీజేపీలో చేరారు. అట్లాగే కుమ్మరి సంఘానికి చెందిన రాజయ్య, రాజేశం, లింగయ్య,



హనుమంతు, లచ్చయ్య, ధర్మయ్యసహా 25 మంది నాయకులతోపాటు కురుమ సంఘానికి చెందిన ఈ.రాజు, పెద్ద రాజమల్లు, చిన రాజమల్లు, మనోజ్, లచ్చయ్య, రాజయ్యసహా 20 మంది నాయకులు ఈరోజు కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు.

అట్లాగే మధ్యాహ్నం మానుకొండురు వెళ్లిన బండి సంజయ్ సమక్షంలో మానకొండురు నియోజకవర్గంలోని అన్నారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులు నాగరాజు, శ్రీనివాస్, కనకం రమేశ్ తోపాటు మానకొండూరుకు చెందిన ఎస్.కుమార్, బి.రమేశ్, జనార్దన్, రోహిత్, సిద్దు సహా పలువురు బండి సంజయ్ సమక్షంల బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులను బేరీజు వేసి ఓటేయాలని కరీంనగర్ నియోజకవర్గ ప్రజలను కోరారు.

# సంపాదకీయం..

## ఎన్నికల వేళ రిజర్వేషన్ల రచ్చ!

బిజెపి 400 సీట్లు లక్ష్యంగా ఈ ఎన్నికల్లో పోరాడుతోంది. మళ్లీ తమదే అధికారమని చెబుతోంది. ఖచ్చితంగా 400 సీట్లతో మోడీ మూడోసారి అధికారం చేపడతారని అమిత్ షా మొదలు అంతా గట్టిగా చెబుతున్నారు. ఇంతగట్టిగా ఎలా చెబుతారని కాంగ్రెస్ ప్రశ్నిస్తోంది. ఇవిఎంల ట్యాంపరింగ్ జరక్కుంటే మోడీ అధికారంలోకి రావడం కల్ల అని కాంగ్రెస్ నేత ప్రియాంకా వాద్రా అన్నారు. ఇవిఎంల ట్యాంపరింగ్‌లపై వారికి నమ్మకం ఉంది కనుకనే 400 గురించి గట్టిగా మాట్లాడుతున్నారని ప్రియాంక పలు సందర్భాల్లో ఎదురుదాడికి దిగారు. ఈ క్రమంలో 400 సీట్లతో బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లు పోతాయని కాంగ్రెస్ ఆరోపణలకు దిగింది. ఇప్పుడీ అంశం బాగా చర్చ జరుగుతోంది. బిజెపి అధికారంలోకి వస్తే నిజంగానే రిజర్వేషన్లు పోతాయా అన్నది దేశవ్యాప్తంగా చర్చ సాగుతోంది. ఢిల్లీ నుంచి గల్లీ దాకా.. రిజర్వేషన్ల రద్దుపై విపరీతమైన చర్చకు




కాంగ్రెస్ కారణమయ్యింది. దీనికి విరుగుడుగా బిజెపి కూడా ఎదురుదాడికి దిగింది. రిజర్వేషన్లకు రిజర్వేషన్లతోనే సమాధానం చెప్పాలని చూస్తోంది. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో సైతంఈ అంశం.. ఇప్పుడు రాజకీయ రచ్చకు కారణమవుతోంది. బీసీలకు తగ్గించి.. మైనార్టీలకు రిజర్వేషన్లు పెంచేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందంటూ ఇటీవల ప్రధాని మోదీ, రాజ్‌నాథ్ సింగ్ మొదలు.. తాజాగా అమిత్ షా వరకు బీజేపీ అగ్రనేతలు చేసిన వ్యాఖ్యలు దుమారానికి కారణమవుతున్నాయి. ఈ విషయంలో కాంగ్రెస్ తెలుగు రాష్ట్రాలను ప్రయోగశాలగా చేసుకుందన్న బీజేపీనేతల వ్యాఖ్యలు మరింత అగ్గిరాజేసింది. వరుసగా బీజేపీ కీలకనేతలు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం.. ఏపీలో ఎన్డీఏ కూటమికి ఇబ్బందికరంగా మారినట్టు తెలుస్తోంది. తాజాగా, ఏపీ ఎన్నికల ప్రచారసభలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సైతం ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. ముస్లింల బుజ్జగింపు రాజకీయాలకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. దీంతో, తాము ఆల్‌టైమ్ సెక్యులర్ అని చెప్పుకొంటున్న వైసీపీ.. ఈ అంశంలో కూటమిని టార్గెట్‌చేస్తోంది.

ఈ అంశంలో.. మోదీ టార్గెట్‌గా విమర్శలు ఎక్కుపెడుతోన్న కాంగ్రెస్.. బీజేపీ వస్తే రిజర్వేషన్లు పోతాయని చెబుతోంది. మోదీది పదేండ్ల మోసం వందేళ్ల విధ్వంసం అంటూ.. బీజేపీ నయవంచన పేరిట హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ చార్జిషీట్ విడుదల చేసింది. రిజర్వేషన్లు రద్దు చేసేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని సీఎం రేవంత్ ఆరోపించారు. అదే బీజేపీ విధానమనీ..దానికోసమే 400 సీట్లు కావాలని అంటోందనీ ఆరోపించారు. రిజర్వేషన్లు ఉండాలా, రద్దు కావాలా అనే దానికి ఈ ఎన్నికలు రెఫరెండమని రేవంత్ రెడ్డి అన్నారు. పరిస్థితి చూస్తుంటే మైనార్టీ రిజర్వేషన్ల అంశం.. ఎన్నికల ఎజెండాగా మారుతున్నట్టు స్పష్టమవుతోంది. ఈ క్రమంలోనే టీపీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రిజర్వేషన్లు రద్దు చేయడమే బీజేపీ విధానం.. అందుకే 400 సీట్లు కావాలని అంటోంది.. 2/3 మెజారిటీతో రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర చేస్తోంది.. అంటూ ఆరోపించారు. బిజెపికి వేసే ప్రతీ ఓటు రిజర్వేషన్ల రద్దుకు వేసినట్టే.. బీజేపీకి ఓటు వేస్తే మీ హక్కును కాలరాసుకున్నట్టే.. అంటూ పేర్కొన్నారు. రిజర్వేషన్లు ఉండాలా,రద్దు కావాలా అనే దానికి..ఈ ఎన్నికలు రెఫరెండం..అంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా ఇప్పుడు ప్రచారం లో దూసుకుపోతున్నాయి. వందేళ్లలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేయాలనేదే ఆర్ఎస్ఎస్ లక్ష్యం. ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి 2025కు వంద సంవత్సరాలు అవుతుంది. అందుకే రిజర్వేషన్లు రద్దు చేసేందుకు మోదీ కుట్ర చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో టూ థర్డ్ మెజార్టీ వస్తే.. రాష్ట్రాలపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు రద్దు చేస్తారంటూ రేవంత్ రెడ్డి హెచ్చరిక చేశారు. అలా జరగకుండా ఉండాలంటే బీజేపీకి ఓటు వెయ్యొద్దంటూ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల వేళ ఈ రిజర్వేషన్ల అంశం చిచ్చు రేపేలా ఉంది.

ఉద్యోగాలు ఇస్తామని మోదీసర్కార్ మోసం చేసిందని.. జన్‌ధన్ ఖాతాల్లో నల్లధనం పడలేదని, కొందరు కార్పోరేట్లకు తలొగ్గి మోడీ నిర్ణయాలు తీసుకుంటున్నారంటూ రాహుల్ మొదలుకుని అంతా గట్టిగానే ఎదురుదాడి చేస్తున్నారు.ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చారు..హామీ ప్రకారం పదేళ్లలో 20కోట్ల ఉద్యోగాలివ్వాలి.. కానీ 7 లక్షల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారన్నారు. అంతేకాకుండా.. ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15లక్షలు వేస్తామన్నారు.. రూ.15 పైసలు కూడా వేయలేదన్నారు. భారతాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారంటూ విమర్శలకు పదను పెట్టారు. ఇంతకాలం ఏకపక్షంగా అంతా మోడీదే హవా అనుకుంటున్న తరుణంలో కాంగ్రెస్ ఎదురుదాడి బాగా పనిచేస్తోంది. డబుల్ ఇంజిన్ అంటూ బీజేపీ ఆర్ఎస్ఎస్ విధానాలను అమలు చేస్తోందని పేర్కొంటున్నారు. గత పదేళ్లుగా కేంద్రంలోని బీజేపీ ప్రజలను మోసం చేసిందన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వలేదని.. దేశ ఆస్తులు, సంపదను బడా వ్యాపారులకు అప్పగించాలని మోదీ ప్రభుత్వం చూస్తోందన్నారు. ఇదే సమయంలో సంకల్ప్ పత్ర' పేరిట ప్రధాని మోదీ విడుదల చేసిన బిజెపి 2024- ఎన్నికల మేనిఫెస్టో మరో మోసపు పత్రం అని విమర్శలకు పదును చెప్పింది. రెండు తడవలు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ, ముచ్చటగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ కొడతామంటున్న పార్టీ అబద్ధపు ప్రచారంతో, వాగాడంబరంతో ఎన్నికల ప్రణాళిక రచించి ప్రజలను నమ్మమనడం బిజెపికే చెల్లిందన్న విమర్శలు ఏపందుకున్నాయి. ఈ పదేళ్లలో చేయలేనిది వచ్చే ఐదేళ్లలో చేస్తామంటే ఎలా నమ్ముతామని కాంగ్రెస్ కూటమి గట్టిగానే వాదిస్తోంది. మొత్తంగా ఎన్నికల సమరంలో రిజర్వేషన్ల చిచ్చు ఎవరి కొంప ముంచుతుందన్నది ఫలితాల తరవాత తేలనుంది.

## ధర్మం గతితప్పితే ప్రమాదం!

ధర్మోరక్షతి రక్షితః అన్నారు. అంటే ధర్మాన్ని మనం రక్షిస్తేనే ..ధర్మం మనలను రక్షిస్తుంది. సమాజాంలో ధర్మం గతి తప్పితే అరచాకం ప్రబలుతుంది. అప్పుడు మనం కాల ప్రవాహంలో పడి కొట్టుకొని పోకుండా ధర్మం చేత కాపాడబడతాం. అందుకే ధర్మోరక్షతి రక్షితః అన్నారు.ప్రజల్లో ధర్మం పట్ల అనురక్తి కపెరగాలి. నిత్యం స్వార్థ చింతనే కాకుండా ధర్మ చింతన చేయడం అలవాటు చేసుకోవాలి. ఏది ధర్మమో అది ఆచరణకు పూనుకోవాలి. అందరూ ఆలోచించి అమలు చేసుకోవాల్సిన కార్యం. ఇది కలియుగం. యుగధర్మం ప్రకారం మూడు భాగాలు అధర్మం. ఒక భాగం ధర్మం. ధర్మాధర్మ విచక్షణ కలవారెవరైనా లౌకిక వ్యవహార సరళిని పరిశీలిస్తే యుగ ధర్మ ప్రభావం స్పష్టంగా కనపడుతుంది. ధర్మాన్ని మనం కాపాడితే ధర్మపక్షపాతియైన భగవంతుడు మనను కాపాడుతాడు. భగవంతుడు సత్పురుష పక్షపాతి కావున సత్సాంగత్యము చేసిన మనను కూడా రక్షిస్తాడు. దాని వలన మనకు కలిగే లాభం.. అనంతం, అపరిమితం. అంటే సత్సాంగత్యం మాత్రమే మనలను కష్టాల నుంచి కాపాడుతుంది. ఇలాంటి సందర్భంలో.. భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పిన 'ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే' అనే మాట స్ఫురిస్తుంది. 'ధర్మాన్ని నెలకొల్పడానికి ప్రతియుగంలో అవతరిస్తాను' అన్న భగవద్వాక్యం ప్రకారం.. ధర్మమే జయించగలదు.అందుకే మన పెద్దలు అందుకే మన పెద్దలు సత్సాంగత్యం అవసరమని చెప్పారు. సత్సాంగత్యం వల్ల మానవుడు పొందవలసిన సకల శుభాలూ పొందగలడు. వ్యక్తులు సంస్కరింప బడితే సమాజం బాగుపడుతుంది.

అప్పుడు దేశం సుఖశాంతులతో వర్థిల్లుతుంది.సత్పరుషులైన సప్తర్షులను కలవడం వలనే బోయవాడు వాల్మీకిగా మారి ప్రపంచప్రసిద్ధి గాంచిన రామాయణ మహాకావ్య రచన చేయగలిగాడు. నరేంద్రుడు రామకృష్ణ పరమహంస అనే గురువును పొందడం వల్లనే వివేకానందుడు ప్రపంచ ప్రఖ్యాతి గాంచాడు. సువాసనగల, అందమైన పూలతో సాంగత్యము చేసి హారంగా మారడం వల్లనే దారానికి భగవంతుని కంఠసీమలో స్థానం లభించింది. పూలలో దాగుండే కొన్ని చిన్న కీటకాలు ఆ పరమేశ్వరుని శిరోభాగమును చేరగలుగుతున్నాయి. కాబట్టి, మానవులు సత్సాంగత్యం ద్వారా సత్ఫలితాలు పొందగలరని గుర్తుంచుకోవాలి. మంచి పనులు చేయడంతో పాటు, మంచి వ్యక్తులతో సావాసం చేస్తేనే మన మంచికి సార్థకత ఉంటుంది.

## మేనిఫెస్టోలకు విలువేది..

# చెప్పిందొకటి..చేసేదొకటి

ఎన్నికల ముందు హామీల పత్రం విడుదల చేయడం..అంటే మేనిఫెస్టో ద్వారా ఆకర్శించడం..తరవాత దానిని పట్టించుకోక పోవడం చూస్తున్నాం. నిజంగానే మేనిఫెస్టో అమలు చేస్తే ప్రజల కష్టాలు తీరాలి. అలా కేంద్ర, రాష్ట్రాల్లో ఎక్కడా ఇలా జరగడం లేదు. ఏ పార్టీ కూడా తాము ప్రకటించిన హామీలను అమలు చేయడం లేదు. కొత్తగా అధికారంలోకి రావడం కోసం హామీలివ్వడం తరవాత మరచిపోవడం సర్వసాధారణంగా మారింది. ఇకపోతే దశాబ్దకాలం పాలించిన బిజెపి కూడా కొత్తగా హామీలివ్వడం గమనార్హం. ఎందుకంటే పాత హామీలనే పట్టించుకోలేదు. మేనిఫెస్టో విడుదల చేసే ముందు గత హామీల అమలుపై సమీక్ష ఉండటం అవసరం. ఏం చెప్పాం ఏం చేశాం అని ప్రజలకు స్పష్టం చేయాలి. చేయలేనివి ఎందుకు చేయలేకపోయామో ఎదురైన అటంకాలేమిటో వివరించడం పార్టీల బాధ్యత. కానీ బిజెపి ఆ కనీస ధర్మాన్ని కూడా పాటించలేదు. చెప్పటమే తప్ప చేసిందేమిటో వెల్లడించడానికి సిద్ధపడ లేదని బిజెపి ఇటీవల విడుదల చేసిన తాజా మేనిఫెస్టోను చూస్తే తెలుస్తుంది. మోడీ ప్రభుత్వ పచ్చి మోసాన్ని తెలపడానికి రైతులకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) హామీ ఒక్కటి సరిపోతుంది. తాము అధికారంలోకొస్తే స్వామినాథన్ సిఫారసుల మేరకు రైతులు పంట పండించడానికి చేసే మొత్తం వ్యయానికి యాభై శాతం కలిపి ధర నిర్ణయిస్తామన్నారు. పదేళ్లల్లో ఆ హామీ అమలుకు నోచుకోలేదు. అమలు చేయలేమంటూ సుప్రీం కోర్టుకు లిఖితపూర్వక అఫిడవిట్ ఇచ్చింది బిజెపి సర్కార్. రైతుల ఆదాయాలు పేదలు, రైతులు, యువత, మహిళలు.. అనే నాలుగు స్తంభాలపై తయారైందన్నారు మోడీ. దేశంలో చిన్న, సన్నకారు, కౌలు రైతులు అత్యధికంగా ఉండగా, వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తుల గుప్పెట్లోకి నెట్టడానికి మోడీ సర్కారు తెచ్చిన మూడు నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ సరిహద్దుల్లో ఏడాదిపాటు జరిగిన రైతు ఉద్యమాన్ని అణచివేసిన తీరు దేశం కళ్లారా చూసింది. చేసేది లేక మోడీ సర్కారు చట్టాలనూ ఉపసం హరించుకుంది. ఆ సందర్భంగా జరిగిన చర్చల్లోనే ఎంఎస్‌పికి చట్ట బద్ధత అంశాన్ని సర్కారు అంగీకరించి కూడా ఎగనామం పెట్టింది. ఈ పదేళ్లల్లో రైతుల ఆత్మహత్యలు పెరిగాయి. సాగు రంగం సంక్షోభంలోకి నెట్టబడ్డాక, వ్యవసాయ దేశమైన భారత్‌లో పేదరికం ఎలా తగ్గుతుందన్నది చ ఎప్పడం లేదు. ఉపాధి హామీకి నిధులు తగ్గించి, సాగులో భారీ యంత్రాలు, డ్రోన్ల వంటి వాటిని ప్రవేశపెట్టాక, కార్పొరేట్, కంపెనీ సేద్యాన్ని విస్తరింపజేశాక మోడీ పలికే రైతు అనే స్తంభానికి అర్థమే లేదు. పదేళ్లనాడు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలన్న బిజెపి హామీ నెరవేరలేదు. ఆ అంశం ప్రస్తావన సైతం తాజా మేనిఫెస్టోలో కనిపించలేదు. స్టార్టప్‌లు, ఈజ్‌ఆఫ్ డూయింబ్ బిజినెస్, మేక్







ఇన్ ఇండియా, గ్లోబల్ మ్యానిఫ్యాక్చర్ హబ్, డిజిటల్ ఇండియా, ఇత్యాది డైలాగులు మాత్రం వల్లె వేశారు. మోడీ జమానాలో పేదల బతుకుల సంగతి చెప్పనవసరం లేదు. అధిక ధరలు వారి ఉసురు తీస్తున్నాయి.

నారీశక్తి గుర్తించి ఎంత తక్కువ చెబితే అంత మంచిది. ముద్ర, డ్వాక్రా రుణాల వంటివి నామ్‌కేవాస్తే. మహిళలను లక్షాధికార్లు చేస్తామనడం దగా. పదేళ్లల్లో ప్రజల మధ్య ఆర్థిక అసమానతలు పెరిగాయి. అంబానీ, అదానీ వంటి వారు బాగా లాభం పొందారు. ప్రపంచ కుబేరుల జాబితాలోకి ఇటువంటి వారు ఏటికేడు పెరుతున్నారు. ప్రజలేమో చితికిపోతున్నారు. ప్రైవేట్ చేతుల్లో బుల్లెట్ రైళ్లు, ఎక్స్‌ప్రెస్‌వేలు, ఇతర మౌలిక ప్రాజెక్టులు నయాఉదారవాద విధానాల్లో భాగం. వాటినే బిజెపి తన మేనిఫెస్టోలో పుణికిపుచ్చుకుంది. ఉచిత రేషన్, ఉయుష్మాన్ భారత్, మూడు కోట్ల ఇళ్లు, పెట్రోల్ ఛార్జీల తగ్గింపు వంటివి పైపూతలుగానే చూడాలి.. బిజెపి వల్లిస్తున్న 'వికసిత్ భారత్' నినాదం, నాడు వాజ్‌పేయి హయాంలో ఎత్తుకున్న 'ఇండియా వెలిగిపోతోంది'కి ఏమాత్రం తీసిపోదు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు చెప్పిందేమిటి..చేసిందేమిటి అన్న వివేచన చేసి ఉండాల్సిందే. కానీ అలా జరగలేదు.

## ఎపిలో ఉచిత పథకాల జోరు: అభివృద్ధిగా చిత్రీకరణ

ఆచరణ సాధ్యం కాని హామీలు ఇవ్వడంపై దేశ వ్యాప్తంగా అన్ని స్థాయిలలో చర్చ జరగాల్సి ఉంది. జగన్ తన చేతికి ఎముక లేదన్నట్లుగా చేస్తున్న పందేరాల వల్ల ఖజానా వట్టిపోయింది. ఎన్నికలకు ముందే ఆదాయ మార్గాలపై దృష్టి పెట్టమని అధికారులను సిఎం జగన్ పదేపదే పురమాయించడం చూస్తే ఎంతగా అప్పుల్లో కూరుకుపోయిందో అర్థం చేసుకోవచ్చు. హామీలు ఇచ్చిన నేతలు అధికారంలోకి వచ్చాక డబ్బులను పందేరం చేస్తూ అభివృద్ధిని కుంటుపడేస్తు న్నారు. దాదాపుగా అన్ని రాష్ట్రాల్లో ఉచిత డబ్బు పంపిణీ అన్నది ఓ నినాదంగా మారింది. ఎపిలో జగన్ చేస్తున్న డబ్బుల పందేరం బహుశా దేశంలో ఎక్కడా ఉండదేమో. అధికారం కోసం రాజకీయ పక్షాలు బాధ్యతారహితంగా హామీలు గుప్పిస్తున్నాయి. రాష్ట్రాల్లో ఉచిత హామీలుకాని, ఆచరణ సాధ్యం కాని వాగ్దానాలు అనేకం చేస్తున్నా వాటిని పట్టించుకోవడం లేదు. ఈ ఎన్నికల్లో ఇదే ప్రచారంగా జగన్ దూకుడు పెంచారు.

మీ అందరి ఖాతాల్లో 58 నెలలుగా బటన్ నొక్కుతున్నానని చెబుతున్నారు. ప్రస్తుత రాజకీయాలతో పాటు, ఇతర వ్యవస్థలలో వేళ్లూనుకుంటున్న కులం, మతం, ప్రాంతీయ తత్వాలు దేశానికి చాలా ప్రమాదకరమని గుర్తించడం లేదు. కులం, డబ్బు, మతం, నేర స్వభావాలకు పెద్దపీట వేస్తున్నారు. ఆచరణ సాధ్యం కాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసే కన్నా అసాధ్యం అని నేతలు లేదా పాలకులు చెప్పలేక పోతున్నారు. నాయకులంతా నిర్దిష్టంగా చెప్పగలిగి ఉండాలి. అలాగే ఏ స్కీములు వృధా అయినవో వివరించాలి. అలాకాకుండా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న నేపథ్యంలో వాటిని గొప్పగా ప్రకటించుకోవడం సరికాదు. దీంతో ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్లే అవకాశం ఉంటుంది. రైతు రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించడం ఏటా జరుగుతోంది. దీనిపై గతంలోనే



ఆర్‌బిఐ ఓ మారు హెచ్చరించింది. వందల కొద్ది హామీలు ఇచ్చినప్పుడు వాటిని అమలు చేయగలమా లేదా అని అధికారంలోకి వచ్చివారు ఆలోచించడం లేదు. పార్టీతో తమకు ఏమి సంబంధం అని తప్పించుకోవచ్చు. కాని ఎన్నికల్లో ప్రచారం చేసిన విషయాన్ని ప్రజలు మర్చిపోరన్నది గుర్తించాలి. ఎపికి ప్రత్యేక హోదాపై ఇచ్చిన హామీ ఆచరణ సాధ్యం కాలేదు. దానిని కప్పిపుచ్చుకునేందుకు బిజెపి నానా తంటాలు పడింది. అది సాధ్యమైనదే అయితే కేంద్రం ఎందుకు ఇవ్వడం లేదన్నది ఆలోచన చేయాలి. తెలంగాణలో దళితులకు పదిలక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తామని బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించి చేతులెత్తేసింది. దీనిపై కెసిఆర్ ఆలోచన చేయలేదు. ఓటమి చెందినా ఇవే పథకాలను అమలు చేయడం లేదని నిలదీస్తున్నారు. అలాగని వారిని పక్కన పెట్టాలని కాదు..వారికి ఉద్యోగ, ఉపాధి కోసం ఆలోచన చేయాలి. కులం,మతం, చూడవద్దు, ప్రాంతం, పార్టీ అని చూడకుండా కార్యక్రమాలను మాత్రం ముందుకు తీసుకుని వెళ్లాలి. ఆయా సంక్షేమ పథకాలను గుదిబండగా కాకుండా అబివృద్ధికి ఆనవాళ్లుగా చేయాలి. ఒకప్పుడు ఎన్.టి.ఆర్. రెండు రూపాయలకే కిలో బియ్యం ఇస్తానంటే అప్పటి ఇతర రాజకీయ పక్షాలు ఆయనను తీవ్రంగా విమర్శించాయి. అవే పార్టీలు దానిని కిలో రూపాయికే బియ్యంగా మార్చాయి. ఇది ప్రజలపై ఎంతటి భారాన్నిమోపుతుందో పాలకులు గమనించడం లేదు. ఇలాంటి పథకాలనుఏ పక్క పెట్టాలి. డబ్బుల పందురాన్ని పక్కన పెట్టి అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేయాలి. వనరులును ఉపయోగించి సంపద సృష్టించాలి. అప్పుడే దేశం బాగుపడగలదని సిపిఐ నేత రామకృష్ణ అన్నారు. ఉచిత పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీయవద్దన్నారు.

## సమగ్ర పంటలబీమా ఎక్కడ!

ఎన్నికల వేళ రైతులపై అందరూ జాలి చూపిస్తున్నవారే. వారికి రుణమాఫీ చేస్తామని కొందరు, గతంలో మేం చేసిన కార్యక్రమాలు అమలు కావడం లేదని మరికొందరు, మద్దతు ధరలు చెల్లిస్తామని ఇంకొందరు ఇలా సానుభూతి వ్యక్తం చేస్తున్నారు. ఆదుకుంటామని హామీలు గుప్పిస్తున్నారు. 75 ఏళ్ల ఎన్నికల భారతంలో ప్రతి ఎన్నికల్లోనూ ఇది సర్వసాధారణంగా మారింది. విపత్తు సాయం కింద కొంత నిధిని కేంద్ర,రాష్ట్రాలు కలపి పటిష్ట యంత్రాంగాన్ని, నిధిని ఏర్పాటు చేస్తే బాగుండేది. ఎక్కడ ఎప్పుడు ఎలాంటి విపత్తు కలిగినా ఆదుకునేలా ప్రత్యేక యంత్రాంగం ఉండాలి. ప్రత్యేక నిధులు ఉండాలి. ఈ నిధులను తక్షణం రైతులకు అందించేలా చూడాలి. అలాగే సమగ్ర పంటల బీమా అన్నది దేశానికంతటికీ ఒకేలా ఉండేలా చొరవ తీసుకోవాలి. బీమా కంపెనీలు తక్షణం నష్టం అంచనావేసి పంట నష్టాన్ని అందించాల చూడాలి. రైతుల సంక్షేమం గురించి ఉపన్యాసాలు ఇస్తున్న పాలకులు ఇప్పుడు ఈ సమస్యలపై దృష్టి సారించాలి. కార్యాచరణ సిద్ధం చేయాలి. దేశంలో ఉన్న ఇన్సూరెన్స్ కంపెనీలతో చర్చించి సమగ్ర పంటలబీమా పథకం రచించాలి. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వాలతో ప్రమేయం లేకుండా సాయం అందేలా చ ఊడాలి. అప్పుడే రైతులకు భరోసా దక్కగలదు. ఇటీవల పంట చేతికొచ్చే సమయంలో కురిసిన అకాల వర్షంతో అన్నదాతల నెత్తిన పిడుగుపడింది. పెట్టిన పెట్టుబ డులు వర్షార్పణం అయ్యాయి. పంటలు వస్తే అప్పులు తీర్చి..మళ్లీ కొత్త పంటలు వేద్దామన్న ఆలోచనతో సాగుతున్న తరుణంలో గాలివాన దొంగదెబ్బతీసింది. కొన్నిచోట్ల అకాల వర్షాలు రైతులను కోలుకోకుండా చేశాయి. మరికొన్ని చోట్ల కరువు వెక్కిరించింది. ఉభయ తెలుగు



రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. చేతికొచ్చిన పంటలు నాశనం అయ్యాయని ఆందోళన లకు గురవుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట.. చేతికొచ్చే సమయంలో నేలపాలవుతుండంపై అన్నదాతలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ సమయంలోనే ప్రభుత్వం పెద్ద మనసు చేసుకోవాలి. ఉదారంగా సాయం ప్రకటించాలి. నష్టాల అంచనాలతో కాలక్షేపం చేయకుండా... కాలయాపన జరక్కుండా అధికార యంత్రాంగాన్ని రంగంలోకి దింపాలి. జిల్లాల వారీగా పంటనష్టాలను తక్షణం లెక్కలు వేయాలి. గ్రామాల వారీగా పంట నష్టాలను గుర్తించాలి. రైతులకు భరోసా ఇవ్వాలి. అధైర్య పడకుండా చూడాలి. సమీక్షలతో కాకుండా చేయూతతో వారిని అక్కున చేర్చుకోవాలి. కానీ ఎన్నికల కాలం కావడంతో వారి దిక్కు చూసిన వారు తక్కువే. ఏ రైతును కదిలించినా కన్నీళ్ళే వస్తున్నాయి.. కళ్ల ముందే ధాన్యం మాయమైతే ఏమీ చేయలేని నిస్సహాయుడిగా నిలిచిపోయాడు. నోటికాడికి వచ్చిన పంట... చేతికి రాకపోవడంతో లబోదిబోమంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో మొక్కజొన్న, వరి, మామిడి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వివిధ జిల్లాల్లో కురిసిన అకాల వర్షం అన్నదాతను ఆగం జేసింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకుందామనే ఆశతో ఎదురు చూసిన అన్నదాతను కోలుకోలేని దెబ్బతీశాయి. కేంద్రం కూడా ఉదారంగా సాయం అందించాలి. అవసరమైతే నష్టపోయిన రైతుల జాబితా తెప్పించుకుని నేరుగా వారికి పంటనష్ట పరిహారం చెల్లించాలి. ఇందుకోసం ఎంత ఖర్చయినా వెనకడకుండా..అవసరమైతే రైతులకు ఉన్న బ్యాంక్ రుణాలను కూడా మాఫీ చేయాలి. దీనిపై రాష్ట్రాలు, కేంద్రం కలసి తక్షణం ఆదుకునే ప్రయత్నాలు చేయాలి.

## విభజన హామీలపై కేంద్రం మోసం

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఐదేళ్లు కాదు... పదేళ్లు ఇవ్వాలన్న బిజెపి మోసం చేసిందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గఫూర్ గుర్తు చేశారు. ఎన్నికల్లో బిజెపి ఇచ్చిన హామీలపై నిలదీయాలన్నారు. ఈ హామీని నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. బిజెపి కుళ్లు రాజకీయాలను నిలదీయాలన్నారు. దేశంలోనే రాయలసీమ వెనుకబడిన ప్రాంతమని, ఇటువంటి ప్రాంతానికి బుందేల్‌ఖండ్, కెబికె తరహా ప్యాకేజీలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఉమ్మడి పోరాటాల ద్వారా విభజన చట్టంలోని హక్కులను సాధించుకోవచ్చని పేర్కొన్నారు. విభజన హామీలు, కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు, ప్రత్యేక హోదా సాధన కోసం కేంద్రాన్ని నిలదీయలేకపోతున్నారని మండిపడ్డారు. ఆంధ్రాకు జరిగిన అన్యాయం దేశంలో ఎక్కడా జరగలేదన్నారు. అడగాల్సిన వారు అడగరని, ఇవ్వాల్సిన వారు ఇవ్వడం లేదని విమర్శించారు. పార్లమెంట్‌లో ఇచ్చిన హామీ అమలుకు నోచుకోలేదన్నారు. ప్రత్యేక హోదా సాధనకు ఆషామాషీగా ధర్నాలు, ర్యాలీలు చేస్తే సరిపోదని పేర్కొన్నారు. సుదీర్ఘ పోరాటానికి సమయాత్తం కావాలని అన్నారు. వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అఖిలపక్ష ప్రతినిధి బృందాన్ని ఏర్పాటు చేసి ప్రధానమంత్రి వద్దకు, కేంద్ర హోం శాఖ మంత్రి వద్దకు తీసుకెళ్లాలని డిమాండ్ చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా ఈ విషయంలో చిత్తశుద్ధిని ప్రదర్శించలేదన్నారు. తనకు 25 మంది ఎంపిలను ఇస్తే కేంద్రంపై ఒత్తిడి తెచ్చి హక్కులన్నింటినీ సాధిస్తామని గత ఎన్నికల ముందు జగన్ చెప్పారని గుర్తుచేశారు. ఇప్పుడు ఇదే విషయంలో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఎన్నికల్లో ఇదే ప్రచారం కావాలన్నారు.



## ఆర్ వి బాక్స్ క్రికెట్ జోన్ ప్రారంభోత్సవం

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న తుంగతుర్తి రవి,కాంగ్రెస్ నాయకులు

**మేడిపల్లి వెలుతురు:**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మూడో డివిజన్ పరిధిలోని సాయి ప్రియ కాలనీలో ఆర్ వి బాక్స్ క్రికెట్ స్టేడియం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి కుమార్తె,ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొని నిర్వహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య నేతలు మాట్లాడుతూ కాంక్రీట్ జంగల్గా మారిన నేటి పట్టణాలలో యువకులకు క్రీడా స్థలాలు కరువయ్యాయని, ఇలాంటి బాక్స్ క్రికెట్ స్టేడియాలు యువతకు ఆనందంతో,పాటు ఆరోగ్యాన్ని ఇస్తాయని, ఔత్సాహిక క్రికెటర్లకు బాక్స్ క్రికెట్ స్టేడియాలు ఎంతో దోహదపడతాయని తుంగతుర్తి రవి తెలుపుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీ గడపగడప ప్రచారం

**మేడిపల్లి, వెలుతురు:**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 9వ డివిజన్, 10వ డివిజన్, 1వ డివిజన్ ఏవీ ఇన్ఫోప్రైడ్ లో గడప గడప ప్రచారాన్ని నిర్వహించారు పార్టీ శ్రేణులు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సునీత మహేందర్ రెడ్డి కుమార్తె



మనీషా రెడ్డి హాజరయ్యారు.. పార్టీ శ్రేణులతో కలిసి ఆమె కూడా ప్రచారంలో పాల్గొన్నారు.. ప్రచారంలో భాగంగా అమలు చేసే పథకాల గురించి ప్రజలకు వివరించారు..

ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, డిప్యూటీ మేయర్ శివ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, దర్గా దయాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బచ్చ రాజు, జంగాచారీ, సత్యనారాయణ, కవిడె కుమార్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెండ్లి సోమమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన బిఆర్‌యస్ నాయకులు

**చిన్నగూడూర్, వెలుతురు న్యూస్:**
చిన్నగూడూరు మండలంలోని మన్నెగూడెం గ్రామంలో పెండ్లి కమలాకర్ రెడ్డి మాతృమూర్తి పెల్లి సోమమ్మ అనారోగ్య కారణాలతో మృతి చెందడం జరిగింది సోమమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మన్నెగూడెం గ్రామ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు మెట్టు మహేందర్ బొమ్మకంటి వెంకట్ గౌడ్ బొడ్డుపల్లి శ్రీనివాస్ పెండ్లి సందీప్ బొమ్మకంటి కిరణ్ నక్క వెంకన్న బొమ్మకంటి నాగమల్లేష్ రమేష్ నాయక్ తదితరులు



## నేటి బిజెపి మీటింగ్ విజయవంతం చేయండి

### - బిజెపి మండలాధ్యక్షుడు పాతూరు దయాకర్ గౌడ్



**కొల్చారం, 26 ఏప్రిల్ 2024 (వెలుతురు న్యూస్):** రానున్న పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా శనివారం కొల్చారం మండలంలో నిర్వహించే బిజెపి మీటింగ్ విజయవంతం చేయాలని బిజెపి కొల్చారం మండల అధ్యక్షుడు పాతూరు దయాకర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ మెదక్ బిజెపి ఎంపీ అభ్యర్థి మాధవనేని రఘు నందన్ రావు శనివారం కొల్చారం మండలంలోని దుంపలకుంట, రంగంపేట, చిన్నదానాపూర్, పోతన శెట్టిపల్లి, కిష్టాపూర్, రాంపూర్, అప్పజిపల్లి, కొల్చారం గ్రామాలలో పర్యటించనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల భూత్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చా నాయకులు, మండల నాయకులు, జిల్లా నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## తండా తండా బీజేపీ జెండా

### ప్రతి ఇంటికి మోడీ సంక్షేమం

### మంచాల మండలంలోని వివిధ గ్రామంలలో ప్రచారం చేసిన డాక్టర్ బూర నర్సయ్య గౌడ్

**మంచాల మండలం వెలుతురు 26:** భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మంచాల మండల పరిధిలోని లోయపల్లి, అంబోతు తాండ, సత్యం తాండ, కొర్రవాణి తండా, బోడకొండా తాండ, ఎల్లమ్మ తాండ, రంగాపూర్, చేదెడ్, దాతపెల్లి, గ్రామాల్లో ప్రచారంలో పాల్గొని ఓటు అభ్యర్థిస్తున్న భువనగిరి పార్లమెంటు బిజెపి ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గారు







## దేశ రక్షణ, శాంతి భద్రతలు, ఆత్మగౌరవం, ఆర్థికాభివృద్ధిని కాపాడగలిగే శక్తి కేవలం మోదీకే ఉంది: ఈటల రాజేందర్

**కూకట్‌పల్లి, వెలుతురు:**
దేశ రక్షణ, శాంతి భద్రతలు, ఆత్మగౌరవం, ఆర్థికాభివృద్ధిని కాపాడగలిగే శక్తి కేవలం ప్రధాని మోదీకే ఉందని మల్కాజిగిరి బిజెపి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. శుక్రవారం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఆయన కూకట్‌పల్లి నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించారు. కూకట్‌పల్లి కోర్ట్ కాంప్లెక్స్‌లో ఈటల రాజేందర్ అడ్వకేట్లను కలిసి వారి మద్దతును కోరారు. ఈ సందర్భంగా ఈటెల మాట్లాడుతూ సమాజంలో మంచి, చెడులు తెలిసిన లాయర్ల మద్దతు తనకు కావాలని కోరారు. భారత మాత ముద్దు బిడ్డ నరేంద్రమోదీని గెలిపించాలని తాము నిర్ణయం తీసుకున్నామని తప్పకుండా ఈసారి భారతీయ జనతా పార్టీకే తమ ఓటు అని లాయర్లు ఈటెలకు హామీ ఇచ్చారు. అనంతరం బాలానగర్ డివిజన్లోని ఇంద్రానగర్, శ్రీశ్రీ నగర్ కాలనీలలో ఇంటింటికి వెళ్లి బీజేపీ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా తాను ఈ పార్లమెంటు నియోజక వర్గానికి సుపరిచితుడని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మద్యాన్ని నమ్ముకున్నట్లే, కాంగ్రెస్ పార్టీ కూడా మద్యాన్ని, డబ్బుని నమ్ముకునే ఎన్నికలలో ముందుకు వెళ్తున్నారని అన్నారు. అమలు చేయలేని అబద్ధపు హామీలను రేవంత్ రెడ్డి ఎన్నో ఇస్తూ ప్రజలను మోసం చేయబోతున్నారని ప్రజలు తెలుసుకున్నారు. అందుకే ప్రజలు అబ్‌కీ బార్ చార్‌సౌ పార్, ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్ అంటూ నినాదాలు చేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం అల్లాపూర్ డివిజన్లోని రాజీవ్ గాంధీ నగర్ సి బ్లాక్ లో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ నల్లపోచమ్మ ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జ్ మాధవరం కాంతారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డెపల్లి రాజేశ్వర్ రావు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కె.పి.హెచ్.బిలో కాంగ్రెస్‌కు నీరాజనం...

### పట్నం సునీత మహేందర్ రెడ్డికి మహిళల్లో విశేష స్పందన..

### ప్రచారంలో టీ కాస్తు, దోష వేస్తూ, ప్రజలతో మమేకమై మల్కాజ్ గిరి ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి..

**కూకట్‌పల్లి, వెలుతురు:**
పార్లమెంటు ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ శుక్రవారం మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి నిర్వహించిన ప్రచారానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని నిర్వహించారు. ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరుందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఎల్ఐజి, ఎంఐజి ఫ్లాట్స్ ప్రాంతంలో తిరిగి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తలలు గెలిపించాలని అభ్యర్థించారు. మహిళా అభ్యర్థి కావడంతో మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పట్నం సునీత మహేందర్ రెడ్డి కి స్వాగతం పలికారు. ప్రజలతో మమేకం కావాలన్న ఉద్దేశంతో టీ సెంటర్ వద్ద టీ కాసి తాగడం విశేషం. గతంలో మరప్పుడు లేని విధంగా కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డికి ప్రజల నుండి ఆశించినంత స్పందన రావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే ఐదు గ్యారంటీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో పరిష్కరించారని ఎన్నికల తర్వాత మిగిలిన హామీలను కూడా అమలు చేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, జస్వంత్ రావు,( దేశాలు) 114 డివిజన్ అధ్యక్షులు




ప్రవీణ్ కుమార్ బి. బ్లాక్ అధ్యక్షురాలు రేష్మ ,పొన్నం రజిత, మేకల మైకల్, సంజీవ్ రావు, అరవింద్ రెడ్డి, ఫణీంద్ర ,రాజేష్ గౌడ్, శ్నలినీకాంత్, భీమ్రావు, మారుతి, వాణి ,సుజాత, నిర్మల వెంకటేశ్వరరావు, నాయకురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల గడ్డపై మూడోసారి హ్యాట్రిక్‌గా బిఆర్ఎస్ జెండా ఎగరవేస్తాం..

### శేరిలింగంపల్లి గడ్డ బీఆర్ఎస్ పార్టీ అడ్డా...

### పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం.... భారీ మెజారిటీతో గెలిపించుకుందాం...

### శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ...

**శేర్లింగంపల్లి వెలుతురు:** పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం కార్యకర్తలు శాయశక్తుల కృషి చేయాలని శేర్లింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో అరికెపూడి గాంధీ కలిసి ఇంటిటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్దాం అని, అందరిని సమన్వయం చేసుకుంటూ ప్రజలలోకి వెళ్లాలని, ప్రతి గడప గడప కి వెళ్లి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అడుగుదాం అని ఎమ్మెల్యే తెలియచేసారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీ సామాజిక వర్గానికి పెద్ద పీట వేశారని , బీసీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నిలబెట్టడం జరిగినదని తెలిపారు. అందరూ కలిసి కట్టుగా పనిచేసి సమిష్టి కృషితో పని చేసి అఖండ మెజారిటీతో కాసాని ని గెలిపిద్దాం అని ఎమ్మెల్యే గాంధీ



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కార్యకర్తల సమన్వయమే పార్టీకి శ్రీరామ రక్ష : బండి రమేష్

**కూకట్‌పల్లి, వెలుతురు:**
కార్యకర్తల సమన్వయమే పార్టీకి శ్రీరామరక్ష అని కార్యకర్తల ద్వారానే పార్టీకి మరింత బలం చేకూరుతుందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. శుక్రవారం మూసాపేట డివిజన్ లోని పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రమేష్ మాట్లాడుతూ పార్టీ ఓటుతో పాటు న్యూట్రల్ ఓటర్స్ ను కూడా ఆకర్షించేలా నాయకులనుంచి బూత్ ఏజెంట్ వరకు గట్టిగా కృషి చేయాలని సూచించారు. కార్యకర్తలు ఇంటి దగ్గర ఉన్న ఓటరును బూత్ దగ్గరకు తీసుకొచ్చి ఓటు వేయించుకునే బాధ్యత కార్యకర్తలదే అన్నారు. కార్యకర్తలు సూచించిన సూచన సలహాలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని బండి రమేష్ పేర్కొన్నారు.

ఈ సమావేశంలో నాయకులు పెంటయ్య, తూము శ్రీనివాస్, తూము ఎల్లారావు, తూము వేణు, తూము సంతోష్, కొప్పిశెట్టి రాఘవేంద్ర, మనోజ్ ,నారాయణ, వెంకటేష్ ,చున్ను పాషా, తదితరులు పాల్గొన్నారు.





## బంగారు మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి



**మేడిపల్లి వెలుతురు:**
అనంతరం 28 డివిజన్ సుభాష్ నగర్ కాలనీలోని ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి , డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవి గౌడ్,28 డివిజన్ కార్పొరేటర్ చీరాల నరసింహ డివిజన్ కార్పొరేటర్ లతా రామచంద్ర రెడ్డి,మందా సంజీవరెడ్డి అధ్యక్షులు,లక్ష్మీ నగర్ కాలనీ ప్రెసిడెంట్ అమర్ లింగారెడ్డి,విశాల కృష్ణ బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ సెక్రెటరీ,వేణుగోపాల్ రెడ్డి, నారాయణరావు,లింగరాజు, చెన్నారెడ్డి,సత్యం రెడ్డి చక్రపాణి గౌడ్, కృపాసాగర్,బొమ్మ విశ్వనాధ్, ప్రభాకర్ రెడ్డి,మరియు వివిధ కాలనీల అధ్యక్షులు, కార్యదర్శులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## జహీరాబాద్ లోక్ సభ అభ్యర్థుల నామినేషన్లలో 14 మంది అభ్యర్థులు, 18 నామినేషన్లు తిరస్కరణ

### రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ క్రాంతి వల్లూరు

**జహీరాబాద్, 26 ఏప్రిల్, వెలుతురు :**
జహీరాబాద్ లోక్ సభ అభ్యర్థుల నామినేషన్ల లలో 14 మంది అభ్యర్థులు , 18 నామినేషన్ లు తిరస్కరించినట్లు రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. ఈ నెల 18 నుండి 25 వరకు స్వీకరించిన నామినేషన్ల ప్రక్రియలో భాగంగా 40 మంది అభ్యర్థులు 68 సెట్లు వివిధ పార్టీల అభ్యర్థులు , స్వతంత్ర అభ్యర్థుల నుండి నామినేషన్ల స్వీకరించడం జరిగిందని ఆమె




తెలిపారు. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం శుక్రవారం జహీరాబాద్ పార్లమెంట్ సాధారణ ఎన్నికల పరిశీలకుల గోపాల్ జి తివారి. ఐఏఎస్ సమక్షంలో నిర్వహించిన అభ్యర్థుల నామినేషన్ల పరిశీలనలో 14 మంది అభ్యర్థులు , 18 నామినేషన్ లు తిరస్కరించినట్లు రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ట్రేనింగ్ కలెక్టర్, మనోజ్, అభ్యర్థులు పాల్గొన్నారు.


## బోరుపంపుకు మరమ్మత్తులు

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 26:**
కొన్ని రోజుల క్రితం డివిజన్లోని పళ్ళు ప్రాంతాల్లో బోర్వెల్లు పనిచేయడం లేదని ఇచ్చిన సూచన మేరకు శుక్రవారం రోజున జలమండలి అధికారులు మహేందర్ రెడ్డి దత్త నగర్ జనార్దన్ బాడ నారాయణగూడ పిట్టల వాడి లో ఉన్న బోర్ పంపును సరి చేయడం జరిగింది. ఇంకా కొన్ని చోట్ల పెండింగ్లో ఉన్న పనులను కూడా తొందరగా పూర్తి చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ ఈ సందర్భంగా వాళ్లకి చెప్పడం జరిగింది.



## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

**వెలుతురు ఆలేరు నియోజకవర్గం ఏప్రిల్ 26:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం పలు మండలాల కు చెందిన బిఅరెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. శుక్రవారం రోజు యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారికి సమక్షంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. మోటకొండూరు మండలం మాటూరు గ్రామానికి చెందిన వైస్ ఎంపీపీ



ఏల్లందుల మల్లేష్ బీఅరెస్ పార్టీ కి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామానికి చెందిన బిఅరెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుండ్లపల్లి సత్యనారాయణ, తుర్కపల్లి మండలం రుస్తాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఒంకరి ప్రసాద్, బిఅరెస్ జనరల్ సెక్రటరీ వెంకటేష్,యూత్ ప్రసిడెంట్ జంగిర్,తదితరులు కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.


## కాంగ్రెస్ నుంచి కడియంకు డబ్బులు

### మందకృష్ణ మాదిగ ఆరోపణలు

**హైదరాబాద్,ఏప్రిల్26(వెలుతురు):** బీఆర్ఎస్ నుంచి స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యేగా గెలుపొంది పార్టీ మారిన కడియం శ్రీహరిపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ నుంచి కడియంకు భారీగా డబ్బులు అందాయని ఆరోపించారు. అవినీతితో వందల కోట్లు సంపాదించారని విమర్శించారు. ఆ సొమ్ముతో తన కూతురు కడియం కావ్యను లోక్‌సభ ఎన్నికల్లో గెలిపించుకోవడానికి ఓటుకు రూ.5 వేల నుంచి రూ.10 వేలు ఇవ్వబోతున్నాడని చెప్పారు. కూతురికోసం రూ.100 కోట్లు ఖర్చు పెట్టనున్నాడంటూ సంచలన ఆరోపణలు చేశారు. అవినీతిపరుడైన కడియంను ఈ ఎన్నికల్లో ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కుమార్తె కడియం కావ్య కోసం స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికార కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. బీఆర్ఎస్ పార్టీ ఆమెకు టికెట్ ఇచ్చినప్పటికీ.. దానిని కాదని హస్తం పార్టీ తీర్థంపుచ్చుకున్నారు. దీంతో వరంగల్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థిగా పార్టీ అధినే కేసీఆర్.. సుధీర్ మాదిగను ప్రకటించారు.

## పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### - సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి



**కూకట్‌పల్లి, వెలుతురు:**
కాంగ్రెస్ పార్టీ ఒక కుటుంబం లాంటిదని ఇంటి సమస్య ఇంట్లోనే పరిష్కరించుకోవాలని కాదని రచ్చకెక్కితే అలాంటి వారిని పార్టీ ఎట్టి పరిస్థితులోను విడిచిపెట్టదని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి హెచ్చరించారు. పార్టీ కోసం అహర్నిశలు పనిచేసే వారిని పార్టీ గుర్తిస్తుందని నష్టం కలిగించాలని చూస్తే వారిని శిక్షిస్తుందని తెలియజేశారు. కూకట్ పల్లి పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, కోఆర్డినేటర్ వినయ్ రెడ్డిలతో కలిసి నియోజకవర్గస్థాయి నాయకులతో శుక్రవారం బాలానగర్‌లోని పార్టీ కార్యాల యంలో సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా హరివర్ధన్ మాట్లాడుతూ ఐదు నుంచి పది మందితో బూత్ కమిటీల ఏర్పాటును ఒకటి రెండు రోజుల్లోనే పూర్తి చేయాలన్నారు. పార్టీకి వ్యతిరేకంగా ఎవరూ సోషల్ మీడియాలో ఎలాంటి పోస్టు పెట్టొద్దు అన్నారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు అభివృద్ధికి మలుపు అని మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గంలో పట్నం సునీత మహేందర్ రెడ్డిని ఎట్టి పరిస్థితుల్లో గెలిపించి తీరాలన్నారు. ఎంపీ గెలుపు ద్వారా నియోజకవర్గ ప్రజలకు అండ, గౌరవం, గుర్తింపు కల్పిస్తాయన్నారు. ఎన్నికల అనంతరం నియోజకవర్గంలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తా మన్నారు. డివిజన్ నాయకులు ప్రతి ఒక్క కార్యకర్తను కలుపు కొని పోవాలని విభేదాలను విడిచిపెట్టాలని సూచించారు. కోఆర్డినేటర్ వినయ్ రెడ్డి మాట్లాడుతూ నాయకులు అందర్నీ కలుపు కొని వెళ్లాలన్నారు. ఎవరు తనను వ్యక్తిగతంగా పిలవలేదని భావించవద్దన్నారు.

పార్టీ గెలుపు మనందరి పైన ఉందన్నారు. ఎన్నికలలో కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో ప్రభుత్వంలో కమిటీల్లో మంచి గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్య క్రమంలో డివిజన్ అధ్యక్షులు, మహిళ నాయకురాలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఎన్ ఎస్ యుఐ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లి మండలంలో కాంగ్రెస్‌లోకి భారీ వలసలు

### భారీ మెజారిటీ లక్ష్యంగా పావులు కదుపుతున్న నియోజక వర్గ ఇన్చార్జి భీమ్ భరత్



**శంకర్‌పల్లి ఏప్రిల్ 26 (వెలుతురు):**
శంకర్‌పల్లి మండలం దొబీపేట్ గ్రామ పలు పార్టీలకు చెందిన ముస్లిం మైనార్టీ సహోదరులు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించిన చేవెళ్ళ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల నియోజక వర్గంలో భారీ మెజారిటీ సాధించే దిశగా చేవెళ్ల అసెంబ్లీ నియోజక వర్గ ఇన్చార్జి భీమ్ భరత్ పావులు కదుపుతున్నారు. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఇప్పటికే ప్రతి గ్రామాన్ని, ప్రతి నాయకుడిని పార్టీలకు అతీతంగా కలుస్తూ, వారిని కాంగ్రెస్ లోకి రప్పించడం లో భీమ్ భరత్ అహర్నిశలు కష్టపడుతున్నారు అని దానికి రోజు రోజుకు, ఆయా పార్టీల నుంచి గ్రామ, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ భీమ్ భరత్ నాయకత్వం పై నమ్మకం తో కాంగ్రెస్ లోకి భారీగా చేరుతున్నారు. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ , నిరంతరం నియోజక వర్గ అభివృద్ధి కోసం అలుపెరుగని కృషి చేస్తున్న భీమ్ భరత్ నాయకత్వ పటిమపలు పార్టీల నాయకులను విశేషంగా ఆకట్టుకుంటుంది. ఈ క్రమంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు కృషి చేస్తున్న భీమ్ భరత్ వెంట నడవడానికి వారంతా పార్టీలకు అతీతంగా తమ సంపూర్ణ మద్దతును తెలిపి భీమ్ భరత్ నాయకత్వం లో పనిచేయడానికి భారీగా కాంగ్రెస్ లోకి తరలి వస్తుండటం భీం భరత్ కృషికి నిదర్శనం. ఆ క్రమంలోనే శుక్రవారం నాడు భీమ్ భరత్ శంకర్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన గ్రామ, మండల స్థాయి నాయకులు, మాజీ సర్పంచ్ లు తమ అనుచరులతో భీమ్ భరత్ సమక్షం లో చేవెళ్ళ ఎంపీ అభ్యర్థి శ్రీ గడ్డం రంజిత్ రెడ్డితో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ వారిని సగౌరవంగా పార్టీ లోకి ఆహ్వానించారు. తన నాయకత్వం పై నమ్మకంతో, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికీ పార్టీ లో సముచిత స్థానం కల్పిస్తానని వాగ్దానం చేశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల అసెంబ్లీ సెగ్మెంట్ లో కాంగ్రెస్ కు భారీ మెజారిటీ తో విజయం సాధించి తమ సత్తా చస్తుతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు మహిళా నాయకురాళ్ళు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ చేస్తున్న అభివృద్ధి పట్ల ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారు...

### ఈటెల రాజేందర్ భారీ మెజార్టీతో విజయం సాధిస్తారు... వడ్డేపల్లి రాజేశ్వర్ రావు



**కూకట్‌పల్లి, వెలుతురు:**
భారతీయ జనతా పార్టీ మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థి ఈటెల రాజేందర్‌కి రోజురోజుకు కూకట్‌పల్లి నియోజక వర్గంలో ప్రజల ఆదరణ లభిస్తూ వస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. కేంద్రంలో మోదీ చేస్తున్న అభివృద్ధి పార్లమెంటు ఎన్నికలపై ప్రభావం చూపనుందని భారీ స్థానాల్లో బిజెపి అత్యధిక సీట్లు సాధించడం ఖాయమని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్ లో ఈటెల రాజేందర్ స్థానిక బిజెపి నాయకులతో కలిసి ఇంటింటికి ప్రచారం చేశారు.

ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి త్వరలో జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఈటల రాజేందర్ ని భారీ మెజారిటీతో గెలిపిస్తే మన నియోజకవర్గ ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. అదేవిధంగా పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బిజెపికి ఈసారి ప్రజలు బ్రహ్మరథం పట్టాలని సూచించారు. గడచిన పదేళ్ల అభివృద్ధిని చూసి మోదీ నాయకత్వాన్ని గుర్తించి ఓటు వేయాలని, అదేవిధంగా రేపటి తరాలకు మంచి భవిష్యత్తు అందాలంటే ఒక బీజేపీ పార్టీతోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి గడ్డపై... కాషాయ జెండా ఎగరవేయాలి

### బూర నర్సయ్య గౌడ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలి

### బిజెపి పార్టీ మాజీ మండల కార్యదర్శి గుండు రాజు గౌడ్

**వెలుతురు న్యూస్,సంస్థాన్ నారాయణపురం:**
బిజెపి పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని బిజెపి పార్టీ నాయకులు మండల మాజీ కార్యదర్శి,అల్లం దేవి చెరువు గ్రామ మూడో వార్డు సభ్యులు గుండు రాజు గౌడ్ ప్రత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. వారు మాట్లాడుతూ దేశ రక్షణ, శాంతి భద్రతలను, దేశ ఆత్మగౌరవం, దేశ ఆర్థికభివృద్ధిని కాపాడగలిగే శక్తి కేవలం ప్రధాని నరేంద్ర మోడీకే ఉందని మోడీ తోనే దేశ అభివృద్ధి జరుగుతున్నదని అన్నారు. బిజెపి పార్టీ భువనగిరి నియోజక వర్గ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ బడుగు బలహీన వర్గాల బిడ్డ



అని పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు అతను సుపరిచితుడని గతంలో ఎంపీగా పనిచేసిన అనుభవం ఉన్నదని.. వృత్తిరీత్యా డాక్టర్ అని, ఆపదలో నిరుపేదలను ఆదుకునే మంచి మనసున్న వ్యక్తిఅనీ, కింది స్థాయి నుంచి ఎదిగిన వ్యక్తి పేదల కష్టసుఖాల్లో భాగస్వామ్య వ్యక్తిత్వమే ఆయనను భారీ మెజారిటీతో గెలిచేందుకు ఉపయోగ పడుతున్నాయని.. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజల నుంచి భారీ స్పందన లభిస్తుందని, ప్రజల ఆశీర్వాదం బూర నర్సయ్యగౌడ్‌పై ఉన్నదని తెలిపారు. దేశ ప్రజల కోసం నరేంద్ర మోడీ బాటలో నడిచి మరోసారి నరేంద్ర మోడీని ప్రధాని చేసే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా బూర నర్సయ్య గౌడ్ ను గెలిపించి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీని చేసేందుకు మనం కూడా భాగస్వామ్యం అవుదామని తెలిపారు.

## దూసుకుపోతున్న వినోద్

### మార్నింగ్ వాకర్స్‌తో భేటీ

**కరీంనగర్,ఏప్రిల్26(వెలుతురు):** ఎన్నికల ప్రచారంలో కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్వినూత్న ప్రచారంతో దూసుకెళ్తున్నారు. పొద్దున లేచింది మొదలు ఇల్లిల్లు తిరుగుతూ, అందరిని కలుస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. చేసిన అభివృద్ధి పనులు, చేయబోయే కార్యక్రమాలు వివరిస్తూ ఓట్లు అడుగు తున్నారు. ఊరువాడ, చేను, చెలక అనే తేడా లేకుండా అన్ని చోట్లకు వెళ్తూ అందరితో మమేకమవుతూ ప్రత్య ర్థులకు అందనంత దూరంలో ప్రచారంలో దూసుకెళు న్నారు. తాజాగా శుక్రవారం పార్లమెంటు ఎన్నికల ప్రచా రంలో భాగంగా కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌తో కలిసి మార్నింగ్ వాక్‌లో పాల్గొన్నారు. వాకర్లతో మాట్లాడి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నగర అధ్యడు చల్లా హరిశంకర్, సివిల్ సప్లై కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, కార్పొరేటర్లు తోట రాములు, ఐలేందర్ యాదవ్ నాయకులు కలర్ సత్తన్న, సత్తినేని శ్రీనివాస్, వొల్లాల శ్రీనివాస్ గౌడ్, బెజిగం మధు, చొక్కారపు చంద్రం రవి నాయక్, కెమసారం తిరుపతి, అంజి యాదవ్ పాల్గొన్నారు.




అదిలాబాద్ పట్టణంలో ఉదయపు నడకలో ప్రచారం

# నిర్వహించిన అదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్...

**అదిలాబాద్ వెలుతురు ఏప్రిల్ 26:**
అదిలాబాద్ పట్టణంలో అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ తో కలిసి ఉదయపు నడక చేస్తూ ప్రచారం నిర్వహించారు.

అదిలాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి గోడం నగేష్ స్థానిక ప్రియదర్శిని స్టేడియంలో మార్నింగ్ వాకర్స్ తో కలిసి బీజేపీ పార్టీ మరోసారి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన అవశ్యకతను వివరించారు, కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ మరియు బిందాస్ గ్రూప్ సభ్యులతో టీ తాగుతు చాయ్ పె చర్చ నిర్వహించారు. అనంతరం పట్టణంలో ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ టీ స్టాల్ లలో స్థానికులతో కలిసి టీ తాగుతు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో ఇంచార్జ్ అశోక్ ముస్తాపురే, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదినాథ్, అదిలాబాద్ పట్టణ అధ్యక్షులు లాల మున్నా, స్థానిక బీజేపీ నాయకులు, మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ ఫౌండేషన్ సంస్థాపకులు శ్రీమతి శ్రీదేవి ప్రసాద్‌కు

# 31వ యుద్ధవీర్ ఫౌండేషన్ మెమోరియల్ అవార్డు

**హైదరాబాద్, 26 ఏప్రిల్,(వెలుతురు):**
ప్రత్యేక అవసరాలు ఉన్న వారి జీవితాలకు సాధికారత కల్పించడంతో పాటు వారికి నాణ్యమైన పునరావాస సేవలు అందించడం కోసం నిబద్ధతతో నిర్విరామంగా చేస్తున్న కృషికి గుర్తింపుగా శంకర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీమతి శ్రీదేవి ప్రసాద్ కు యుద్ధవీర్ ఫౌండేషన్ మెమోరియల్ అవార్డు ను అందజేస్తున్నారు.

హర్యానా గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ ఏప్రిల్ 30వ తేదీ మంగళవారం సాయంత్రం 4.30 గంటలకు కింగ్ కోఠిలోని భారతీయ విద్యాభవన్ ఆడిటోరియం, హైదరాబాద్ లో ఈ అవార్డును అందజేయనున్నారు. ఈ అవార్డుతో పాటు లక్ష రూపాయల నగదు పురస్కారం, ప్రశంసా పత్రాన్ని కూడా ప్రదానం చేయనున్నారు.


సాంప్రదాయ ఉమ్మడి కుటుంబంలో పుట్టి – పెరిగిన శ్రీదేవి ప్రసాద్ చిన్నప్పటి నుంచి పోరాట యోధురాలు. చిన్న వయసు నుంచి ఆమె బాలిక విద్య మరియు స్వేచ్ఛకు ప్రాధాన్యత ఇవ్వని ఆనాటి పరిస్థితులకు వ్యతిరేకంగా పోరాడారు. ఆమె 20 సంవత్సరాల వయస్సులో సహాయ ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న సమయంలో ప్రత్యేక అవసరాలు కలిగిన ఒక విద్యార్థిని తొలిసారి కలవడం జరిగింది. ఆ తరువాత ఆమెలో ఈ విధమైన పిల్లల పురోభివృద్ధికి మరింతగా ఉపయోగపడేందుకు అవసరమైన కోర్సులు చేయాలన్న తపన మొదలైంది.

శ్రీదేవి సైకాలజీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేస్తున్నప్పుడు స్వీకార్ అకాడమీ (గతంలో హైదరాబాద్ స్పెషల్ స్కూల్)లో శిక్షణ తీసుకున్నారు. దాదాపు 10 సంవత్సరాల పాటు ఆమె ఉపాధ్యాయురాలిగా ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల పునరావాసం కార్యక్రమాలతో మమేకమయ్యారు. కాగా, 2000వ సంవత్సరంలో శ్రీదేవి తన జీవితాన్ని

ప్రత్యేక అవసరాలు ఉన్న వారి సేవ కోసం అంకితం చేయాలని నిర్ణయించుకున్నారు.

పత్యేక అవసరాలు ఉన్న వారికి బాల్యం నుంచి వృద్ధాప్యం వరకు నాణ్యమైన పునరావాస సేవలు అందించడం కోసం ఆమె శంకర్ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేశారు. ఆమె తన కుటుంబ సభ్యులు మరియు స్నేహితుల ఆర్థిక సహాయం మరియు వారి మద్దతుతో నలుగురు పిల్లలతో శంకర్ ఫౌండేషన్‌ను ప్రారంభించారు. గత 24 సంవత్సరాలలో ఆమె దాదాపు 1,200 మందికి పైగా పిల్లలు మరియు పెద్దలకు అవసరమైన చికిత్స, అంద చేయడంతో పాటు విద్య, వృత్తి విద్య మరియు పరివర్తనా శిక్షణ అందించి వారిని తమ కాళ్ళపై తాము నిలబడేలా తయారు చేశారు.

కాగా, మూడు విభిన్న కార్యక్రమాల ద్వారా ప్రత్యేక





అవసరాలు ఉన్న వారి వికాసం కోసం ఆమె పని చేస్తున్నారు. దీనిలో మొదటిది శ్రద్ధ–సబూరి కేంద్రం. ఇక్కడ విద్య ను అందిస్తున్నారు. అలాగే రెండోదైన సమర్ధ–సాకార్ కేంద్రం ద్వారా 18 నుంచి 30 సంవత్సరాల వయస్సు గల పెద్దలకు ఉపాధిని కల్పిస్తున్నారు. ఇక మూడోది సన్నిధి– స్వాంతన కేంద్రం. ఇక్కడ ప్రత్యేక అవసరాలు ఉన్న వారు తమ జీవితాన్ని ఎవరిపైనా ఆధార పడకుండా జీవించేందుకు అవసరమైన శిక్షణను అందిస్తున్నారు. ఇక్కడ వృద్ధాప్య సేవలు కూడా అందుబాటులో ఉన్నాయి. ఈ మూడు కార్యక్రమాల మద్దతుతో వెల్స్ ఫార్గో బ్యాంక్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ మరియు ఎల్ టీ ఐ మైండ్‌ట్రీ వంటి ప్రముఖ కంపెనీలతో అనేకమంది ఉపాధి పొందారు. మరికొందరు సేంద్రీయ ఉత్పత్తులు, సబ్బులు తయారీ తదితర పనులు చేసుకుంటూ గౌరవప్రదమైన జీవనం సాగిస్తున్నారు.

శ్రీదేవి సేవా కార్యక్రమాలకు దేశవిదేశాలలో పలు ప్రశంసలు లభించాయి. మాజీ రాష్ట్రపతి దివంగత ఏపీజే అబ్దుల్ కలాం నుంచి శంకర్ ఫౌండేషన్ ప్రత్యేక ప్రశంసలు అందుకుంది. 2017లో శ్రీలంక ప్రభుత్వం శ్రీదేవిని మరియు 65 మంది విద్యార్థులను కొలంబోలో ఒక సహకార సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొనమని ఆహ్వానించింది.

బ్రిటీష్ కౌన్సిల్ యొక్క కనెక్టింగ్ క్లాస్‌రూమ్స్ ప్రోగ్రామ్ కింద ప్రత్యేక అవసరాల కోసం పాఠ్యాంశాలను స్క్రిప్ట్ చేయడానికి శ్రీదేవి ఆహ్వానించారు. అలాగే చిన్న పిల్లలను ప్రధాన స్రవంతి విద్యకు సిద్ధం చేయడానికి సెన్సరీ మోటార్ మరియు రెమిడియల్ ట్రైనింగ్‌ను అభివృద్ధి చేయడానికి యూ.కె. లోని నాటింగ్‌హామ్ విశ్వవిద్యాలయంతో కలిసి ఆమె పనిచేశారు.

ఆమె ప్రస్తుతం నార్త్ కరోలినా హామిల్టన్ కళాశాల వారి వన్ వరల్డ్ – వన్ కరికులం అభివృద్ధిలో భాగస్వామిగా భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మనదేశంలో ఆమె ప్రభుత్వ రంగాలలో పనిచేసే ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడానికి సర్వశిక్షా అభియాన్ వంటి ప్రభుత్వ కార్యక్రమాలలో పనిచేశారు.

ఈ సందర్భంగా, యుద్ధవీర్ ఫౌండేషన్ ట్రస్టీలు శ్రీమతి శ్రీదేవి ప్రసాద్‌ను ఈ అవార్డుతో సత్కరించడం తమకు గర్వ కారణమని చెబుతూ, భవిష్యత్తులో ఆమె మరింత మందికి స్ఫూర్తినిస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

కాగా, ప్రజలను యుద్ధవీర్ ఫౌండేషన్ మెమోరియల్ అవార్డు ప్రదాన కార్య క్రమంలో పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా యుద్ధవీర్ ఫౌండేషన్ ట్రస్టీలు కోరారు.




# జహీరాబాద్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి బిబి పాటిల్ ప్రచారం

**బిబి పాటిల్ ప్రచారంకు బ్రహ్మరథం**
**- దారిపొడవునా నీరాజనం..**
**- ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా**
**- బిబి పాటిల్ సమక్షంలో బీజేపీ లో చేరిన ఎంపిటిసి ఎం.పి. రజనిప్రియ**

**జహీరాబాద్, 26 ఏప్రిల్, వెలుతురు :**
జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్‌కు జహీరాబాద్ నియోజక వర్గ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. దారి పొడవునా ఆయనకు నీరాజనం పలికారు. కోహిర్ మండలం, జహీరాబాద్ రూరల్, మొగుడంపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో బిబి పాటిల్ ప్రచార రథంతో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ ఆయా మండలాల నాయకులు, ముఖ్యులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ప్రచార రథం నుంచి బిబి పాటిల్ అభివాదం చేస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలంటూ ఓటర్లను అభ్యర్థించారు. కొత్తూర్ లోని హనుమాన్ దేవాలయం లో ప్రత్యేక పూజలు చేసి ప్రచారం ను ప్రారంభించారు. కోహిర్ లో శివాజీ విగ్రహంకు , అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గురుజువాడలో బస్వేశ్వర విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

మాద్రిలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీజేపీ అభ్యర్థి బిబి పాటిల్ మాట్లాడారు. ప్రపంచంలో భారత దేశాన్ని విశ్వగురువుగా నిలిపిన ఘనత మోదీకే దక్కిందని పేర్కొన్నారు. పేద, అట్టడుగు వర్గాల ప్రజల కు బిజెపి మోడీ ప్రభుత్వం చేయూతనిచ్చిందని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం మోదీ నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు. జాతీయ రహదారులు అభివృద్ధి, రైల్వే లైన్, కేంద్రీయ విద్యాలయం, తదితర అన్ని రకాలుగా అభివృద్ధి చేశానని తెలిపారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంను ఇంకా అభివృద్ధి చేయాల్సి ఉందని చెప్పారు. ఈసారి భారీ మెజారిటీతో గెలిపించి మోదీకి జహీరాబాద్ పార్లమెంట్ సీటును బహుమతిగా ఇద్దామని పేర్కొన్నారు. బూత్ స్థాయిలో ప్రతి కార్యకర్త బిజెపి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. దేశంలో బిజెపి 400 పైగా స్థానాలను కైవసం చేసుకుంటుందని, అందులో జహీరాబాద్ సీటు కూడా ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**బిబి పాటిల్ సమక్షంలో బీజేపీలో చేరిన ఎంపిటిసి ఎం.పి. రజనిప్రియ**

బిజెపిలో చేరిన ఝరసంగం ఎంపిటిసి ఎం.పి. రజనిప్రియ బిబి పాటిల్ సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. బిబి పాటిల్ ఆమెకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# రెండు బైకులు ఢీకొని ముగ్గురు దుర్మరణం

**కుమ్రంభీం ఆసిఫాబాద్,ఏప్రిల్ 26(వెలుతురు):**
కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రెండు బైకులు ఢీకొన్న ఘటనలో ముగ్గురు వ్యక్తులు దుర్మరణం చెందారు. ఈ విషాదకర సంఘటన బెజ్జూరు మండలం పోతేపల్లి వద్ద చోటు చేసుకుంది. గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతులు మహేష్, వెంగల్‌రావు, నర్సింహగా గుర్తించారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఒకేసారి ముగ్గురు వ్యక్తులు మరణించడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. కాగా, వేగంగా బైకులు నడపడం వల్లే ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలుస్తున్నది.

పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పెద్దపల్లి స్వతంత్ర ఎంపీ అభ్యర్థిగా

# జూపాక కిరణ్ నామినేషన్

**పెద్దపల్లి వెలుతురు ఏప్రిల్ 26:**
మాదిగలను మాదిగ ఉపకూలాను రాజకీయంగా అణిచి వేస్తున్న కాంగ్రెస్ బీజేపీ బిఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పాలనే పెద్దపల్లి ఎస్సి రిజర్వేషన్ లో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్నట్టు పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి జూపాక కిరణ్ విలేకరుల సమావేశంలో తెలిపారు. తెలంగాణలో మాదిగల జనాభా శాతం అధికంగా ఉంటే మూడు పార్లమెంట్ స్థానాలలో పెద్దపల్లి, వరంగల్, నాగర్ కర్నూల్ స్థానాలు ఎస్సి రిజర్వేషన్ లో అధికార కాంగ్రెస్ ఒక్కసీటు కూడా ఇవ్వలేదని బీజేపీ ఒక్క సీటు బిఆర్ఎస్ పార్టీ ఒక్క సీటు ఇచ్చాయని మాదిగలకు మాదిగ ఉపకులాలను చిన్న చూపు చూస్తూ ఉన్నాయని ఆ పార్టీలకు బుద్ధి చెప్పాలంటే పెద్దపల్లి



పార్లమెంట్ నుండి నన్ను గెలిపించి పార్లమెంట్ కు పంపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేసారు.కరీంనగర్ ఉమ్మడి జిల్లా జమ్మికుంట మండలం తనుగుల గ్రామానికి చెందిన జూపాక కిరణ్ ఉన్నత విద్యావంతుడు పార్లమెంట్ లో ఎస్సి వర్గీకరణ మాదిగలకు జరుగుతున్న అన్యాయం పై పోరాడుతానని కిరణ్ అన్నారు. పెద్దపల్లి నియోజక వర్గంలో ఒకే కుటుంబం 50 ఏళ్లుగా గెలుస్తూ ప్రజలకు ఎం ఒరగా బెట్టారో చెప్పాలని జూపాక కిరణ్ డిమాండ్ చేశారు.

## డి డి ఎస్ పస్తాపూర్ ఆధ్వర్యంలో ఘనంగా

# అంతర్జాతీయ విత్తనాల దినోత్సవం,2024

**జహీరాబాద్, 26 ఏప్రిల్, వెలుతురు :**
విత్తనాలకై మార్కెట్‌పై ఆధారపడకుండా ప్రతేక్యమైన పూర్వపు విధానాలతో విత్తనాలను భద్రపరుచుకొంటు, ఆ విత్తనాలనే పంట సాగుకై వినియోగించుకొంటు దేశియా విత్తనాల సంపదను తమ తరువాత తరాలకు అందివ్వడమే తమ ప్రధాన లక్ష్యమని సంగారెడ్డి జిల్లా పస్తాపూర్ డి డి ఎస్ మహిళా రైతులు తెలిపారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పురపాలక సంఘం పరిధిలోని పస్తాపూర్






గ్రామంలోగల డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ విత్తనాల దినోత్సవాని స్మరించుకుంటూ విత్తనాల ప్రదర్శనతో మహిళా రైతులు ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో 23 గ్రామల నుండి సుమారు 45 విత్తన సంరక్షకులు, డిడిఎస్ స్టాఫ్ సభ్యులు పాల్గొన్నారు. సంఘం రైతులు అందరూ కలిపి 80 వరకు దేశియా విత్తన రకాలను ప్రదర్శించారు. వీటిలో ముఖ్యంగా చిరుధాన్యాలు, పప్పు గింజలు మరియు నూనె దినెసెలు వంటి తిండి పంటలను రైతులు ఎక్కువగా ప్రదర్శించారు. ఎర్ర పెసరి, నల్ల తొగరి, బురఖ తొగరి, పచ్చ సెనగలు, నల్ల బెబ్బరి వంటి అరుదైన మునిగిపోతున్న పంట రకాలు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి. ఈ సందర్భంగా డి డి ఎస్ సంఘం కార్యకర్త, మహిళా రైతులు మాట్లాడుతూ “ఆడవారికి విత్తనాలకు చాలా దగ్గర సంబంధం ఉన్నది. పాత కాలంలో తిండి పంటలలో విత్తనాల రకాలు దాచుకోవటం వలన మనం చెనులో పంట ఇంటి లో తిండి ఎన్నో రకాలు చేసుకుని వ్యవసాయం ఆరోగ్యం మంచిగా కాపాడుకున్నాం. ఇప్పుడు ఒకటే రకం పంటలు పెడుతూ రైతులు నష్టపోతున్నారు.” అని మొగులమ్మ, పొట్పల్లి సంఘం కార్యకర్త అన్నారు. ఇటువంటి పండగలు జరుపుకుంటే మాకు చాలా సంతోషం అనిపిస్తుందని, అన్నీ సంఘాలలో ఎటువంటి విత్తనాలు ఉన్నాయని చూస్తాని, మా దగ్గర లేని విత్తనాలు వారి వద్ద నుండి తీసుకొంటామన్నారు. అదేవిదంగా మా దగ్గర ఉన్న విత్తనాలను వేరే రైతులకు ఇస్తామన్నారు. ఇలా ఒకరికొకరం సహాయం చేసుకుంటూ రకాలు పెంచుకుంటున్నామని నర్సమ్మ గుంజోటి సంఘం కార్యకర్త అన్నారు. ప్రతి ఒక్కరు సేంద్రియ విధానంలో పండించే పంటలను తమ ఆహారంలో భాగం చేసుకోవాలని వారు అభిప్రాపడ్డారు.

# ఇంటింటి ప్రచారంలో డాక్టర్ బూర నర్సయ్య గౌడ్

**యాదగిరిగుట్ట వెలుతురు ఏప్రిల్ 26:**
భారతీయ జనతా పార్టీ యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపురం గ్రామంలో 122,123,124 బూత్ లలో మరియు సైదాపురం గ్రామాల్లో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో మన అభ్యర్థి డాక్టర్ బూర నర్స గౌడ్ గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని అలాగే మన ప్రియతమ నేత ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో భారతదేశం ఎంతో అత్యున్నత స్థానానికి ఎదుగుతుందని వారి పథకాల గురించి వివరించి ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుంటిపల్లి సత్యం గారి ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ గారు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ గారు



జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూర్ అశోక్ గౌడ్ గారు జిల్లా కార్యదర్శి కాదూరి అక్షయ గారు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి గారు ఉపాధ్యక్షులు వీరస్వామి గిరిజన మోర్చా నాయకులు బానోత్ నరేందర్ నాయక్ జిల్లా నాయకులు కానుగంటి శ్రీనివాసరెడ్డి మరియు కళ్లెం శ్రీనివాస్ గౌడ్ గారు భువనగిరి శ్యామ్ గారు అరె పోశెట్టి గారు మండల ఉపాధ్యక్షులు అంకం ఉపేందర్ గారు మనోహర్ కటకం మండల ప్రధాన కార్యదర్శి గజం సంతోష్ కుమార్ కర్రె శ్రీకాంత్ శారాజి లక్ష్మయ్య, కుండే నరసింలు వెంకట నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు కంకల సిద్ధులు బూత్ అధ్యక్షులు కర్రె మహేష్ కంకల మధు గుజ్జుల శేఖర్ రెడ్డి చిన్నోళ్ల బీరు మల్లయ్య గోపగాని ప్రసాద్ శ్రీకాంత్ మాధవరెడ్డి రమేష్ కొత్తపల్లి నవీన్ , కాటూరి ప్రమోద్ పసుల మహేష్ మండల యువ మోర్చా అధ్యక్షులు గుండ్లపల్లి మధు మరియు ముఖ్య నాయకులు సైదాపురం కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# పద్మారావు గౌడ్ ప్రజల మనిషి

## సేవలను కొనియాడుతూ కెటిఆర్ ట్వీట్

**హైదరాబాద్,ఏప్రిల్26(వెలుతురు):** ప్రజాసేవే పరమావధిగా భావించే పద్మారావు గౌడ్.. మాస్ లీడర్ అనే పదానికి నిర్వచనమని, సికింద్రాబాద్ ప్రజల ఇంటి మనిషని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పజ్జన్న నాలుగు దశాబ్దాలుగా తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేశారని తెలిపారు. 2001 నుంచి ఉద్యమ నాయకుడు కేసీఆర్ వెంట నడుస్తూ హైదరాబాద్ మహానగరంలో గులాబీ జెండాని రెపరెపలాడి స్తున్నారని చెప్పారు. కార్పొరేటర్‌గా, ఎమ్మెల్యేగా, మంత్రిగా, డిప్యూటీ స్పీకర్‌గా.. పద్మారావు గౌడ్ సికింద్రాబాద్ ప్రజలకు, తెలంగాణ రాష్ట్రానికి ఎన్నో సేవలు అందించారని వెల్లడించారు. ఇప్పుడు సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా మన ముందుకు వస్తున్నారని చెప్పారు. పార్లమెంటులో పద్మారావు గౌడ్ గళం.. సికింద్రాబాద్‌కు బలమంటూ సోషల్ మీడియా ఎక్స్‌లో ట్వీట్ చేశారు.



### మరో రికార్డు సృష్టించిన

# మల్కాజిగిరి నియోజకవర్గం

### లోక్ సభ స్థానానికి అత్యధికంగా 114 నామినేషన్లు

**హైదరాబాద్,ఏప్రిల్26(వెలుతురు):** దేశంలోనే అతి పెద్ద పార్లమెంట్ నియోజకవర్గమైన మల్కాజిగిరి మరో రికార్డు సృష్టించింది. రాష్ట్రంలో ఈనెల 25న నామినేషన్ల ప్రక్రియ ముగిసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలోని 17 లోక్ సభ నియోజకవర్గాలకు సంబంధించి 893 మంది అభ్యర్థులు 1488 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల పరిశీలన ప్రక్రియ నేడు కొనసాగుతోంది. ఈనెల 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ కొనసాగనుంది. మల్కాజిగిరి లోక్ సభ స్థానానికి అత్యధికంగా 114 మంది అభ్యర్థులు 177 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. రాజధాని పరిధిలోని హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్గిరి, చేవెళ్ల ఎంపీ




స్థానాలకు మొత్తంగా 316 నామినేషన్లు దాఖలు అయ్యాయి. మల్కాజిగిరి ఎంపీ స్థానానికి చివరి రోజు 61 మంది అభ్యర్థుల 91 సెట్ల నామినేషన్లు అందజేశారు. ఇందులో ఇన్ని నామినేషన్లు తిరస్కరించబడతాయో కాసేపట్లో తేలనుంది.మల్కాజిగిరి స్థానంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల మధ్య గట్టి పోటీ ఉండబోతోంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ తరపున పట్నం సునీతారెడ్డి బరిలోకి దిగారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్నది తమ ప్రభుత్వమేనని ఇక్కడ కూడా తప్పకుండా గెలుస్తామని ఆమె ధీమా వ్యక్తం చేస్తురు. అదే స్థాయిలో ప్రచారం జోరుగా కొనసాగుతోంది. గత ఎన్నికల్లో ఇక్కడి నుంచి గెలిచి ఎంపీ అయిన రేవంత్ రెడ్డి ప్రస్తుతం ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు.మరోవైపు బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఇప్పటికే భారీ బహిరంగ సభ పెట్టారు. దేశ ప్రధాని మోదీ కూడా ప్రచారానికి హాజరయ్యారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పక్కా లోకల్ అంటూ.. మిగితా అభ్యర్థులకు ఈ నియోజకవర్గానికి సంబంధం లేదని చెబుతున్నారు. గెలిచిన ఓడిన ప్రజలతో ఉండేది తానే అంటూ ప్రజల్లోకి వెళ్తున్నారు.

## ఉత్తర కాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్ : ఇద్దరు ఉగ్రవాదలు హతం

**బారాముల్లా,ఏప్రిల్26(వెలుతురు):** ఉత్తర కాశ్మీర్ లో ఎన్ కౌంటర్ జరిగింది. ఈ ఎన్ కౌంటర్ లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. వివరాల్లోకి వెళితే.. ఉత్తర కాశ్మీర్ లోని బారాముల్లా జిల్లాలోని నౌపోరా సోపోర్ ప్రాంతంలో భద్రతా బలగాలకు, ఉగ్రవాదులకు మధ్య ఎన్




కౌంటర్ జరిగింది. ఈ ఎన్ కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. ఎన్ కౌంటర్ జరిగిన నేపథ్యంలో అక్కడ ప్రవేశ మరియు నిష్క్రమణ పాయింట్లను మూసివేశారు. అదేవిధంగా మొబైల్ తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. శక్తివంతమైన లైట్లను ఏర్పాటు చేయడంతో ఉగ్రవాదులు పారిపోకుండా నిరోధించేందుకు దోహదపడ్డాయి. ఎన్ కౌంటర్ కు సంబంధించి సీనియర్ పోలీస్ అధికారి స్పందిస్తూ.. నౌపోరా సోపోర్ లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారని, వారి గుర్తింపు ఇంకా వెల్లడికాలేదని ఆయన తెలిపారు. అయితే, ఎన్ కౌంటర్ ఇంకా కొనసాగుతోంది. గురువారం సాయంత్రం పెద్ద ఎత్తున ఎదురుకాల్పులు జరిగాయి. దీంతో ముగ్గురు వ్యక్తులు.. ఇద్దరు సైనికులు, ఒక పౌరుడు గాయపడ్డారు.

### ఫోన్ ట్యాపింగ్ కేసులో

# నిందితులకు బెయిల్ నిరాకరణ

### పిటిషన్లను కొట్టివేస్తున్నట్లు ఆదేశాలు జారీ చేసిన హైకోర్టు

**హైదరాబాద్,ఏప్రిల్26(వెలుతురు):** రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన ఫోన్ ట్యాంపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులుగా ఉన్న వ్యక్తులు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను కోర్టు కొట్టివేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చేటుచేసుకుంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న భుజంగరావు, తిరుపతన్న, ప్రణీత్ రావులకు నాంపల్లి కోర్టులో ఇటీవలె బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ బెయిల్ పిటిషన్ పై 24న తేదీని కోర్టులో వాదనలు ముగిశాయి. కాగా, కోర్టు తీర్పును శుక్రవారానికి వాయిదా వేసింది. అయితే ఈ కేసులో నిందితుల వాదనతో ఏకీభవించని కోర్టు.. వారు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను కొట్టివేస్తున్నట్లు ఆదేశాలు జారీ చేసింది. ఈకేసులో నిందితులకు బెయిల్ మంజూరు చేస్తే సాక్ష్యులను ప్రభావితం చేస్తారని పోలీసులు కోర్టులో వెల్లడించారు. సాక్ష్యాలు తారుమారు అయ్యే అవకాశం ఉన్నందున నిందితులకు బెయిల్ మంజూరు చేయవద్దని పోలీసులు కోర్టును కోరారు. దీంతో ఇరువురి వాదనలు విన్న కోర్టు వారి బెయిల్ పిటిషన్లను తిరస్కరించింది.ప్రస్తుతం కేసు విచారణ కీలక దశలో ఉందని పోలీసులు కోర్టులో వెల్లడించారు. అయితే ఈ కేసులో ఏ4గా ఉన్న రాధాకిషన్ రావు కూడా బెయిల్ కోరుతో నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కాగా, రాధాకిషన్ రావు దాఖలు చేసిన పిటిషన్ పై విచారణను న్యాయస్థానం ఈ నెల 29వ తేదీకి వాయిదా వేసింది.



# అసెంబ్లీకి వచ్చే దమ్మెక్కడిది

### రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించి యాత్రలా

### కెసిఆర్‌పై విరుచుకుపడ్డ కొండా సురేఖ

**సిద్దిపేట,ఏప్రిల్ 26(వెలుతురు):**
అసెంబ్లీకి వచ్చే ధైర్యం లేని కెసిఆర్, దొడ్డిదారిన యాత్రలు చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ విమర్శించారు. అప్పులతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన కెసిఆర్‌కు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా గట్టి గుణపాఠం చెప్పాల్సి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్నే కాదు.. తన సొంత నియోజకవర్గం గజ్వేల్‌ను సైతం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అభివద్ధి చేయలేదని.. అందుకే ఆయన్ని ప్రజలు ఇంటికి పంపించారని మంత్రి కొండా సురేఖ వ్యంగ్యంగా అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా దౌలాపూర్ గ్రామంలో శిలా ప్రతిష్టా మహోత్సవం నిర్వహించారు. ఈ మహోత్సవానికి కొండా సురేఖతోపాటు నీలం మధు హాజరయ్యారు. ఈ సందర్బంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... అసెంబ్లీకి వచ్చి కేసీఆర్ మాట్లాడరని.. కానీ ఆయన దొడ్డి దారిలో రైతులను కలుస్తున్నారని మండిపడ్డారు. కేసీఅర్ తెలివి తక్కువ రాజకీయాలు చేస్తూ.. ఓడిపోయిన ఫ్రస్టేషన్‌లో అర్థం కాకుండా మాట్లాడుతున్నారని ఆరోపించారు. తెలంగాణలో బిఅర్ఎస్ పార్టీకి పట్టిన గతే దేశంలో బిజెపికి పడుతుందని జోస్యం చెప్పారు. దేవుణ్ణి చూపిస్తూ ఓట్లు అడిగే సంస్కృతి బిజెపి పార్టీ నుండే ప్రారంభమైందని గుర్తు చేశారు. దేవుళ్ళను అడ్డుపెట్టి బిజెపి రాజకీయాలు చేయడం తాను తొలిసారిగా చూస్తున్నానన్నారు. బాల రాముణ్ణి పక్కన సీతా దేవి లేకుండా మోడీ అయోధ్య ఆలయాన్ని నిర్మించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఇది దేశానికే అరిష్టమనే విషయం ఆయనకు అర్థమైందని కొండా సురేఖ పేర్కొన్నారు.

తొమ్మిది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రానికి బీజేపీ ఏం చేసింది లేదని సురేఖ విమర్శించారు. మెదక్ లోక్‌సభ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ వచ్చేది గజ్వేల్ నియోజకవర్గంలో మాత్రమేనని ఈ సందర్బంగా కొండా సురేఖ స్పష్టం చేశారు.

# కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి

### ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి

### ముఖ్యమత్రి రేవంత్ రెడ్డికి బాలల హక్కుల సంక్షేమ సంఘం (బిహెచ్ఎస్ఎస్) విజ్ఞప్తి.









**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 26:**
కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, ఈ విషయంలో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమత్రి రేవంత్ రెడ్డికి ఆన్లైన్ లో విజ్ఞాపన పత్రం సమర్పించినట్లు బాలల హక్కుల సంక్షేమ సంఘం(బి హెచ్ ఎస్ ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు డా గుండు కిష్టయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ తెలిపారు.

బెల్లుషాపుల్లాగ ఒకే పేరుతో పలు బ్రాంచీలతో వందల సంఖ్యలో పుట్టుకొస్తున్న కళాశాలలు, పాఠశాలల బ్రాంచ్ లను నియంత్రించాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. అదే సందర్భములో ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో మౌళిక వసతులు కల్పించి, ఉపాధ్యయ అధ్యాపకుల ఖాళీలు అన్నీ భర్తీచేయాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. ప్రజలు కష్టపడి సంపాదించిన తమ ఆదాయాలు అన్నీ విద్యా వైద్యం కోసమే ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు.

బాలల హక్కుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ. రఘునందన్ మాట్లాడుతూ... కొన్ని కార్పొరేట్ కాలేజీలు, స్కూళ్లు విచ్చలవిడిగా ఫీజులు పెంచుతూ రూ.3లక్షల నుంచి రూ.4 లక్షల వరకు వసూలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. హైదరాబాద్ సిటీలో వందల సంఖ్యలో అక్రమంగా బ్రాంచులు పెట్టి వాటిని నడుపుతున్నారని వారన్నారు. కళాశాలలు, పాఠశాలకు వేసవి సెలవులు ప్రకటించినప్పటికీ తరగతులు నిర్వహించడం జరుగుతుంది. ప్రయివేట్ విద్యాసంస్థలు తమ వ్యాపార పోటీలో భాగంగా తల్లిదండ్రులను మభ్యపెట్టడంలో భాగంగా తరగతులు నిర్వహిస్తున్నారని వారన్నారు.

కాలేజీ అడ్మిషన్లకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయకముందే కార్పొరేట్ కాలేజీలు బ్రోకర్లను పెట్టి పదో తరగతి విద్యార్థుల అడ్రస్ తీసుకొని ఇంటింటికి వెళ్లి మాయమాటలు చెప్పి అడ్మిషన్లు తీసుకుంటున్నాయని మండిపడ్డారు. ఇష్టాను సారంగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను అడ్డగోలుగా దోచుకుంటున్నాయని వారు అన్నారు. అనుమతులు ఇచ్చే వరకే ఇంటర్ బోర్డు, విద్యాశాఖ పరిమితం అయ్యాయని, ఇంత జరుగుతున్నా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వారు ప్రశ్నించారు. ఇంటర్ చదివే వారిలో అత్యధికలు బీసీ, ఎస్సీ, ఎస్టీ ఇతర ఆర్థిక స్థోమత లేని పేద విద్యార్థులేనని.. వీరికి ఫీజులే ప్రధాన సమస్యగా మారిందన్నారు తమ ఆదాయాన్నంతా ఫీజులకేవెచ్చిస్తున్నారని అన్నారు.

కార్పొరేట్ కాలేజీలు, స్కూళ్లలో ఫీజులు చెల్లించ లేక అనేక మంది విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని రఘునందన్ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పటిష్టమైన ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకువచ్చి కార్పొరేట్ విద్యా సంస్థల్లో జరుగుతున్న దోపిడీని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. నియంత్రణా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.








### ప్రమాదవశాత్తు దివ్యాంగుడైన సురేందర్‌కు

# స్వయం ఉపాధి కల్పించిన స్వచ్ఛంద సంస్థ

**తుర్కపల్లి మండలం వెలుతురు 26:**
శుక్రవారం రోజున ప్రవాస భారతీయులకు చెందిన స్వచ్ఛంద సేవా సంస్థ "హోప్ ఫర్ స్పందన"ఆధ్వర్యంలో ఇబ్రహీంపురం గ్రామం తుర్కపల్లి మండలం యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామానికి బత్తుల సురేందర్ ప్రమాద వశాత్తు యాక్సిడెంట్ లో గాయపడి గత కొన్ని సంవత్సరాలుగా మంచానికే పరిమితం అయిన బత్తుల సురేందర్ కుటుంబానికి స్వయం ఉపాధి కింద సుమారు 1.50 వేల రూపాయల విలువతో అమెరికా న్యూజెర్సీ కి చెందిన అశ్విని మహాజన్ జ్ఞాపకార్థం ప్రవాస భారతీయులు దిలీప్ పటేల్ ఆర్థిక సహకారంతో నిశ్చయ స్థితిలో ఉన్న దివ్యాంగ కుటుంబానికి స్వయం ఉపాధి క్రింద కిరాణా షాపు అందించడం జరిగింది. వివిధ ప్రమాదాలతో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోని వివిధ రకాలైన దివ్యాంగులకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో సంస్థ పనిచేస్తుందని అందులో భాగంగానే ఈ రోజు షాపుని సంస్థ ప్రతినిధి డాక్టర్ గణేష్ బాబు చేతుల మీదుగా ప్రారంభించారు . సంస్థ వ్యవస్థాపక ఉపాధ్యక్షుడు లక్ష్మీ నరసింహం కోట, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త డాక్టర్.రఘు ఆరికపూడి, సభ్యులు హేమ శేఖర్ , దయ్యాల మహేష్ మరియు గ్రామస్తుల సమక్షంలో ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ప్రవాస భారతీయులైన వ్యవస్థాపక ఉపాధ్యక్షులు లక్ష్మీ నరసింహం కోట గారు మాట్లాడుతూ బత్తుల సురేందర్‌కి గడచిన రెండు సంవత్సరాలు నుండి యూరినల్ బ్యాగ్లు, డైపర్స్,కాటన్ రోల్,క్యాథటర్, బెటాడిన్‌లతో కూడిన 10 రకాల మెడికల్ కిట్టులు ఉచితంగా అతనికి అందిస్తున్నాము. ఈ రోజు స్వయం ఉపాధి లో బాగంగా కిరాణా షాపు వారి స్వగ్రామంలో అతని ఇంటి దగ్గర పెట్టించడం జరిగిందని తెలియజేశారు. రాబోయే రోజుల్లో మరింత మంది దాతల సహకారంతో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోని దివ్యాంగులకు అందిస్తామని తెలియజేశారు.

ఇలాంటి అవకాశం కల్పించిన హోప్ ఫర్ స్పందనకి సంస్థ సభ్యులందరికీ సురేందర్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేందర్ వెన్నెల కుటుంబ సభ్యులు మరియు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.





### ఈటెలని భారీ మెజార్టీతో

# గెలిపించాలి

### ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న చంపాపేట్ డివిజన్ బిజెపి మహిళా మోర్చా నాయకులు





**చంపాపేట్ డివిజన్ వెలుతురు ఏప్రిల్ 26:**
భారతీయ జనతా పార్టీ చంపాపేట్ డివిజన్ లోని ఎస్ వి కాలనీ, భైర్మల్ గూడ, మాధవనగర్, వివిధ కాలనీ లలో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో మన అభ్యర్థి ఈటెల రాజేందర్ గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని అలాగే మన ప్రియతమ నేత ప్రధాని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో భారతదేశం ఎంతో అత్యున్నత స్థానానికి ఎదుగుతుందని వారి పథకాల గురించి వివరించి ప్రచారం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ మాహిళా మోర్చా అధ్యక్షురాలు రజిత, ప్రధాన కార్యదర్శి కవిత, నిరూపమ్ రెడ్డి, బిజెపి నాయకులు, మహిళా మోర్చా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# అసిస్టెంట్ ఇంజినీర్ పోస్టుల భర్తీ

## రాతపరీక్ష ఫలితాలు విడుదల చేసిన కమిషన్

**హైదరాబాద్,ఏప్రిల్26(వెలుతురు):** తెలంగాణలోని వివిధ ప్రభుత్వ విభాగాల్లో అసిస్టెంట్ ఇంజినీర్(ఏఈ) పోస్టుల భర్తీకి నిర్వహించిన రాతపరీక్ష ఫలితాలను సర్వీసక కమిషన్ విడుదల చేసింది. అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను అందుబాటులో ఉంచింది. రాతపరీక్షలో అభ్యర్థులు చూపిన ప్రతిభ ఆధారంగా జనరల్ ర్యాంకు జాబితాను టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. ఈ మేరకు కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్ ఒక ప్రకటనలో తెలిపారు. సర్టిఫికేట్ వెరిఫికేషన్‌కు ఎంపికైన అభ్యర్థుల జాబితాను త్వరలోనే వెల్లడించనున్నట్లు ఆయన తెలిపారు. తిరస్కరణకు గురైన లేదా అనర్హులైన అభ్యర్థుల




వివరాలను జనరల్ ర్యాంకింగ్ జాబితాలో పొందుపరచలేదని ఆయన వెల్లడించారు. తెలంగాణలో 833 అసిస్టెంట్ ఇంజినీర్, టెక్నికల్ ఆఫీసర్, జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి 2022, సెప్టెంబరు 12న టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. అభ్యర్థుల నుంచి సెప్టెంబరు 29 నుంచి అక్టోబరు 21 వరకు దరఖాస్తులు స్వీకరించారు. ఈ ఉద్యోగాల భర్తీకి 2023 అక్టోబరు 18, 19, 20 తేదీల్లో సివిల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగాల్లో అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ), టెక్నికల్ ఆఫీసర్ (టీవో), జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ (జేటీవో) ఉద్యోగాల భర్తీకి పరీక్షలు జరిగాయి. ఇక మెకానికల్ విభాగానికి అక్టోబరు 26న పరీక్ష నిర్వహించారు. ఇకపోతే తెలంగాణలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను ముందుగా నిర్ణయించిన షెడ్యూలు ప్రకారమే నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ పరీక్ష నిర్వహణకు ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష తేదీని టీఎస్‌పీఎస్సీ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిప్రకారం జూన్ 9న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించాల్సి ఉంది. పరీక్షకు సంబంధించిన హాల్‌టికెట్లు కూడా వచ్చే నెలాఖరులోగా విడుదల చేయాలని కమిషన్ అధికారులు భావిస్తున్నారు.

# శాంతికి విఘాతం కలిగిస్తున్న బిజెపి

## అభివృద్ధిని ఊరూరా చాటాలన్న వేముల

**నిజామాబాద్,ఏప్రిల్26(వెలుతురు):** దేశంలో మతం, కులం పేరిట కొందరు చిల్లర రాజకీయాలు చేస్తున్నారంటూ బిజెపిపై ఎమ్మెల్యే వేమల ప్రశాంత రెడ్డి మండిపడ్డారు. పదేళ్ల పాలనలో బిజెపి దేశానికి రాష్ట్రానికి చేసిందేమీ లేదని అన్నారు. పసుపుబోర్డుతో మోసం చేసిన అర్వింద్ మళ్లీ కొత్తగా ఏం చెబుతారని అన్నారు. అతన్ఇన నమ్మి మోసపోయిన రైతులు ముందుగా గుర్తించాలన్నారు. కెసిఆర్ చేసిన తెలంగాణ అభివృద్ధి ఇప్పుడు దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. బిజెపితో అందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉన్నదన్నారు. కొందరు మతం మీద, కొందరు కులంపేరు మీద చిల్లరమల్లర రాజకీయాలు కోసం ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశం అన్ని మతాలను, అన్నీ కులాలను సమాంతరంగా ఆదరించే గొప్ప సంస్కృతి మనదన్నారు. దేశంలో ఎన్నో పెద్ద రాష్ట్రాలున్నాయి. మహారాష్ట్ర, తమిళనాడు,



కర్నాటక, గుజరాత్‌లు ఎప్పటి నుంచో రాష్ట్రాలుగా ఉన్నాయ్. వాటన్నింటిని అధిగమించి రాష్ట్ర తలసరి ఆదాయంలో మనం దాటిపోయాం అన్నారు. సంపద సృష్టిస్తూ పేదలకు పంచుతూ వచ్చిన ఘనత కెసిఆర్‌దని అన్నారు. అయితే ఇవ్వాళ సాగు, తాగునీటికి కాంగ్రెస్ అపసోపాలు పడుతోందన్నారు. కట్టిన కాళేశ్వరాన్ని కూడా ఉపయోగించుకోలేక పోతున్నదని అన్నారు. గతంలో ఎటువంటి కరెంటు గోసలుండెనో తెలుసు. ఈ రోజు బ్రహ్మాండంగా 24 గంటలు కరెంటు అన్నిరంగాలకు ఇచ్చుకుంటున్నా మంటే అది కెసిఆర్ ఘనత అని అన్నారు. దానిని కూడా కాంగ్రెస్ సక్రమంగా చేపట్టడం లేదన్నారు. ధ్యానం పండించడంలో నెంబర్ వన్ స్థాయికి ఎదుగుతున్నాం అంటే సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలే అన్నారు. బిఆర్ఎస్‌కు తిరుగులేదని..మీరిచ్చే దీవెన, మీరిచ్చే ఆశీస్సులు.. బలంతో మళ్లీ కెసిఆర్ మీకు అండగా ఉండి పోరాడుతారని అన్నారు. దేశానికే తలమానికంగా ఉండేలా రాష్ట్రం ఇప్పుడు అద్వాన్నంగా తయారు అయ్యిందన్నారు. బిఆర్ఎస్ శ్రేణులు పార్టీని విజయ తీరానికి ముందుకు తీసుకుని వెళ్లాలని అన్నారు. కెసిఆర్ ప్రజా సంక్షేమంపై చర్చ చేయాలన్నారు.

# నేగాళ్లతో దోస్తానా..పార్టీల్లో చిందులు

## మంగళహాట్ డిఐపై కమిషనర్ వేటు

**హైదరాబాద్,ఏప్రిల్26(వెలుతురు):** నేరగాళ్లతో దోస్తీ చేసి, వారికి అండగా నిలవడమే కాకుండా, బర్త్‌డే పార్టీలో వారితో కలిసి చిందులేసిన మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డిపై వేటు పడింది. నేరస్థులతో కలిసి బర్త్‌డే పార్టీలో పాల్గొన్న వీడియోలు, ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి సస్పెండ్ చేశారు. గత ఏడాది కాలంగా మంగళ్‌హాట్ పోలీస్టేషన్‌లో డీఐగా పనిచేస్తున్న మహేందర్ రెడ్డిపై పలు అవినీతి ఆరోపణలు ఉన్నాయి. అతడు గ్యాంబ్లింగ్ హౌస్ నిర్వాహకులతో చెట్టాపట్టాలు, గంజాయి విక్రేతలు, సట్టా నిర్వాహకులు, రౌడీషీటర్లు, బెల్ట్ షాపుల నిర్వాహకులతో దోస్తీ పెట్టుకున్నాడు. మహేందర్‌రెడ్డి గంజాయి విక్రేతలతో స్నేహంగా ఉంటూ వారికి రక్షణగా ఉన్నాడన్న ఆరోపణలు కూడా వచ్చాయి. వీటికి బలం చేకూరేలా సదరు డీఐ మహేందర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు, పేకాట స్థావరంలో జరుపున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఉన్నతాధికారులు అంతర్గత విచారణ జరిపిన అనంతరం డీఐ మహేందర్‌రెడ్డిని సస్పెండ్ చేస్తూ సీపీ ఆదేశాలు జారీ చేశారు.

# ఇంతకు బిఆర్ఎస్ రద్దు చేస్తారా

## హరీష్ సవాల్‌పై బల్మూరి ఎదురు ప్రశ్న

**హైదరాబాద్,ఏప్రిల్26(వెలుతురు):** తెలంగాణ ఉద్యమ సమయంలో విద్యార్థుల మరణాలకు కారణమైన మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు కొత్త డ్రామాలతో వస్తున్నారని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ విమర్శించారు. గతంలో అనేక డ్రామాలకు ఆద్యుడు హరీష్ రావని అన్నారు. అలాంటి హరీష్ రావు అమరవీరుల స్థూపం వద్దకు వచ్చి మలినం చేశారని విమర్శించారు. హరీష్ రావు అమరుల స్తూపాన్ని అపవిత్రం చేశారని పసుపు నీళ్లతో శుద్ధి చేశారు. ఆగస్టు 15 లోగా రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చారని అన్నారు. రుణమాఫీ అమలు చేస్తే బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా అని సవాలు విసిరితే... హరీష్‌రావు తన రాజీనామా తో కొత్త డ్రామాకు తెర తీశారని మండిపడ్డారు. రూ. 2లక్షల రుణమాఫీకి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు బల్మూరి వెంకట్. ఆగస్టు 15 లోపు ఇచ్చిన మాట ప్రకారం హామీని నెరవేరుస్తామని చెప్పారు. తాను బాధ్యత తీసుకొని హరీష్ రావు రాజీనామాను ఆమోదించేలా చూస్తానన్నారు బల్మూరి వెంకట్.



# హార్వెస్టర్ కిందపడి ఓ వ్యక్తి మృతి

**మహబూబాబాద్,ఏప్రిల్26(వెలుతురు):** మహబూబాబా జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. హార్వెస్టర్ కిందపడి ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ విషాదకర సంఘటన మరిపెడ మండలంలోని గాలివారిగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వరి పంట కోస్తుండగా ప్రమాదవశాత్తు హార్వెస్టర్ కిందపడి గాలివారిగూడెం గ్రామ శివారు టిలావత్ తండాకు చెందిన టిలావత్ వెంకన్న(36) మృతి చెందాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. వెంకన్న మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ఛార్జిషీట్‌లో వైఎస్సార్ పేరు చేర్పించిందే జగన్

## పొన్నవోలుతో ఛార్జిషీటు వేయించింది నిజం కాదా

## వైఎస్ వ్యతిరేకులంతా జగన్ వెన్నంటే ఉన్నారు

## వైఎస్‌ను తిట్టిన వారే ఇప్పుడు నీకు చెల్లెమ్మలు

## మరోమారు ఘాటు విమర్శలు చేసిన వైఎస్ షర్మిల

**విజయవాడ,ఏప్రిల్ 26(వెలుతురు):** ఛార్జిషీట్‌లో వైఎస్సార్ పేరు చేర్పించింది మా అన్న జగన్ మోహన్ రెడ్డేనని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల సంచలన ప్రకటన చేశారు. తన తండ్రి పేరును స్వార్థం కోసం ఇరికించారని అన్నారు. ఇప్పటి వరకూ కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ పై జగన్ ఆరోపణలు చేస్తూ వస్తున్నారు. తాజాగా పులివెందులలో నామినేషన్ వేసిన సభలోనూ చనిపోయిన వైఎస్ఆర్ పేరును సోనియా చార్జిషీటులో పెట్టించారని జగన్ ఆరోపించారు. ఈ క్రమంలో ఎన్నికల ప్రచార సభల్లో కీలక వ్యాఖ్యలు చేశారు. అయితే వైఎస్ పేరును చార్జ్ షీట్ లో చేర్చలేదు .. ఇవ్వాళ అసలు విషయాలు చెప్తున్నానన్నారు. చేర్పించింది జగన్ మోహన్ రెడ్డి లాయర్ అని షర్మిల బాణం వేశారు. కేసు నుంచి జగన్ ను బయట పడేసేందుకు దివంగత వైఎస్ పేరును చార్జిషీట్ లో చేర్పించాడన్నారు. పొన్నవోలు సుధాకర్ రెడ్డి అనే లాయర్ తో హై కోర్టులో చేర్పించాడని.. పిటీషన్ వేసి మరి చేర్పించాడని ఆరోపించారు. ప్రతిఫలంగా అదే సుధాకర్ రెడ్డికి అడ్వకేట్ జనరల్ పదవి ఇచ్చాడని షర్మిల గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ పిటిషన్ వేసిన పొన్నవోలు సుధాకర్ రెడ్డి ఏ ఏజీగా ఉన్నారు. ఇది వాస్తవం కాదా జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. చూసుకుంటూ రాసిచ్చిన స్క్రిప్ట్ చదివేది జగన్ రెడ్డినేనన్నారు.మక్కీకి మక్కీ చదివేది జగన్ రెడ్డేనని మండిపడ్డారు. నేను వైఎస్ఆర్ బిడ్డను..నాకు మోకరిల్లె అవసరం లేదన్నారు. మీ కుక్క బిస్కెట్లు తిని ఎంతో మంది నాపై తప్పుడు ప్రచారం చేసినా పట్టించుకోలేదని గుర్తు చేశారు. బీజేపీ దగ్గర మోకరిల్లింది మీరు.. మోడీకి దత్తత పుత్రుడు జగన్ రెడ్డన్నారు. జగన్ రెడ్డి వైఎస్ వారసుడు కాదు...మోడీ వారసుడన్నారు. క్రైస్తవులను




చంపుతుంటే మోడికి మద్దతు పలికాడన్నారు. అయ్యా మీకు ఇవ్వాళ బందువులు ఎవరు అని ప్రశ్నించారు. మీకోసం పరితపించిన వాళ్ళు ఇవ్వాళ మీ వెనకా ముందు ఉన్నారో చూస్కోండి అని సలహా ఇచ్చారు. జగన్ రెడ్డితో చెల్లెల్లు ఎవరు లేరు.. వైఎస్‌ను తిట్టిన రోజా,రజినీ ఇప్పుడు జగన్ కి చెల్లెల్లు ..అసెంబ్లీ వేదికగా వైఎస్‌ను తిట్టిన వాళ్ళు ఈయనకు బంధువులు అని ఎద్దేవా చేశారు. మమ్మల్ని తిట్టిపోసే మీరు ఆలోచన చేసుకోవాలని షర్మిల సూచించారు. సౌభాగ్యమ్మ లెటర్ రాస్తే కనీసం స్పందన లేదన్నారు. హంతకులను రక్షిస్తూ వాళ్ళకే ఎంపీ టిక్కెట్లు ఇచ్చారన్నా?. వివేకా ప్రజా నాయకుడు అని గానీ ...వైఎస్‌కి తమ్ముడు అని ఎందుకు చెప్పలేదని ఆమె ప్రశ్నించారు. సంక్రాంతి వచ్చినప్పుడల్లా జాబ్ క్యాలెండర్ అన్నారని, ఏమైందని, ఐదు సంక్రాంతిలొచ్చాయని, కానీ జాబ్ క్యాలెండర్ రాలేదు కానీ కోడిపందేలు జరిగాయని ఎద్దేవా చేశారు. ఐదు సంవత్సరాలు ఉద్యోగాలు ఇవ్వకుండా ఇప్పుడు మేల్కొంటారా .. కుంభకర్ణుడైనా ఆరు నెలలకు లేస్తారని, జగన్ ప్రభుత్వం ఎందుకు మేల్కోలేదని షర్మల విమర్శలు గుప్పించారు. మూడు రాజధానులన్నారని, ఒక్కటీ లేకుండా చేశారని, ఎపి రాజధాని ఏదంటే చెప్పలేని పరిస్థితికి తీసుకొచ్చారని, మీ చేతిలో ఉన్న ఓటు అనే ఆయుధాన్ని సరైన వ్యక్తికి వేయాలని, జగన్‌ను నమ్మి గెలిపిస్తే నట్టేట ముంచుతారని షర్మిల విమర్శించారు. జగన్ పాలనలో రైతులంతా అప్పులపాల య్యారని, రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి అన్నారని, ఏమైందని, ఒక్క ఏడాదైనా రైతుల కోసం రూ.3 వేల కోట్ల పక్కన పెట్టారా? అని ప్రశ్నించారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకున్న పరిస్థితి లేదన్నారు. పూర్తి మద్యపాన నిషేధమన్నారని, సర్కారే మద్యం అమ్ముతోందని, నాసిరకం మద్యం తాగి కిడ్నీలు పాడైపోయి చనిపోతున్నారని, బటన్ నొక్కితే వచ్చేది వంద రూపాయిలు కానీ జగన్ లాక్కుంటుంది వెయ్యి రూపాయలు అని ఆమె మండిపడ్డారు.

# బిఆర్ఎస్ అభివృద్ధి చేసి చూపింది

## దాన్ని కొనసాగించడంలో కాంగ్రెస్ విఫలం

## బిజెపివి మాటలే తప్ప చేతల్లో శూన్యం

## మాజీమంత్రి నిరంజన్ రెడ్డి విమర్శలు

**వనపర్తి,ఏప్రిల్26(వెలుతురు):** రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తోన్న వారికి సరైన సమయంలో బుద్ధి చెబుతామని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఇప్పుడు కాలయాపన చేస్తోందిన అన్నారు. పంటలు ఎండిపోతున్నా.. మంచినీళ్లు దక్కక గొంతులు ఎండుతున్న పట్టింపు లేదన్నారు. తెలంగాణ వ్యతిరేకులు ఆది నుంచి కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ పునర్నిర్మాణాన్ని తాము గురుతర బాధ్యతగా భావిస్తున్నామని నిరంజన్ రెడ్డి తేల్చిచెప్పారు. ఆది నుంచి తెలంగాణకు అడ్డుపడి, కించపరిచే వాళ్ళు ఏ పార్టీలో ఉన్నా అదే రీతిని అవలంబిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణతో పోల్చితే ఏ రాష్ట్రం కూడా మన దరిదాపున లేదన్నారు. బిఆర్ఎస్ వట్టిమాటలు, గాలి మాటలు చెప్పే పార్టీ కాదన్నారు. దేశ ప్రధానిగా ఉన్న మోదీ.. ఆయన సొంత రాష్ట్రం గుజరాత్‌లో కూడా ఎక్కడా అభివృద్ధి కనిపించటం లేదని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో ఎక్కడ కనపడని వాళ్ళు ఇవాళ్ల అధికారం చేపట్టి, విమర్శలు చేస్తూ.. తిరుగుతున్నారని నిరంజన్ రెడ్డి ఎద్దేవా చేశారు. సభలు పెట్టి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇకపోతే దమ్ముంటే కేంద్రంలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో బిజెపి నేతలు లెక్కలు చెప్పాలన్నారు. గుజరాత్ ఏర్పడి 63 ఏళ్లయినా కరెంట్ కష్టాలున్నాయన్నారు. తొమ్మిదేండ్లలో తెలంగాణలో 24 గంటల విద్యుత్ అందించామని, అయితే దానిని కొనసాగించలేక కాంగ్రెస్ చతికిల పడిందని అన్నారు. కెసిఆర్ హయాంలో సంక్షేమం మీద అత్యధికంగా ఖర్చు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని స్పష్టం చేశారు. తెలంగాణలో అమలవుతు న్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి పథకాలు లేవని స్పష్టం చేశారు. ఆకర్షణీయ నినాదాలు ఇవ్వడంలో బీజేపీ ఫస్ట్ ఉంటుందని నిరంజన్ రెడ్డి విమర్శించారు. ఐటీ, పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణనే ముందుందన్నారు. పెట్టుబడుల ఉపసంహరణ పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేస్తున్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మడం ద్వారా రిజర్వేషన్లు అందక నష్టపోతున్నారని తెలిపారు. బీజేపీ నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. మేకిన్ ఇండియా అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు. దేశంలో 45 ఏండ్లలో ఎప్పుడూ లేనంతగా నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. 15 లక్షలకు పైగా కేంద్రంలో ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఇప్పటికైనా మోదీ ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ నేతలు కృష్ణా నదిలో వాటా ఇవ్వాలని యాత్ర చేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఏదైనా సాయం చేయాలని యాత్ర చేయాలి. రైతుబంధు, రైతుబీమా దేశ వ్యాప్తంగా అమలు చేయాలని యాత్ర చేయాలి. అంతేగాని చేసిన పనులను తక్కువగా చేసి విమర్శలు చేస్తే ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు.


# రేవంత్‌కు పాలన చేతగావడం లేదు

## అవగాహన లేకపోవడంతో నష్టం

## ఎన్నికల ప్రచారంలో మాజీమంత్రి మల్లారెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్26(వెలుతురు):** సీఎం రేవంత్‌రెడ్డితోపాటు మంత్రులకు రాష్ట్రాన్ని పరిపాలించడం చేతకావడం లేదని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మల్కాజ్‌గిరి నియోజకవర్గ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మెట్రోరైల్‌లో ప్రయాణించి వినూత్న ప్రచారం చేశారు. ఎల్‌బీనగర్ నుంచి కూకట్‌పల్లి వరకు మెట్రోరైల్‌లో ప్రయాణించారు.

ఆ తర్వాత ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ పదేళ్ల కేసీఆర్ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని అన్నారు. గడిచిన నాలుగు నెలల కాలంలోనే చెరువులు, పొలాలు ఎండిపోయాయని, మహిళలకు పింఛన్లు రావడంలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనతో రాష్ట్రంలో సునామి వచ్చినట్లు పరిస్థితులు మారిపోయాయని ఎద్దేవా చేశారు. పింఛన్లు, రైతుబంధు, రుణమాఫీ విషయంలో ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా రైతు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం మాటతప్పిందన్నారు. పార్లమెంట్‌లో ప్రశ్నించే సత్తా ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజ శేఖర్‌రెడ్డి, కేపీ వివేకానంద, మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీలు



బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి ప్రజలకు రేవంత్‌రెడ్డిపై నమ్మకం పోయిందని అన్నారు. స్థానికుడనైన తనకు ఓటువేసి గెలిపించాలని లక్ష్మారెడ్డి కోరారు. శంభీపూర్ రాజు, మల్లేశం, కంటోన్మెంట్ అభ్యర్థి నివేదిత, కూకట్‌పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# ఓటేసిన పలువురు ప్రముఖులు

## క్రికెటర్లు, నటులు, రాజకీయ నేతల ఓటు

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 26(వెలుతురు):** దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలరెండో దశ పోలింగ్ పూర్త య్యింది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా..పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించు కున్నారు. గతేడాది తీవ్రస్థాయి ఘర్షణలతో ఉక్కిరిబిక్కిరి అయిన మణిపుర్‌లోని పలు పోలింగ్ బూత్‌ల వద్ద భారీగా బలగాలను మోహరించారు. కేరళలోని అలప్పుళ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా



ఉన్న కేసీ వేణుగోపాల్ ఓటేశారు. మాజీ క్రికెటర్లు రాహుల్ ద్రవిడ్, అనిల్ కుంబ్లే బెంగళూరులో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ బెంగళూరులోని పోలింగ్ బూత్ వద్ద క్యూలో నిల్చొని ఓటు వేశారు. ప్రజలంతా ఎన్నికల పక్రియలో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. తిరువనంత పురం కాంగ్రెస్ అభ్యర్థి శశిథరూర్




లైన్‌లో నిల్చొని ఓటేశారు. మీరు నమ్మిన వ్యక్తిని ఎంచుకోవడం ముఖ్యమని, అందుకోసం ప్రతి ఒక్కరు పోలింగ్‌లో పాల్గొనాలని ఓటేసిన అనంతరం ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ అన్నారు. భాజపా బెంగళూరు సౌత్ అభ్యర్థి తేజస్వీ సూర్య, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి, ఆయన సతీమణి సుధా మూర్తి, కేంద్రమంత్రి, బెంగళూరు నార్త్ అభ్యర్థి శోభా కరంద్లాజె, విదేశాంగ శాఖ మాజీ కార్యదర్శి హర్ష వర్ధన్ శింగ్లా, రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ కుటుంబం, పశ్చిమ్ బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద్ బోస్, కేంద్రమంత్రి, జోధ్‌పుర్ అభ్యర్థి గజేంద్ర సింగ్ షెకావత్, భాజపా తిస్సూర్, పథనంథిట్ట అభ్యర్థులు సురేశ్ గోపి, అనిల్ ఆంటోనీ ఓటు వేశారు. 'చిరుత' బ్యూటీ నేహ శర్మ బిహార్‌లో, మలయాళీ నటుడు టొవినో థామస్ కేరళలో ఓటు హక్కు వినియోగించు కున్నారు.



# నాకు ప్రాణహాని ఉంది

## సిపికి ఫిర్యాదు చేసిన లక్ష్మీనారాయణ

**విశాఖపట్టణం,ఏప్రిల్ 26(వెలుతురు):** సీబీఐ మాజీ అధికారి, జైభారత్ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణ తనకు ప్రాణహాని ఉందంటూ పోలీసులకు ఫిర్యాదు చేయడం సంచలనంగా మారుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో తనకు ప్రాణహాని ఉందని విశాఖ సీపీకి శుక్రవారం ఫిర్యాదు చేశారు. తనను చంపేందుకు గాలి జనార్ధన్‌రెడ్డి అనుచరులు ప్లాన్ చేశారని ఆరోపించారు.

ఇది ఇలా ఉండగా జేడీ లక్ష్మీనారాయణ విశాఖ నార్త్ నుంచి జైభారత్ పార్టీ తరుపున అసెంబ్లీకి పోటీ చేస్తున్నారు. సీబీఐ జాయింట్ డైరెక్టర్‌గా పనిచేసిన కాలంలో ఓబుళాపురం మైనింగ్ కంపెనీ కేసులో గాలి జనార్ధన్‌రెడ్డిని, అక్రమ ఆస్తుల కేసులో జగన్‌ను, ఇతర కేసులో ఐఏఎస్ అధికారులను సైతం జైలుకు పంపిన అధికారుల్లో లక్ష్మీనారాయణ ఒకరు.





# రొయ్యల స్పెషల్స్

## గోంగూరతో రొయ్యల కూర

**కావలసినవి:**
రొయ్యలు: పావుకిలో, గోంగూర: 4 కట్టలు(సన్నవి), పచ్చిమిర్చి: 15, ఉల్లిపాయలు: రెండు, ఎండుకొబ్బరి పొడి: టీస్పూను, అల్లంవెల్లుల్లి: 2 టీస్పూన్లు, గరం మసాలా : టీస్పూను, కారం: టీస్పూను, పసుపు: అరటీస్పూను, కొత్తిమీర తురుము: టేబుల్‌స్పూను, ఉప్పు: తగినంత, నూనె: 4 టేబుల్‌స్పూన్లు,

**తయారుచేసే విధానం:**
బాణలిలో గోంగూర, సన్నగా చీల్చిన పచ్చిమిర్చి, ఉప్పు వేసి వేయించాలి. తరవాత మిక్సీలో వేసి ముద్దలా చేయాలి. మరో బాణలిలో నూనె వేసి కాగాక ఉల్లిముక్కలు వేసి వేగాక రొయ్యలు వేసి ఓ నిమిషం ఉడికించాలి. రొయ్యల్లోంచే నీరు వస్తుంది. ఉప్పు, కారం, పసుపు, అల్లంవెల్లుల్లి ముద్ద వేసి బాగా కలపాలి. నీరు సరిపోదు అనుకుంటే కొద్దిగా పోసి ఉడికించాలి. రొయ్యలు ఉడికిన తరవాత ఎండుకొబ్బరి, గరంమసాలా, కొత్తిమీర తురుము, గోంగూర ముద్ద వేసి బాగా కలిపి నూనె తేలేవరకూ ఉడికించి దించాలి.



## ప్రాన్స్ సాంబార్ మసాలా

**కావల్సినవి:**
నూనె నాలుగుటేబుల్‌స్పూన్లు, ఉల్లిపాయలు నాలుగు, కొబ్బరి తురుము పావుకప్పు, వెల్లుల్లి ముద్ద టేబుల్‌స్పూను, టొమాటోలు ఆరు, జీలకర్రపొడి చెంచా, పసుపు చిటికెడు, కారం చెంచా,సాంబార్ మసాలా చెంచా, నీళ్లు కప్పు, వెనిగర్ చెంచా, చక్కెర టేబుల్‌స్పూను, కొత్తిమీర కట్ట, ఉప్పు తగినంత.



**తయారీ:**
ముందుగా బాణలిలో నూనె వేడిచేసి ఉల్లిపాయ ముక్కలు వేయించాలి. అవి వేగాక వెల్లుల్లి ముద్ద వేయాలి. రెండు నిమిషాల తరవాత కొబ్బరి ముద్ద వేయించాలి. కొబ్బరి పచ్చివాసన పోయాక కాసిని నీళ్లు చల్లాలి. అందులో టొమాటో ముక్కలూ, తగినంత ఉప్పూ, జీలకర్రపొడి, పసుపు, కారం, సాంబార్ మసాలా వేసేయాలి. కొన్ని నిమిషాలకు ఇది గ్రేవీలా తయారవుతుంది. అప్పుడు శుభ్రం చేసిన రొయ్యలూ, నీళ్లూ, చక్కెరా, వెనిగర్ వేసి బాగా కలపాలి. రొయ్యలు ఉడికి ఇది గ్రేవీలా తయారయ్యాక కొత్తిమీర చల్లి దింపేస్తే సరిపోతుంది.

## చింతచిగురు రొయ్యల కూర

**కావల్సినవి:**
చింత చిగురు కప్పు, కాస్త పెద్ద రొయ్యలు పావుకిలో, ధనియాల పొడి చెంచా, జీలకర్రపొడి అరచెంచా, ఉల్లిపాయ ఒకటి, కొత్తిమీర కట్ట, వెల్లుల్లి రేకలు ఐదారు, నూనె మూడు టేబుల్‌స్పూన్లు, గసగసాల పొడి చెంచా, దాల్చిన చెక్కపొడి అరచెంచా, అల్లం వెల్లులి పేస్టు చెంచా, పసుపు చిటికెడు, ఉప్పు తగినంత, పచ్చిమిర్చి ఐదు, కారం చెంచా.



**తయారీ:**
ముందుగా రొయ్యలని శుభ్రం చేసి పెట్టుకుని అందులో పసుపూ, కొద్దిగా ఉప్పూ, సగం అల్లంవెల్లుల్లి పేస్టు వేసి వాటికి పట్టేట్టుగా కలిపి పెట్టుకోవాలి. ఇప్పుడు కడాయిలో నూనె వేసి అది వేడెక్కాక తరిగిన ఉల్లిపాయముక్కలూ, పచ్చిమిర్చీ వేసి దోరగా వేయించుకోవాలి. ఉల్లిపాయ ముక్కలు వేగాక అందులో రొయ్యలు కూడా వేయాలి. పచ్చివాసన పోయేవరకూ వేయించి అప్పుడు మూత పెట్టి మరికాస్త సేపు మగ్గనివ్వాలి. ఇప్పుడు చింతచిగురుని అరచేతుల్లో వేసి బాగా నలిపితే పొడిలా తయారవుతుంది. దీన్ని రొయ్యల్లో వేసి మిగిలిన అల్లంవెల్లుల్లి పేస్టూ, వెల్లుల్లిరేకలూ చేర్చాలి. తర్వాత ఉప్పూ, కారం, గసగసాలపొడీ, జీలకర్రపొడి, దాల్చిన చెక్కపొడి, ధనియాలపొడి వేసుకోవాలి. అవన్నీ వేసి బాగా కలిపిన తర్వాత కాసిని నీళ్లు పోసి మూతపెట్టేయాలి. ఇందులో ప్రత్యేకించి మసాలా వేయాల్సిన అవసరం లేదు. కూర దగ్గరకు వచ్చిన తర్వాత దింపేసి, కొత్తిమీరతో అలంకరిస్తే చాలు.

## రొయ్యల కిచిడీ

**కావల్సినవి:**
శుభ్రం చేసి, కారం, ఉప్పు పట్టించిన రొయ్యలు కప్పు, పసుపు అరచెంచా, సాంబార్ పొడి చెంచా, పచ్చిమిర్చి తరుగు చెంచా, అల్లం వెల్లుల్లి పేస్టు చెంచా, ఉప్పు తగినంత, కరివేపాకు రెబ్బలు రెండు, టొమాటో, బంగాళాదుంప ఒక్కోటి చొప్పున, కొబ్బరితురుము రెండు చెంచాలు, ఉల్లిపాయలు రెండు, బియ్యం రెండుకప్పులు, నానబెట్టిన పెసరపప్పు టేబుల్‌స్పూను, మినప్పప్పు టేబుల్‌స్పూను(నానబెట్టుకోవాలి), నెయ్యి రెండు టేబుల్‌స్పూన్లు.



**తయారీ:**
కుక్కర్‌ని పొయ్యిమీద పెట్టి నెయ్యి వేయాలి. అది కరిగాక ఉల్లిపాయముక్కలు వేయించాలి. అవి వేగాక పచ్చిమిర్చి తరుగూ, అల్లంవెల్లుల్లి ముద్ద, టొమాటో ముక్కలూ, కరివేపాకు రెబ్బలూ, కొబ్బరితురుమూ, బంగాళాదుంప ముక్కలూ, రొయ్యలు వేయాలి. రొయ్యలు కొద్దిగా వేగాయనుకున్నాక కడిగిన బియ్యం, పెసరపప్పు, మినప్పప్పు, తగినంత ఉప్పూ, పసుపూ, సాంబార్‌పొడి, నాలుగున్నర కప్పుల నీళ్లు పోసి మూత పెట్టేయాలి. మూడు కూతలు వచ్చాక దింపేస్తే చాలు.

# వంటకు నియమాలున్నాయి

- స్త్రీలు వంటచేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకొంటే ఇంటిలోని వారంతా ఆరోగ్యంగా ఉంటారు.
- పప్పుదినుసుల్ని, కూరగాయల్ని వాడేదానికి ముందు, ఉడికించిన తర్వాత సరైన పద్ధతులు పాటించి పోషక పదార్థాలు నష్టపోకుండా జాగ్రత్త పడాలి.
- వంట చేయబోయే ముందు చేతుల్ని శుభ్రంగా కడుక్కోవాలి. చేతిని తుడుచుకోడానికి మంచిగుడ్డ కాని నాప్‌కిన్ గాని వాడాలి.
- కూరలు తరగటానికి ఉపయోగించే చాకు, కత్తిపీట వంటి వాటిని కడిగిన తర్వాతే వాడాలి.
- ఆకుకూరలనూ, కాయగూరలనూ కూడా తరిగే ముందు కడగాలి.చి వంట పాత్రలను మంచినీటితో కడిగిన తర్వాతే వాటిని వాడాలి.



- పదార్థాలని ఉడికించేటప్పుడు వాటికి తగినన్ని నీళ్ళు మాత్రమే పోయాలి. ఎక్కువ నీళ్ళు పోస్తే దాంట్లోని పోషకాలు నశిస్తాయి.
- ఆవిరి మీద ఉడికించిన (లేక కుక్కరులో వండిన) పదార్థాల్లో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయి.
- పదార్థాల్ని ఏవిధంగా ఉడకబెట్టినా వాటిపై తప్పక మూతలు ఉండాలి.
- ఆకు కూరలలో గడ్డి, పీచు మొదలైనవి లేకుండా చూడాలి. ఒక్కొక్కసారి ఆకుల వెనుక వైపున పురుగు గుడ్లు కూడా ఉంటాయి. అందుకే వాటిని చాలా జాగ్రత్తగా కడగాలి.
- వంటయింట్లోకి గాలి, వెలుతురు బాగారావాలి. తలుపు లెప్పుడూ మూసి ఉంచకండి. మూసి ఉంచినట్లైతే ఒక విధమైన వాసన వస్తుంది. బొద్దింకలు, సాలీళ్ళు మొదలైన క్రిములెన్నో చేరతాయి.
- వంట ఇంటిలో తడి బూజులు లేకుండా చూసుకోవాలి.
- కిచెన్‌లో రాత్రి పూట ఒక చిన్న బల్బును వేసి ఉంచితే బొద్దింకలు, పురుగులు చేరవు.
- పప్పులు కడిగిన నీళ్ళు, కూరలు ఉడికించిన నీళ్ళు సింక్‌లో పోస్తే వెంటనే మంచినీరు పోసి కడగాలి. తర్వాత కొద్దిగా డెటాల్ నీళ్ళను గాని, ఫినాయిల్ కలిపిన నీళ్ళుగాని పోస్తే మురికి వాసన ఉండదు.
- కిచెన్‌లో వంటచేసే చోటును (లేదా స్టౌ పెట్టే గట్టును) సింక్‌ను తరచుగా డెటాల్‌తో కడుగుతుండాలి.
- ఒక అరబకెట్ నీళ్ళలో 2, 3 చుక్కలు డెటాల్ వేస్తే చాలు. ఫినాయిల్ వాసన కిట్టనివారికి ఇది మంచిది.
- కూరలు తరిగేటప్పుడు వచ్చిన పై పొట్టు (లేక పెచ్చులు) ఆకుకూరల మొదళ్ళు వెంటనే తీసుకెళ్ళి డస్ట్‌బిన్‌లో వేస్తుండాలి.
- వెట్‌గ్రైండర్, మిక్సీజార్‌లను వాడిన వెంటనే కడిగి శుభ్రపరచాలి.
- సింక్‌లో కలరాఉండలు వేసి ఉంచితే పురుగులు,బొద్దింకలు రావు.
- మీ పెంపుడు జంతువుల్ని ఎప్పుడూ వంటగదిలోకి రానీయకండి. గ్యాస్ స్టవ్ గురించి జాగ్రత్తలుచి గ్యాస్ స్టవ్‌ని నేలకు రెండున్నర అడుగుల ఎత్తైన బల్లపై గాని అరుగుపై గాని పెట్టి ఉంచాలి.చి స్టవ్‌కు క్రిందుగా రెండు అడుగుల దూరంలో సిలెండర్ అమర్చుకోవాలి.
- సిలెండర్‌ను ఎప్పుడూ నిటారుగా నిలబెట్టే ఉంచాలి. అంతేగాని ఏటవాలుగా గాని , అడ్డంగా గాని పెట్టకూడదు.
- గ్యాస్ స్టవ్‌ని లైటర్‌తోనే వెలిగించడం మంచిది. అగ్గి పెట్టెవద్దు.
- గ్యాస్ స్టవ్ దగ్గర్లో పెట్రోలు, కిర్సనాయిల్ లాంటి మండే పదార్థాలేమీ ఉండకూడదు. కొద్దిపాటి వేడికే అవి అంటుకొంటాయి. కనుక చాలా ప్రమాదం.
- స్టవ్ బర్నర్ స్విచ్‌లను కట్టివేసి రెగ్యులేటర్ కూడా కట్టివేయాలి. అప్పుడు గ్యాస్ లీకేజీకి అవకాశం ఉండదు.
- మీరు వంటిల్లు తెరిచేసరికి గ్యాస్ వాసన వస్తోంటే అగ్గిపుల్ల వెలిగించడం, లైట్ స్విచ్ వేయడం చేయకండి. కిటికీలూ, తలుపులూ అన్నీ తెరచి మెకానిక్ ను పిలవండి. - గ్యాస్ స్టవ్ వెలిగించమనో, ఆర్పివేయమనో పిల్లలని పురమాయించకండి. అసలు పిల్లల్ని స్టవ్ సమీపంలోకే రానివ్వవద్దు. - వంటచేసేటప్పుడు ఎప్పుడూ కాటన్ బట్టలే ధరించండి. - గ్యాస్ స్టవ్ మీదనుండి పాత్రలను, మూకుడు, మొదలైన వాటిని దింపడానికి పట్టకారు ఉపయోగించండి.

# తాపాన్ని తగ్గించే ఫ్రూట్ యోగర్ట్

ఎండలు మండిపోతున్నాయ్. అలా అరగంట బయటికి వెళ్లొస్తే చాలు... ఒంట్లో సగం నీరు బయటికిపోతున్నట్టే అనిపిస్తుంది. అందుకే సమ్మర్ సీజన్లో తీసుకోవాల్సిన ఆహారం వేరే ఉంటుంది. ఒంటికి చల్లదనాన్ని అందించే ఆహారాన్ని తీసుకోవాలి. ఇదిగో ఈ ఫ్రూట్ యోగర్ట్ చేసుకుని తినండి.

**కావాల్సిన పదార్థాలు**
పుచ్చాకయ ముక్కలు రెండు కప్పులు, పెరుగు (చిక్కనిది) ఒక కప్పు, చక్కెర రెండు టీస్పూనులు, తేనె ఒక టేబుల్ స్పూను, కండెన్స్ డ్ మిల్క్ క్రీమ్ రెండు టీస్పూనులు, నిమ్మరసం అర టీస్పూను

**తయారుచేసే విధానం:**
పుచ్చకాయల గింజలు తీసేసి ముక్కలు కోసుకోవాలి. మరీ చిన్నవి, పెద్దవి కాకుండా మీడియం సైజులో ఉండాలి ముక్కలు. వాటిని ప్లాస్టిక్ కవర్ లో వేసి డీప్ ఫ్రిజ్ లో రాత్రంతా పెట్టాలి. అవి మంచుముక్కల్లా ఫ్రీజ్ అవుతాయి. ఇప్పుడు మిక్సీ గిన్నెలో ఈ పుచ్చకాయ ముక్కలు, పంచదార, మిల్క్ క్రీమ్, పంచదార, నిమ్మరసం వేసి బాగా తిప్పాలి. మెత్తటి పేస్టులా అవుతుంది. దీనిని తీసి ఒక గిన్నెలో వేసి డీఫ్రీజ్ లో గంటసేపు ఉంచాలి. ఆతరువాత మళ్లీ బయటికి తీసి మిక్సీలో వేయాలి. ఆ పేస్టు ఇంకా మృదువుగా అవుతుంది. దానిని గిన్నెలో వేసి మళ్లీ డీప్ ఫ్రిజ్ లో పెట్టాలి. ఇలా రెండు మూడు సార్లు ఫ్రిజ్ లో పెట్టి తీసి, మిక్సీ వేసి ఇలా చేస్తుంటే అది ఐస్ క్రీములా తయారవుతుంది. అంతే ఫ్రూట్ యోగర్ట్ సిద్ధమైనట్టే. దానిలో చిన్న పండ్ల ముక్కలు వేసుకుని తింటే భలే టేస్టీగా ఉంటుంది.



# 'కందిపొడి' రుచికి ఫిదా అవ్వాల్సిందే..!

తినడానికి ఎన్ని రకాల పదార్థాలున్నా... వాటిలో కొన్నింటిని తింటే మాత్రం మళ్లీ మళ్లీ తినాలనే అనుభూతి కలుగుతూ ఉంటుంది. ఆ కోవకు చెందిందే మన తెలుగు వంటకం 'కంది పొడి'. ప్రతి ఒక్కరు ఎంతో ఆస్వాదిస్తూ తినగలిగే వాటిల్లో ఇదీ ఒకటి. వేడివేడి అన్నంలో కందిపొడి కలిపి అందులో కాస్త నెయ్యివేసి తింటే ఆ రుచి వర్ణించలేనిది.... మరెందుకు ఆలస్యం 'ఆంధ్ర స్పెషల్ కంది పొడి'ని వెంటనే చేసేద్దాం...

కందిపొడి తయారీకి కావాల్సిన పదార్థాలు...
కందిపప్పు కప్పు, పుట్నాల పప్పు కప్పు, మిరపకాయలు 10 నుంచి 12, జీలకర్ర 3 టీ స్పూన్లు, మెంతులు అర స్పూను, వెల్లుల్లి 10, ఉప్పు సరిపడినంత, కరివేపాకు సరిపడినంత, ఇంగువ కొంచెం.

**తయారీ విధానం...**

* పొయ్యిమీద బాణలి పెట్టి మొదట కందిపప్పును, కాసేపటి తర్వాత పుట్నాల పప్పును వేసి చక్కగా వేయించి పక్కన పెట్టుకోవాలి.

* బాణలిలో స్పూన్ నూనె వేసి..అందులో జీలకర్ర, ఎండుమిర్చి, మెంతులు, కరివేపాకు.. చివరగా వెల్లుల్లి వేసి వేయించుకోవాలి. సన్నని మంట మీద మాత్రమే వేయించుకోవాలి. మాడిపోకుండా జాగ్రత్తగా చూసుకోవాలి.

* బాగా వేగాక ఈ మిశ్రమాన్ని మిక్సీ జార్‌లో వేసి..సరిపడా ఉప్పు, కొంచెం ఇంగువ వేసి మరీ మెత్తగా కాకుండా మిక్సీ చేసుకోవాలి.

* తర్వాత ఈ మిశ్రమానికి వేయించుకుని పెట్టుకున్న కందిపప్పు, పుట్నాల పప్పు జతచేసి పొడిగా అయ్యేవరకు మిక్సీ చేసుకోవాలి.

* కందిపప్పుతోపాటు, కందులు కూడా కలిపి వాడితే మరింత రుచిని ఆస్వాదిస్తారు.





* ఈ పొడిని ఇడ్లీతోపాటు ఇతర టిఫిన్లతో కలిపి తింటే చాలా రుచిగా ఉంటుంది.

గమనిక: కందులు, మెంతులు అదనపు రుచికోసం వినియోగించవచ్చు.

**కందిపొడి అన్నం...**
బాణలిలో రెండు లేదా మూడు స్పూన్ల నెయ్యివేసి, అందులో కరివేపాకు వేసి వేయించుకోవాలి. తర్వాత పైన తయారు చేసి పెట్టుకున్న కందిపొడిని నెయ్యిలో వేసి బాగా కలపాలి. తర్వాత అన్నం వేసుకుని కందిపొడి సరిగా కలిసేవరకు కలుపుకోవాలి. పొయ్యి ఆర్పివేసి... కొద్ది సేపటి తర్వాత తింటే రుచికరమైన కందిపొడి అన్నం తిన్న అనుభూతి మీ సొంతం.



# ఫహాద్ ఫాసిల్ క్రేజ్‌కు మాలీవుడ్ బాక్సాఫీస్ షేక్

కొంతకాలంగా ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో మాలీవుడ్ సినిమాలు టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాయని తెలిసిందే. తాజాగా పాపులర్ మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ నటించిన తాజా చిత్రం ఆవేశం మరోసారి వార్తల్లో నిలిచింది. యాక్షన్ కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో రోమాంచం ఫేం జీతూ మాధవన్ డైరెక్షన్‌లో తెరకెక్కిన ఈ మూవీ విడుదలైన తొలి రోజు నుంచి పాజిటివ్ టాక్‌తో స్ట్రీనింగ్ అవుతూ.. నిర్మాతలకు కాసుల వర్షం కురిపిస్తోంది. ఈ చిత్రం గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు గ్రాస్ సాధించిన మాలీవుడ్ మూవీగా నిలిచింది. మరోవైపు కేరళ బాక్సాఫీస్ వద్ద రూ.50 కోట్ల గ్రాస్ సాధించి అరుదైన మైల్‌స్టోన్‌కు చేరుకుని టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. పులిమురుగన్, బాహుబలి 2, లూసిఫర్, కేజీఎఫ్ 2, జైలర్, ఆర్‌డీఎక్స్, లియో, ప్రేమలు, మంజుమ్మెల్ బాయ్స్, ది గోట్‌లైఫ్ సినిమాల తర్వాత ఈ మైల్‌స్టోన్ చేరుకున్న 12వ సినిమాగా ఆవేశం రికార్డుల్లోకెక్కింది. మొత్తానికి ఫహద్ ఫాసిల్ క్రేజ్‌కు మాలీవుడ్ బాక్సాఫీస్ షేక్ అవుతుండటంతో అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోతున్నాయి. 2024 మొదటి త్రైమాసికంలో మాలీవుడ్ నుంచి ప్రేమలు, మంజుమ్మెల్ బాయ్స్, సినిమాలు 100 కోట్ల క్లబ్‌లో ఎంట్రీ ఇచ్చాయని తెలిసిందే. తాజాగా ఆవేశం కూడా ఈ జాబితాలో చేరిపోయింది. ఈ చిత్రాన్ని నజ్రియా నజీమ్ నిర్మించడం విశేషం. ఫహద్ ఫాసిల్ ప్రస్తుతం తెలుగు పాన్ ఇండియా ప్రాజెక్ట్ పుష్ప ది రూల్‌లో నటిస్తున్నాడు. పుష్ప ది రైజ్‌లో ఒకటి తగ్గింది.. అంటూ తనదైన మ్యానరిజంతో అలరించాడు

# మమ్ముట్టి నటన అద్భుతం: విద్యాబాలన్





మమ్ముట్టి ప్రధాన పాత్రలో నటించిన 'కాదల్.. ది కోర్' ను ఉద్దేశించి నటి విద్యాబాలన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ చిత్రం తనకెంతో నచ్చిందన్నారు. 'ఈ మధ్యకాలంలో నేను ఎక్కువగా మలయాళీ చిత్రాలు చూస్తున్నా. మోహన్‌లాల్ సినిమాలంటే నాకెంతో ఇష్టం. ఆయన చిత్రాల్లో కామెడీ టైమింగ్ బాగుంటుంది. ఇటీవల నేను మమ్ముట్టి యాక్ట్ చేసిన 'కాదల్ ది కోర్' చూశా. ఆయన అద్భుతంగా నటించారు. సినిమా చూసిన తర్వాత దుల్కర్ సల్మాన్‌కు మెసేజ్ పంపించా. ఆ సినిమా నాకెంతో నచ్చిందని చెప్పా. నా సందేశాన్ని మమ్ముట్టికి చేరవేయమన్నా. బాలీవుడ్‌లో ఎంతోమంది స్టార్ హీరోలు ఉన్నప్పటికీ దురదృష్టవశాత్తూ ఇలాంటి చిత్రంలో యాక్ట్ చేయడానికి ఎవరూ ఆసక్తి చూపించరు' అని అన్నారు. అనంతరం ఆమె 'డర్టీ పిక్చర్'పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'స్మోకింగ్ ఎలా చేయాలో నాకు తెలుసు. కానీ ఎప్పుడూ దాని జోలికి వెళ్లలేదు. 'డర్టీ పిక్చర్' తర్వాత స్మోకింగ్ అలవాటుగా మారింది. కొన్ని రోజులపాటు దానిని కొనసాగించా. దానివల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయని అర్థమైంది. దాంతో దానిని దూరం పెట్టా' అని చెప్పారు.



# శివభక్తురాలిగా తమన్నా

సంపత్ నంది కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా చిత్రం ఓదెల 2 . మిల్కీ బ్యూటీ తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తోంది. అశోక్ తేజ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే మేకర్స్ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఓం నమ: శివాయ.. అంటూ తమన్నా శివశక్తి లుక్ షేర్ చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో తమన్నా మహదేవ్‌కు పరమభక్తురాలిగా, ఓదెల సద్గుణ రక్షకురాలిగా కనిపించనుందని తెలియజేశారు. ఓదెల ప్రపంచం నుండి శివశక్తికి సంబంధించిన ఎక్జయిటింగ్ న్యూస్ రాబోతుందని ప్రకటించారని తెలిసిందే. తాజాగా తమన్నా శివశక్తి రూపంలోకి ఎలా మారిందని తెలియజేస్తూ..మేకింగ్ వీడియోను రిలీజ్ చేశారు మేకర్స్. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతూ.. సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఓదెల 2 సెకండ్ షెడ్యూల్ షూట్ మొదలైంది. ఓదెల 2 చిత్రంలో వశిష్ఠ ఎన్ సింహా, హరిప్రియ ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సంపత్ నంది టీమ్ వర్క్స్ బ్యానర్, మధు క్రియేషన్స్‌పై తెరకెక్కిస్తున్నారు. కాంతార చిత్రానికి గూస్‌బంప్స్ తెప్పించే మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సమకూర్చిన అజనీష్ లోక్‌నాథ్ ఈ మూవీకి సంగీతం అందిస్తుండటంతో అంచనాలు భారీగా నెలకొన్నాయి. ఓదెల 2 షూటింగ్‌ను ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం కాశీలో మొదలుపెట్టారని తెలిసిందే. ఈ ఫొటోలు ఇప్పటికే ఆన్‌లైన్‌లో హల్ చల్ చేస్తున్నాయి.





# పెళ్లినాటి గౌనుకు కొత్త అందాలు


## సమంత క్రేజీ నిర్ణయం

స్టార్ నటి సమంత గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన అందం, అభినయంతో కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్న సామ్ తెలుగు, తమిళం, హిందీ భాషల్లో నటించి టాప్ హీరోయిన్‌గా ఎదిగింది. కాగా, గత కొన్ని రోజులగా మయోసైటిస్ కారణంగా సామ్ సినిమాలకు కాస్త బ్రేక్ తీసుకుంది. కానీ, సోషల్ మీడియా వేదికగా మాత్రం తరచూ అభిమానులతో టచ్‌లోనే ఉంటూ వ్యక్తిగత విషయాలను షేర్ చేసుకుంటోంది. తన పెళ్లినాటి గౌనును రీమోడలింగ్ చేయించి ఓ అవార్డు కార్యక్రమంలో ధరించింది. ప్రస్తుతం సామ్ నిర్ణయం చర్చనీయాంశ మవుతోంది. సమంత 2017లో నాగచైతన్యను ప్రేమ వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే, పెళ్లైన నాలుగేళ్లకే వీరు విడిపోయారు. ఇక అప్పుడు వీరి వివాహం హిందూ, క్రిస్టియన్ సంప్రదాయాల్లో జరిగింది. క్రైస్తవ పద్ధతిలో జరిగిన వివాహానికి ప్రత్యేకంగా వైట్ గౌన్‌ను సామ్ డిజైన్ చేయించుకుంది. ఆ గౌనును ఇప్పుడు బ్లాక్ కాక్‌టైల్ స్ట్రాప్‌లెస్ గౌనుగా మార్చేసింది. ముంబై వేదికగా జరిగిన 'ఎల్లే సస్టైనబిలిటీ అవార్డుల' కార్యక్రమంలో ఆ బ్లాక్ గౌనును ధరించి స్టేజ్‌పై మెరిసింది.
ఇందుకు సంబంధించిన ఫొటోలను సామ్ తన ఇన్‌స్టా ఖాతాలో షేర్ చేసింది. తనకెంతో ఇష్టమైన గౌనును రీమోడలింగ్ చేయించి ఈ కార్యక్రమం కోసం ఉపయోగించినట్లు తెలిపింది. తన అలవాట్లను మార్చుకోవడం, జీవనశైలిని మరింత స్థిరంగా చేసుకోవడంలో పాత దుస్తులను రీమోడలింగ్ చేయించడం కూడా ఒకటని పేర్కొంది. ప్రస్తుతం ఈ ఫొటోలు తెగ వైరల్ అవుతున్నాయి.



# షాహిద్‌ను డైరెక్ట్ చేయనున్న వంశీపైడిపల్లి

బాలీవుడ్ నటుడు షాహిద్ కపూర్ తెలుగు దర్శకులతో సినిమాలు ప్లాన్ చేస్తున్నాడు. ఇప్పటికే షాహిద్ కపూర్ సందీప్ రెడ్డి వంగాతో 'కబీర్ సింగ్', గౌతమ్ తిన్ననూరితో 'జెర్సీ' చేశాడు. ఈ రెండు సినిమాలు తెలుగు రీమేక్ లే కావడం విశేషం. వాటిలో 'కబీర్ సింగ్' బ్లాక్ బస్టర్ గా నిలవగా.. 'జెర్సీ' మాత్రం విమర్శకుల ప్రశంసలు అందుకున్నప్పటికీ, బాక్సాఫీస్ దగ్గర ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. అయితే ఈ సినిమాల అనంతరం షాహిద్ మరో టాలీవుడ్ దర్శకుడిని లైన్‌లో పెట్టినట్లు తెలుస్తుంది. 'బృందావనం, 'ఎవడు', 'మహర్షి, 'వారసుడు' సినిమాలతో బ్లాక్ బస్టర్‌లు అందుకున్న వంశీ పైడిపల్లి తో షాహిద్ తన నెక్స్ట్ మూవీ చేయబోతున్నట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించి



షాహిద్‌తో సంప్రదింపులు జరుపగా ఓకే చెప్పినట్లు తెలుస్తుంది. పాన్ ఇండియా మూవీగా రూపొందనున్న ఈ చిత్రానికి దిల్ రాజ్ నిర్మాతగా వ్యవహరించనున్నట్లు సమాచారం. ఇక ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.




# అంచనాలను తలకిందులు చేసిన రత్నం

దర్శకుడు హరి సినిమా అనగానే యాక్షన్ ప్రియులు ఉత్సాహంగా ఎదురు చూస్తుంటారు. 'సింగం' సినిమాలతో ఆయన చూపించిన ప్రభావం అలాంటిది. విశాల్‌తో ఆయన చేసిన 'భరణి', 'పూజ' సినిమాలు కూడా మంచి విజయాల్ని సొంతం చేసుకున్నాయి. కొంత విరామం తర్వత ఈ కలయికలో రూపుదిద్దుకున్న చిత్రమే.. 'రత్నం'. ప్రేక్షకుల్లో మంచి అంచనాల్ని సృష్టించి... ప్రచార చిత్రాలతో ఆసక్తిని రేకెత్తించిన ఈ సినిమా విడుదల అయ్యింది. తమిళనాడు, ఆంధ్ర సరిహద్దుల్లో సాగే కథ ఇది. లక్ష్యం కోసం హత్యలు చేయడానికైనా వెనకాడని యువకుడు రత్నం (విశాల్). తాను మావయ్య అని పిలుచుకునే ఎమ్మెల్యే పన్నీర్‌స్వామి(సముద్రఖని) అండతో అప్పుడప్పుడూ చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకుంటూ పనులు చక్కబెడుతుంటాడు. పోలీసులకి సగం సమస్యల్ని తగ్గిస్తుంటాడు. ఎమ్మెల్యేకి కుడి భుజంలాంటి రత్నం జీవితంలో ఎన్నో కల్లోలాలు. చిన్నప్పుడే తల్లి రంగనాయకి పోలీస్‌స్టేషన్‌లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంటుంది. అతని బాల్యం కొంతకాలం జైల్లో గడుస్తుంది. అలాంటి రత్నం జీవితంలోకి మల్లిక (ప్రియభవానీ శంకర్) వచ్చాక కొత్త పరిణామాలు చోటు చేసుకుంటాయి. తమిళనాడులోని తిరుత్తణిని అడ్డాగా చేసుకుని ఎన్నెన్నో అరాచకాలకు పాల్పడుతుంటారు లింగం బ్రదర్స్ (మురళీశర్మ, హరీష్ పేరడి). వాళ్లే మల్లికపై హత్యాయత్నం చేయగా, రత్నం కాపాడతాడు. ఇంతకీ మల్లిక ఎవరు?ఆమెని లింగం బ్రదర్స్ చంపాలనుకోవడానికి కారణం ఏమిటి?మల్లికని కాపాడేందుకు రత్నం ఏం చేశాడు? అసలు రత్నం తల్లి రంగనాయకి పోలీస్‌స్టేషన్‌లో ఎందుకు ఆత్మహత్య చేసుకుందన్నదే కథ. హరి సినిమా అంటేనే ఫక్తు మాస్ కథ, వీరోచితమైన పోరాటాలు, పరుగులు పెట్టే సన్నివేశాలే గుర్తొస్తాయి. ఇక విశాల్‌తో ఆయన జట్టు కట్టారంటే ఆ కథ, కథనాలు ఎలా ఉంటాయో ప్రేక్షకులు ముందే ఓ అంచనాకొస్తారు. ఆ ఇద్దరి కలయికలో ఇదివరకు వచ్చిన సినిమాలు అలాంటివి. అదే టెంప్లేట్‌తో సాగే కథతోనే... మాస్, యాక్షన్, సెంటిమెంట్ అంశాల్ని ఇంకాస్త అప్‌గ్రేడ్ చేస్తూ ఈ సినిమాని మలిచారు దర్శకుడు హరి. 90వ దశకంతో కథని మొదలుపెడుతూ, ఆరంభ సన్నివేశాలతో పాత్రల్ని పరిచయం చేశారు. ఆ పని పూర్తయ్యాక అసలు సిసలు హరి మార్క్ సన్నివేశాలు షురూ అవుతాయి. (ఖీజీబిఠనిజీప పనీలతి। స।లతి।లి) ఛేజింగ్‌లు, యాక్షన్ ఘట్టాలతో సన్నివేశాలు పరుగులు పెడతాయి. మల్లిక పాత్ర పరిచయం, ఆమెపై హత్యాయత్నంతో కథలో మలుపులు చోటు చేసుకుంటాయి. లింగం బ్రదర్స్ అరాచకాలు, మెడికల్ కాలేజీ వ్యవహారమంతా సాదాసీదాగా పాత సినిమాల్నే గుర్తు చేసినా, విరామం తర్వాత కథలో చోటు చేసుకునే మలుపులు సినిమాని ప్రత్యేకంగా మార్చాయి. అయితే అవేవీ వాస్తవానికి దగ్గరగా అనిపించవు. సినిమాలో ఓ చోట కథానాయకుడితో సముద్రఖని 'కలలో కూడా ఊహించలేనివి నీ జీవితంలో జరిగాయి' అంటాడు. ఆ మాటకి తగ్గట్టుగానే ఈ కథ ఎక్కడా సహజంగా అనిపించదు.

ఏ పాత్రతోనూ సగటు ప్రేక్షకుడు కనెక్ట్ కాలేని పరిస్థితి. కథలో మలుపుల పేరిట బలవంతంగా సన్నివేశాలు రాసినట్టు అనిపిస్తుందే తప్ప, వాస్తవానికి దగ్గరగా ఉన్నట్టు అనిపించదు. కథ ముగుస్తుందనుకున్న ప్రతిసారీ మరో అంకం మొదలవుతుంది. ఇదంతా సాగదీత వ్యవహారమే. హీరో, హీరోయిన్ మధ్య బంధాన్ని ఆవిష్కరించిన తీరు కొత్తగానే ఉన్నా అవి ప్రేక్షకుడికి ఆమోదయోగ్యం అనిపించదు. ద్వితీయార్ధంలో హీరో తల్లి నేపథ్యంలో వచ్చే ఎపిసోడ్, ఓ బ్రాహ్మణ కుటుంబంతో ముడిపెట్టిన విధానం సెంటిమెంట్ పరంగా ఆకట్టుకుంటుంది. పతాక సన్నివేశాలు పర్వాలేదనిపిస్తాయి. కాలం చెల్లిన కథకి, బలవంతంగా కొన్ని మలుపుల్ని జోడించి తీసిన సినిమా ఇది. అసలు కథ కంటే యాక్షన్ హంగామానే ఎక్కువ.

# కొడాలి నానికి ఇవే చివరి ఎన్నికలు

### తప్పుడు అఫిడవిట్‌పై రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు

**గుడివాడ,ఏప్రిల్ 26(వెలుతురు):** గుడివాడ అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి కొడాలి నాని.. ఇవే తనకు చివరి ఎన్నికలంటూ ఇటీవల ప్రకటించారు. అయితే కొడాలి నానికి గత ఎన్నికలే అంటే.. 2019 ఎన్నికలే చివరి ఎన్నికలు అవుతాయని టీడీపీ నేతలు శుక్రవారం స్పష్టం చేశారు. ఈ ఎన్నికల వేళ.. కొడాలి నాని నామినేషన్ పత్రాలు సమర్పించారు. అందులో ఆయన తప్పుడు సమాచారం పొందు పరిచారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ అంశంపై రిటర్నింగ్ అధికారికి టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. కొడాలి నాని.. మున్సిపల్ కార్యాలయాన్ని క్యాంపు కార్యాలయంగా వినియోగించారంటూ ఆ ఫిర్యాదులో వారు స్పష్టం చేశారు. భవనాన్ని అద్దెకిచ్చినట్లు అధికారులు పేర్కొన్న పత్రాలను ఈ పిర్యాదు పత్రానికి టీడీపీ నేతలు జత చేశారు. నామినేషన్ పత్రాల్లో తప్పుడు సమాచారం ఇచ్చిన కొడాలి నాని నామినేషన్ తిరస్కరిం చాలని రిటర్నింగ్ అధికారికి వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. అయితే తాను ఏ ప్రభుత్వ కార్యాలయాన్ని వినియోగించలేదని కొడాలి నాని సమర్పించిన అఫిడవిట్‌లో స్పష్టం చేసినట్లు తెలుస్తుంది. అయితే దీనిపై రిటర్నింగ్ అధికారి ఎటువంటి నిర్ణయం తీసుకుంటారని ఉత్కంఠత అయితే అటు కొడాలి నానితో పాటు ఆయన అనుచరుల్లో టెన్షన్ కొనసాగుతున్నట్లు సమాచారం. మరోవైపు నామినేషన్ దాఖలు చేసే



గడువు గురువారంతోనే ముగిసింది. ఓ వేళ రిటర్నింగ్ అధికారి కొడాలి నాని అఫిడవిట్‌లో పేర్కొన్న అంశాలు తప్పు అని నిర్ధారిస్తే.. ఎన్నికల బరి నుంచి కొడాలి నాని తప్పుకొక తప్పదనే ఓ చర్చ సైతం నియోజకవర్గంలో కొనసాగుతుంది. ఇక ఈ ఎన్నికల్లో కొడాలి నాని సోదరుడు కొడాలి చిన్ని సైతం నామినేషన్ దాఖలు చేశారు. ఓ వేళ కొడాలి నాని నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి తొసిపుచ్చితే.. కొడాలి చిన్ని అభ్యర్థిగా ఖరారు అయ్యే అవకాశం ఉందని తెలుస్తుంది. అలా కాని పక్షంలో కొడాలి నానినే అభ్యర్థి అయితే.. కొడాలి చిన్ని.. తన నామినేషన్ ఉపసహరించుకొనున్నారనే ఓ ప్రచారం సైతం ఫ్యాన్ పార్టీలో నడుస్తుంది.

# వివేకా హత్య కేసును అడ్డుకుంటున్న జగన్

### ముద్దాయికే టిక్కెట్ ఇవ్వడమే నిదర్శనం: కనకమేడల

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 26(వెలుతురు):**

ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఒక రహస్యం చెప్పారని, రాజశేఖర్ రెడ్డి పేరును సీబీఐ చార్జ్ షీట్‌లో ఇరికించింది జగన్మోహన్ రెడ్డేనని షర్మిల చెప్పారని తెలుగుదేశం సీనియర్ నేత, మాజీ ఎంపీ కనకమెడల రవీంద్ర కుమార్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. వివేక హత్య కేసు విచారణ జరగకుండా సీబీఐ అధికారులను బెదరిస్తున్నారని, సీఎం జగన్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. హత్య కేసులో ముద్దాయికి ఎంపీ టికెట్ ఇచ్చారని విమర్శించారు. వివేక హత్య కేసు విచారణను ముఖ్యమంత్రే అడ్డుకుంటున్నారంటే ఇంతకన్నా ఆధారాలు ఇంకా ఎం కావాలని కనకమేడల రవీంద్ర కుమార్ అన్నారు. ఎవరి పాత్రను కప్పిపుచ్చడం కొరకు ముద్దాయిలను జగన్ కాపాడుతున్నారని ప్రశ్నించారు. అవినాష్ రెడ్డి వివేక కేసులో నిందితుడని.. ఆయనను కాపాడాలని జగన్ చూస్తున్నారని అన్నారు. వివేక సతీమణి సౌభాగ్యమ్మ జగన్‌కు లేఖ రాశారని, ఆయినా జగన్ మనసు కరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సీఎం జగన్ నైతిక బాధ్యత వహించి సీఎం పదవి నుంచి తప్పుకోవాలన్నారు. లేదా వివేకను హత్య చేసిన వారిని, కుట్రదారులను శిక్షించాలని కనకమెడల రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు. స్వర్గీయ వైఎస్ వివేకానంద రెడ్డి సతీమణి సౌభాగ్యమ్మ.. సీఎం జగన్‌కు బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో సంచలన విషయాలు పేర్కొన్నారు సౌభాగ్యమ్మ. తండ్రిని కోల్పోయిన సునీతఎంత మనోవేదనకు గురయ్యారో ఈ లేఖలో పేర్కొన్నారు. అంతేకాదు.. కుటుంబ సభ్యులే ఈ హత్యకు కారణమవడం తమను చాలా బాధించిందని సౌభాగ్యమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.

# కేంద్రంలో మా మద్దతు ఉంటే ప్రభుత్వం రావాలి

### అప్పడే ఎపికి న్యాయం జరుగుతంది

### రైల్వే జోన్ కోసం 52 ఎకరాలు ఇచ్చినా అబద్దాలా

### కేంద్రమంత్రి వ్యాఖ్యలపై బొత్స మండిపాటు

**విశాఖపట్నం,ఏప్రిల్ 26(వెలుతురు):** ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేంద్రంలో రాబోయే ప్రభుత్వంపై మంత్రి బొత్ససత్యనారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ మీద ఆధార పడే ప్రభుత్వం కేంద్రంలో రావాలని కోరుకుంటున్నామని మంత్రి బొత్స కామెంట్స్ చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. తాము ఎపుడూ బీజేపీతో చెట్టా పట్టాలేసుకుని తిరగలేదన్నారు. రాష్ట్ర ప్రయోజన కోసం మాత్రమే బిల్లుల విషయంలో సమర్థించామన్నారు. రాజకీయ ప్రయోజనాలు కోసం కాదని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్ తగ్గిస్తే... బీజేపీ కొట్టుకు పోతుందన్నారు. బీజేపీతో రాజకీయ పరమైన సంబంధాలు లేవని.. తాము ఎప్పుడూ సంఘర్షణ పడలేదని మంత్రి పేర్కొన్నారు. ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలపైనా విమర్శలు గుప్పించారు. షర్మిలా ఒక పార్టీ లో ఉన్నారని.. ఆ పార్టీ లైన్ ప్రకారం మాట్లాడుతున్నారని అన్నారు. విమర్శలు చేసేటప్పుడు ఆమె సంయమనం పాటించాలని సూచించారు. నిన్నటి వరకు చెల్లి... ఇప్పుడు ప్రత్యర్థి పార్టీకి నాయకురాలు అని అన్నారు. ఇక చెల్లి, అన్న సంబంధాలు ఎక్కడ ఉంటాయి? పెళ్లిళ్లకు పేరంటాళ్లలో ఉంటాయంటూ కామెంట్స్ చేశారు. అలాగే.. జగన్మోహన్ రెడ్డికి డాక్టర్ సునీత రెడ్డి ఇచ్చిన సలహాపైనా మంత్రి స్పందించారు. తలకి పెట్టుకున్న బ్యాండేజీ తీసుకోవాలా లేదా అనేది జగన్ దగ్గర ఉన్న డాక్టర్లు చూసుకుంటారన్నారు. ఆమె దూరం నుంచి సలహా ఇస్తున్నారంటూ సునీతపై విరుచుకు పడ్డారు. 'ఫోన్లో కన్సల్టెన్సీకి, చెయ్యి పట్టుకొని వైద్యం చేసే డాక్టర్లకు తేడా లేదా?' అంటూ మంత్రి బొత్స ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వంపై కేంద్రమంత్రి పీయూష్ గోయిల్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రైల్వే జోన్ కోసం 52 ఎకరాలు ఇచ్చామని.. ఒప్పందం జరిగిందని తెలిపారు.'మాది మాఫీయా ప్రభుత్వమా?.. చేతకాని దద్దమ్మలు మాపై విమర్శలు చేస్తున్నారు' అంటూ మండిపడ్డారు. ఎలక్టోరల్ బాండ్స్ అవినీతిని దేశం అంతా చూసిందని.. తమపై చౌకబారు విమర్శలు చేయడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు.



విద్యాశాఖ బదిలీల్లో అవినీతి జరిగిందని రోజూ వార్తలు రాస్తున్నారని.. దమ్ముంటే నిరూపించాలని సవాల్ విసిరారు. పదవ తరగతి పరీక్షలలో ఒక ఆరోపణలు రాకుండా నిర్వహించామని.. .మంచి ఉత్తీర్ణత శాతం వచ్చిందన్నారు. సరైన సమాచారం లేకుండా విమర్శలు చేయడం సమజసం కాదని అన్నారు. 2014 నుంచి 2018 వరకు ఏపీలో డబుల్ ఇంజన్ సర్కారు ఉందని.. అప్పుడు ఏం సాధించారని..అప్పుడు ఒక ఇంజన్‌కు రిపేర్ వచ్చిందా? అంటూ మంత్రి బొత్స సత్యానారాయణ ఎద్దేవా చేశారు

### కాంగ్రెస్ గుండాల దాడులు

# మితిమీరాయి: ఆర్ఎస్పీ

**నాగర్ కర్నూల్,ఏప్రిల్ 26(వెలుతురు):**

కొల్లాపూర్ ప్రాంతంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పెంచి పోషిస్తున్న కాంగ్రెస్ గూండాలు బీఆర్ఎస్ నాయకులపై చేస్తున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు నాగర్ కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి అర్ఎస్ ప్రవీణ్ కుమార్ చెప్పారు. నాగర్ కర్నూల్ జిల్లా పెద్ద కొత్తపల్లి మండలం చిన్న కారుపాములకు చెందిన బీఆర్ఎస్ నాయకులు వేమిరెడ్డి జగదీష్ రెడ్డిపై కర్రలతో పాశవికంగా దాడి చేయడంపై ఆయన స్పందించారు. దీనిపై బాధితునితో కలిసి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ పాలనలో సామాన్యులకు రక్షణ లేదని విమర్శించారు. కొల్లాపూర్ ప్రాంతంలో మంత్రి జూపల్లి కృష్ణారావు అరాచకాలకు అడ్డు, అదుపు లేకుండా పోతున్నాయని మండిపడ్డారు. నిందితులను పోలీసులు తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దాడులకు ఎవరు భయపడొద్దన్న ఆయన బీఆర్ఎస్ కార్యకర్తలకు తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# ఇళ్లవద్దనే పెన్షన్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలి

### ఎండల తీవ్రతతో అప్రమత్తం కావాలి

### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్

**విజయవాడ,ఏప్రిల్26(వెలుతురు):** వచ్చేనెల మే 1వ తేదీన ఇళ్ల వద్దనే సామాజిక పెన్షన్ల పంపిణీకి చర్యలు చేపట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎండల తీవ్రత ఎక్కువై వడగాల్పులు వీస్తున్నాయని అందుచేత ఇళ్ల వద్దనే పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. ఏప్రిల్ నెలలో సచివాలయాల వద్ద పెన్షన్ పంపిణీ వల్ల వృద్ధులు నానా ఇబ్బందులు ఎదుర్కొని, మరణాలు సంభవించటం విచారకరమన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో విధుల్లో ఉన్న సచివాలయ, రెవిన్యూ సిబ్బందిలతో మే 1న ఇళ్ల వద్దే పెన్షన్లు పంపిణీ చేయించాలన్నారు. సిబ్బంది, నగదు కొరత అనే సాకులు చెప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటినుంచే తగు చర్యలు చేపట్టాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. కాగా ఎన్డీఏతోనే వైసీపీ కాపురమంటూ మనసులో మర్మాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బయటపెట్టారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ విమర్శించారు. 1200 రోజులుగా విశాఖ ఉక్కు ఉద్యమం జరుగుతున్నా పట్టించుకోని జగన్‌కు ఇవాళ ఉక్కు కార్మికుల ఓట్లు గుర్తొచ్చాయా? అని ప్రశ్నించారు. విశాఖ ఉక్కు నష్టాల్లో ఉందన్న విషయం తెలియదనటం సీఎం పదవికే అవమానమన్నారు. జగన్, చంద్రబాబు. బీజేపీ తానులో ముక్కలేనని.. వైసీపీ, టీడీపీ లలో ఎవరిని గెలిపించినా బీజేపీ కుంపటి ప్రజల నెత్తిన పెట్టడం ఖాయమని రామకృష్ణ వ్యాఖ్యానించారు..విశాఖ స్టీల్‌ప్లాంటు కార్మిక సంఘాల నాయకులకు సీఎం జగన్ పెద్ద ఝలక్ ఇచ్చారు. స్టీల్‌ప్లాంట్ సమస్యలు పరిష్కరించాలని నేతలు కోరగా, ఆయన విచిత్రమైన సమాధానం ఇచ్చారు. 'ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి 230-240 కంటే ఎక్కువ సీట్లు రాకూడదని ప్రార్థన చేయండి. అప్పుడు వైసీపీ మద్దతుతో బీజేపీ కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుచేస్తుంది. మీ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది' అని జగన్ సెలవిచ్చారు. తద్వారా కేంద్రంలో ఎన్డీయేకే తన మద్దతు



ఉంటుందనే విషయాన్ని సూటిగా చెప్పేశారు. గత ఎన్నికల సమయంలో 25 ఎంపీ సీట్లు తనకు ఇస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదాను సాధిస్తానని చెప్పిన జగన్, ఆ తర్వాత మాత్రం.. 'దేవుడి దయ మనకు లేదు. కేంద్రంలో బీజేపీకి మన అవసరం లేకుండా పోయింది' అని చేతులెత్తేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు కూడా అదే పాట పాడటం గమనార్హం. తమ సమస్యలు పరిష్కరించాలని వచ్చిన 'ఉక్కు' కార్మికులతో.. 'స్టీల్ ఎ÷-లాంటు నష్టాల్లో ఉందా?' అని చిత్రంగా ప్రశ్నించారు. వాస్తవానికి గత రెండ్రోజులుగా విశాఖ పర్యటనలో ఉన్న ఆయన, స్టీల్ఎ÷-లాంటు సమస్యపై గానీ, అదానీ గంగవరం పోర్టులో కార్మికుల సమ్మెపై గానీ ఎక్కడా మాట్లాడలేదు. ఎన్నికల సమయం కావడం, స్టీల్ఎ÷-లాంటు ఉద్యోగులు, కార్మికులు ఓట్లు కలిపి 50 వేలకుపైగా ఉండడం, ఇప్పుడు వారి సహకారం అవసరం కావడంతో వైసీపీ నాయకులు.....సీఎంతో భేటీకి ఉక్కు సంఘాల నాయకులకు అపాయింట్‌మెంట్ ఇప్పించారు. అన్ని కార్మిక సంఘాలకు చెందిన 20 మంది నాయకులు మంగళవారం ఉదయం ఎండాడలో బస వద్ద జగన్‌ను కలిశారు. ఈ సందర్భంగా సీఎం పరిష్కరించదగిన సమస్యలనే వారు ప్రస్తావించారు. విజయనగరం జిల్లా గర్భాంలో మాంగనీస్ గనులను, పక్కనే సారిపల్లిలో ఇసుక గనుల లీజు కాలం ముగిసిపోయినా రాష్ట్ర ప్రభుత్వం వాటిని రెన్యువల్ చేయడం లేదు. వాటిని త్వరగా రెన్యువల్ చేయాలని నాయకులు కోరగా, వాటిని రెన్యువల్ చేయలేమని పరోక్షంగా స్పష్టంచేశారు. బొగ్గు కొరత వల్ల తాము ప్రతి నెల 80 కోట్ల నుంచి రూ.90 కోట్ల విద్యుత్ వినియోగిస్తున్నామని, అందుకు ఏ నెలకా నెల చెల్లించాలని ఈపీడీసీఎల్ నోటీసులు ఇస్తూ ఒత్తిడి పెడుతోందని, వాటిని వాయిదాలో చెల్లించడానికి అనుమతించాలని ఉక్కు నాయకులు కోరారు. దానికీ సీఎం నిరాకరించారు. 'డిస్కమ్‌లకు రూ.లక్ష కోట్ల అప్పులు ఉన్నాయి. మీరు కాకపోతే బిల్లులు సకాలంలో ఇంకెవరు కడతారు?' అంటూ ఎదురు ప్రశ్నించారు. ఆర్థిక ఇబ్బందులు చాలా ఉన్నాయని, ఈ నెల 50 శాతం జీతాలే ఇచ్చారని, సంస్థ నష్టాల్లో ఉందని నాయకులు వివరించగా....జగన్ స్టీల్ ఎ÷-లాంటు నష్టాల్లో ఉందా? అంటూ రెండు మూడుసార్లు రెట్టించి అడిగారు. దాంతో నాయకులు అవాక్కయ్యారు. 2020-21 ఆర్థిక సంవత్సరం తరువాత వరుసగా నష్టాలు వస్తున్నాయనీ, ఇప్పటికి రూ.6 వేల కోట్ల నష్టాల్లో ఉంటే..ఆ విషయమే తెలియదన్నట్టుగా జగన్ మాట్లాడడం వారు జీర్ణించుకోలేకపోయారు.

# మౌళిక సమస్యలను పరిష్కరిస్తా...

### అభివృద్ధికి అడుగులు పడేలా చేస్తా

### ఐదేళ్ల పాలనలో చేసింది శూన్యం

### విజయవాడ బిజెపి అభ్యర్థి సుజనా చౌదరి

**విజయవాడ,ఏప్రిల్26(వెలుతురు):**

విజయవాడ గరంలోని ఇరుకు రోడ్లు, డ్రైనేజీ, సమస్యలు పరిష్కారం, మౌలిక సదుపాయాల కల్పన బాధ్యతను తీసుకుని చేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా హామీ ఇచ్చారు. డ్రైనేజీ, కరెంటు సిస్టంలు ఇక్కడ అధ్వాన్నంగా ఉన్నాయి. పేదలు మరింత పేదలుగానే మారిపోతున్నారు. సంపదను సృష్టించి, ఆదాయం పెంచే మార్గాలు వీరికి పాలకులు చూపలేదు. ప్రభుత్వాలు సంక్షేమంతో పాటు అభివృద్ధి, ఉపాధి అవకాశాలు చూపాలి. ఈ ఐదేళ్లల్లో ఈ ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టలేదు. సంక్షేమం పేరుతో ఆదాయ మార్గాలను కూడా దెబ్బ తీసిందన్నారు. వన్ టౌన్ 55వ డివిజన్‌లో కూటమి పార్టీల బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుజనాను కలిసి మహిళలు తమ సమస్యలను ఏకరువెట్టారు. ముస్లింకు రిజర్వేషన్ విషయంలో జరుగుతున్న ప్రచారంపై కూడా క్లారిటీ ఇచ్చారు. ముస్లింలు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. కొన్ని పార్టీలు ఓటమి భయంతో ముస్లింలను బీజేపీకి వ్యతిరేకంగా రెచ్చగొడుతున్నారన్న సుజనా చౌదరి ఆగ్రహం వ్యక్తం చేశారు. 55వ డివిజన్ కంసాలి పేట ప్రాంతాల్లో నేడు పర్యటించాను. ప్రజలందరూ నాకు బ్రహ్మ రథం పడుతున్నారు. ఇక్కడ ఎక్కువ మంది పేదలుగానే మిగిలిపోయారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా సర్వ నాశనం చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని



ఓడించి ఇంటికి పంపాలి. ఇప్పటికే ఇరవై యేళ్ల రాష్ట్రాన్ని వెనక్కి తీసుకెళ్లారు. ఎన్డీఏ కూటమి వల్లే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. వైసీపీ ప్రభుత్వం వల్ల అవకాశాలు కోసం పొట్ట చేత పట్టుకుని వలసలు వెళ్లిపోయారని తెలిపారు.

ముస్లింలు కూడా ఎటువంటి ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. వారికి మోడీ హయాంలో భద్రత పెరిగిందన్నారు. పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలపెడతామన్నారు. ఈ నియోజక వర్గంలో పేదలు ఎక్కువమంది ఉన్నారని.. వారి ఆర్థిక ప్రయోజనాలు పెంచి, జీవన ప్రమాణాలు పెంచుతామని తెలిపారు. ఈ నియోజకవర్గంలో ముస్లింలకు అండగా ఉండే బాధ్యత తనదని స్పష్టం చేశారు. గత పాలకుల్లా తాను మాటలు చెప్పే వ్యక్తిని కానన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఎంత చేస్తామో ముందు ముందు చూస్తారన్నారు. కమలం, సైకిల్ గుర్తులకే ఓటు వేయాలని... ఫలితాలు చూడాలన్నారు. కేంద్ర, రాష్ట్ర స్థాయిలో పని చేసిన తన అనుభవం ఈ నియోజకవర్గ ప్రజల కోసం ఉపయోగిస్తానన్నారు.

ప్రధాని నరేంద్ర మోదీని కూడా ఈ నియోజకవర్గానికి తీసుకు వస్తానన్నారు. త్వరలోనే ఆయన వస్తారని... ఈ నియోజకవర్గానికి మహర్దశ పడుతుందని చెప్పుకొచ్చారు. కులాలు, మతాలు కాదు మానవత్వంతో పని చేయడమే తనకు తెలుసన్నారు. ప్రత్యర్థి పార్టీల తనపై నిందలు వేయడం సహజమన్నారు. చంద్రబాబును బ్లాక్ మెయిల్ చేసిన వ్యక్తి ప్రజలకు ఏం చేశారో చెప్పాలన్నారు. దిగజారి మాట్లాడే వ్యక్తుల గురించి స్పందించనని సుజనా చౌదరి పేర్కొన్నారు.

# వైసిపికి భారీ ఝలక్ : వైకాపాకు డొక్కా రాజీనామా

### అవనిగడ్డలో మరో నేత టిడిపిలో చేరిక

**గుంటూరు,ఏప్రిల్26(వెలుతురు):**

ఎన్నికల వేళ వైకాపాకు మరో షాక్ తగిలింది. దళిత వర్గానికి చెందిన సీనియర్ నేత, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ ఆ పార్టీకి గుడ్‌బై చెప్పారు. వైకాపా క్రియాశీలక సభ్యత్వంతో పాటు గుంటూరు జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. దీనికి సంబంధించిన లేఖను సీఎం జగన్‌కు పంపారు. డొక్కా మాణిక్య వరప్రసాద్ తాడికొండ టికెట్‌ను ఆశించారు. అక్కడ మాజీ మంత్రి మేకతోటి సుచరితకు వైకాపా అవకాశం కల్పించింది. దీంతో గతకొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్న డొక్కా. నేడు రాజీనామా చేశారు. గుంటూరు జిల్లాకు చెందిన కీలక నేతగా వైసీపీలో ప్రముఖంగా ఆయన ఉన్నారు. వైఎస్ హయాంలో మంత్రిగా పని చేశారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన రాజీనామా లేఖను తాడేపల్లి పెద్దలకు పంపించారు డొక్కా. వైసీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా డొక్కా మాణిక్య వరప్రసాద్ ఉన్నారు. అయితే, గత కొంత కాలంగా వైసీపీ అధిష్టానంపై తీవ్ర అసంతృప్తితో ఉన్న డొక్కా.. ఎన్నికలవేళ తప్పుకున్నారు. డొక్కా రాజీనామాతో వైసీపీలో తీవ్ర అలజడి నెలకొంది. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో డొక్క మాణిక్య వరప్రసాద్ కీలక నేతగా ఎదిగారు. 2004 నుంచి 2014 వరకు ఎమ్మెల్యేగా ఉన్న ఆయన.. మంత్రిగా కూడా పని చేశారు. ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం డొక్కా టీడీపీలో చేరారు. ఎన్నికల్లో పోటీ చేయలేదు. 2020లో ఆయన వైసీపీలో చేరారు. వైసీపీ అధిష్టానం ఆయనకు ఎమ్మెల్యే పదవి ఇచ్చింది. అయితే, గత కొంత కాలంగా పార్టీ అధిష్టానం తీరుపై అసంతృప్తితో ఉన్న డొక్కా.. ఇప్పుడు పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు. డొక్కా మాణిక్యవర ప్రసాద్ త్వరలోనే టీడీపీలో చేరే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఇదిలావుంటే ఏపీలో ఎన్నికలు దగ్గర పడుతుండటంతో ఆయా పార్టీలు ప్రచారాల జోరును పెంచాయి.




మరోసారి అధికారంలోకి రావాలనే లక్ష్యంతో అధికార పార్టీ అభ్యర్థులు ముమ్మరంగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. అయితే ఓ వైపు ఎన్నికల ప్రచారం జరుగుతుండగా.. మరోవైపు పార్టీ నుంచి బయటకు వెళ్లే వారి సంఖ్య కూడా పెరుగుతూనే ఉంది. ఇప్పటికే కీలక నేతలు పార్టీకి రాజీనామా చేశారు. మరికొందరు కూడా వారి బాటలోనే నడుస్తున్నారు. కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజకవర్గంలో వైసీపీకి మరో షాక్ తగిలింది. మాజీ జడ్పీటీసీ కన్నా నాగరాజు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసీపీ ప్రభుత్వంలో మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్‌గా కన్నా నాగరాజు భార్య జ్యోతి పనిచేస్తున్నారు. అయితే మచిలీపట్నంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొనకళ్ళ నారాయణరావు సమక్షంలో కన్నా నాగరాజు టీడీపీ కండువా కప్పుకున్నారు. అలాగే కొద్ది రోజుల క్రితమే దివంగత గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ సైకం అర్జునరావు కుటుంబం తెలుగుదేశంలో పార్టీలో చేరిన విషయం తెలిసిందే. కన్నా, సైకం కుటుంబాలు రెండూ తమ వర్గీయులతో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడంతో వైసీపీ నేతలు నైరాశ్యంలో ఉండిపోయారు.

# వైసిపిని ఇంటికి పంపడం ఖాయం

### ఎన్నికల ప్రచారంలో పవన్ వ్యాఖ్యలు

**అంబేద్కర్ కోనసీమ,ఏప్రిల్ 26(వెలుతురు):**

వైసీపీ కి ఈ ఎన్నికల్లో చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు.వైసీపీని ఇంటికి పంపించే సమయం ఆసన్నమైందన్నారు. శుక్రవారం నాడు రాజోలు నియోజకవర్గం మలికిపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై పవన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఏపీలో ఎక్కడ చూసినా మార్పు కనిపిస్తుంద న్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారబోతోందని జోస్యం చెప్పారు.రైతులకు నీరందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని ధ్వజమెత్తారు.



ప్రభుత్వ చర్యల వల్ల రైతులు క్రాప్ హాలిడే ప్రకటించారని పవన్ అన్నారు. తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని కోనసీమ రైతులకు మాటిచ్చారు. తెలుగుదేశం - జనసేన - బీజేపీ కూటమి అధికారంలోకి రాగానే సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రూ.200కోట్లు సంపాదిస్తేనే రూ.70 కోట్లు ట్యాక్స్ కట్టగలనని వివరించారు. తనకు రాజకీయాల్లో డబ్బు సంపాదన అవసరం లేదని పవన్ స్పష్టం చేశారు. మీ కష్టాల్ని తీర్చడానికే రాజకీయాల్లోకి వచ్చానని చెప్పుకొచ్చారు. తన మీద నమ్మకంతో రాపాక వరప్రసాద్‌ని గత ఎన్నికల్లో గెలిపిస్తే పార్టీకి నమ్మించి ద్రోహం చేశారని విరుచుకుపడ్డారు. ఆయన ఐదు ఎకరాల్లో ఇళ్లు కట్టుకున్నారన్నారు. రైతుల కష్టాలను రాపాక వరప్రసాద్ తీర్చలేదని మండిపడ్డారు. డ్రైవర్‌ను చంపి ఎమ్మెల్సీ అనంతబాబు డోర్ డెలివరీ చేశారన్నారు. మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన అనంతబాబుపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. సీఎం జగన్‌పై విజయవాడ ఎన్నికల ప్రచారంలో చిన్న గులకరాయి పడితేనే ఓ యువకుడిపై కేసుపెట్టారని దుయ్యబట్టారు. అంతర్వేది రథాన్ని కాల్చేస్తే నిందితులను ఎందుకు పట్టుకోలేదని పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com